PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 168 | విజయవాడ, మంగళవారం 23 జనవరి 2024 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Tuesday 23 January 2024 | Rs

ఇజ్రాయిల్ దాడుల్లో 25 వేల మంది మృతి

లోపలి పేజీల్లో..

నిరవధిక దీక్షలో ఉన్న వారిని ఇలా తరలించారు

అంగన్‌వాడీలపై అమానుషం

అర్ధరాత్రి దీక్షా శిబిరంలో దుశ్శాసన పర్వం

లైట్లు ఆపేసి విరుచుకుపడిన మగ పోలీసులు

- నిరవధిక దీక్ష చేస్తున్న వారిపై దారుణ ప్రవర్తన
- అరెస్ట్ చేసి సుదూర ప్రాంతాలకు తరలింపు
- జిల్లాల నుండి వస్తున్న వారినీ అడ్డగింత
- అయినా విజయవాడ చేరుకున్న వేలాదిమంది
- బిఆర్‌టిఎస్ రోడ్డులో నిరసనలు-అరెస్టులు
- నిర్బంధానికి వ్యతిరేకంగా వామపక్షాల నిరాహారదీక్ష

దీక్షా శిబిరం వద్ద మోహరించిన మగ పోలీసులు

బిఆర్‌టిఎస్ రోడ్ నుండి బస్సులో తరలిస్తుండగా మగ పోలీసు దాష్టీకం

అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం అమానుషదాడికి దిగింది. సమస్యలు పరిష్కరించాలని కోరిన పాపానికి వారిపై పైశాచికత్వానికి దిగింది. భయోత్పాతం సృష్టించడమే లక్ష్యంగా గతంలో ఎన్నడూ లేని విధంగా అర్ధరాత్రి విరుచుకుపడింది. నిరవధిక నిరాహార దీక్ష శిబిరంలో నిస్సిగ్గుగా దుశ్శాసన పర్వానికి దిగింది. ప్రభుత్వం నుండి అందిన ఆదేశాలతో ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత మూడు గంటల ప్రాంతంలో వీధిలైట్లు ఆపేసి మరీ దీక్షా శిబిరంలోకి ప్రవేశించిన వందలాది మంది మగ పోలీసులు ఇష్టం వచ్చినట్లు దాడికి దిగారు. కష్టాలు తీర్చాలని కోరుతూ రోజుల తరబడి ఆందోళన చేస్తున్నారని, వారిలో కొందరు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారని, అక్కడున్న వారందరూ మహిళలేనన్న కనీస స్పృహ కూడా లేకుండా కక్షగట్టినట్లు వ్యవహరించారు. అరుపులు, కేకలు, బూతులతో విరుచుకుపడ్డారు. దూర ప్రాంతాల నుండి రావడంతోపాటు, ఉదయం నుండి ఆందోళనల్లో పాల్గొని అలసిపోయి గాఢ నిద్రలో ఉన్న అంగన్‌వాడీలు అనూహ్యంగా చోటుచేసుకున్న ఈ దాడితో దిగ్భ్రాంతికి గురయ్యారు. ఏం జరుగుతుందో అర్థం చేసుకునేలోగానే పోలీసులు దీక్షా శిబిరాన్ని కూల్చివేశారు. కుర్చీలు విసిరివేశారు. పడుకుని ఉన్న మహిళలను లాగేసి, వారిని అలాగే ఎత్తుకెళ్ళి బస్సుల్లో పడేశారు. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా నిరవధిక నిరాహార దీక్షల్లో ఉన్న వారి పట్ల కొంత సున్నితంగా వ్యవహరించే విషయం తెలిసిందే. కానీ, అందుకు భిన్నంగా జగన్ ప్రభుత్వం అత్యంత కర్కశంగా వ్యవహరించింది. ఐదురోజులుగా దీక్షలతో నీరసించి, నిస్త్రాణంగా ఉన్నవారిని అంబులెన్స్‌లో తరలించడా నికి బదులుగా మిగిలిన వారి మాదిరే బస్సుల్లో ఎత్తి పడేశారు. వారు స్పృహ కోల్పోయినా పట్టించుకోలేదు. తోటి అంగన్‌వాడీలు అరచిగోల చేసినా ఖాతరు చేయలేదు. ఈ అమానవీయ ప్రవర్తన కారణంగా నిరవధిక దీక్షలో ఉన్న రామలక్ష్మి ప్రాణాపాయ స్థితిలో పడ్డారు. ఈ ఘటనలను చిత్రీకరించడానికి ప్రయత్నించిన మీడియా ప్రతినిధుల మీదా పోలీసులు జులుం ప్రదర్శించారు. ఈ అమానుష అరెస్టుల పర్వం ముగిసిన తరువాత దీక్షా శిబిరంలో ఎక్కడ చూసినా పగిలిన గాజులు, చినిగిన చీర ముక్కలు, తెగిన చెప్పుల కుప్పలు కనిపించాయి. వీటి మధ్యనుంచే ఒక పోలీస్ అధికారి 'ఆపరేషన్ సక్సెస్' అని పై అధికారులకు చెప్పడం వినిపించింది.

మరోవైపు అంగన్‌వాడీ సంఘాలు ప్రకటించిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి కోటి సంతకాలతో జిల్లాల నుండి బయలుదేరిన అంగన్‌వాడీలను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ఈ నిర్బంధాన్ని దాటుకుని వేలాదిమంది విజయవాడకు చేరుకున్నారు. వీరిలో పలువురు దఫ, దఫాలుగా బిఆర్‌టిఎస్ రోడ్డుకు చేరుకుని నిరసన తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గుంపులు, గుంపులుగా అంగన్‌వాడీలు బిఆర్‌టిఎస్‌కు రావడం పోలీసులు అరెస్ట్ చేయడం కనిపించింది. బస్టాండ్, రైల్వేస్టేషన్‌లతోపాటు నగరంలోని పలు ప్రాంతాల్లోనూ అరెస్ట్‌ల పరంపర కొనసాగింది. దీంతో విజయవాడ ఉద్రిక్తంగా మారింది. అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన అమానుష ధోరణి చర్చనీయాంశమైంది. పలువురు ఈ చర్యను ఖండించారు. నిర్బంధానికి నిరసనగా వామపక్ష నాయకులు సిపిఎం కార్యాలయంలో నిరాహారదీక్ష ప్రారంభించారు.

మరిన్ని వార్తలు లోపలి పేజీల్లో...

చర్చలు సఫలం

అంగన్‌వాడీల సమ్మె విరమణ

అంగన్‌వాడీ నేతలతో చర్చలు జరుపుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ, సజ్జల రామకృష్ణా రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమానుష దాడి అనంతరం సోమవారం రాత్రి అంగన్‌వాడీ సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో సమ్మెను విరమిస్తున్నట్లు అంగన్‌వాడీ సంఘాలు ప్రకటించాయి. నిరవధిక నిరాహార దీక్షలో ఉన్న అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో అంగన్‌వాడీ సంఘాలను అత్యవసర చర్చలకు ప్రభుత్వం ఆహ్వానించింది. మంత్రి బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో జరిగిన చర్చల్లో రాష్ట్ర ప్రభుత్వం తరపున బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి , మహిళా శిశు సంక్షేమశాఖ డైరక్టర్ జయలక్ష్మి పాల్గొన్నారు. అంగన్‌వాడీ సంఘాల తరపున మూడు సంఘాల నేతలు హాజరయ్యారు. రాత్రి 11.30 గంటల వరకు జరిగిన చర్చల్లో అంగన్‌వాడీలపై పెట్టిన కేసులన్నింటిని ఎత్తివేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. కక్ష సాధింపు చర్యలుండబోవని, విధుల నుంచి అంగన్‌వాడీ ఉద్యోగుల తొలగింపు చర్యలు నిలిపివేస్తామని, అందరినీ కొనసాగిస్తామని చెప్పింది. సమ్మె కాలానికి వేతనాలు చెల్లిస్తామని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తామని ప్రభుత్వం తెలిపింది. ఉద్యోగ విరమణ ప్రయోజనాల కింద అంగన్‌వాడీ వర్కర్‌కు రూ.1.20 లక్షలు, హెల్పర్లకు రూ.50 వేలు చెల్లించడానికి అంగీకరించింది. మట్టి ఖర్చులకు రూ.20 వేలు, బీమా మొత్తం రూ.2 లక్షలు చొప్పున చెల్లించడానికి ప్రభుత్వం ఒప్పుకుంది. జులై నెలలో పరస్పర అంగీకారం మేరకు వేతనాలను పెంచడానికి అంగీకరించింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్‌వాడీలకు వర్తింపజేయడానికి ఒప్పుకుంది. ఈ మేరకు కుదిరిన ఒప్పందాన్ని ఒకటి రెండు రోజుల్లో రాతపూర్వకంగాఅంగన్‌వాడీ సంఘాలకు అందజేయనుంది. ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ, అధ్యక్షురాలు బేబిరాణి, ఎన్‌సిహెచ్ సుప్రజ, షీబా, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) తరపున మంజుల, సరళ, చంద్రకళ, సరోజ, లక్ష్మి, ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) తరపున విఆర్ జ్యోతిలతోపాటు సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు రాష్ట్ర నేతలు చర్చల్లో పాల్గొన్నారు.

అట్టహాసంగా రామ్‌లల్లా ప్రతిష్ఠ

- అంతా మోడీ మయం
- అయోధ్య రాముడ్ని రాజకీయ రాముడిగా మార్చేశారు
- మతానికీ ప్రభుత్వానికీ మధ్య విభజన రేఖ చెరిపేశారు



అయోధ్య రామాలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రధాని మోడీ

అయోధ్య : సుదీర్ఘకాలం ఎదురు చూసిన తర్వాత రాముడు తన ఇంటికి వచ్చాడని ప్రధాని మోడీ అన్నారు. 'ఎన్నో చెప్పాలని అనుకున్నాను. కానీ నా గొంతు ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మన రామ్ లల్లా ఇకపై టెంటులో ఉండడు. ఆలయంలో ఉంటాడు. ఇది క్యాలండర్‌లో ఒక రోజు కాదు. నూతన కాలచక్రానికి ఆరంభం' అని గద్గద స్వరంతో ఆయన చెప్పారు. అనేక శతాబ్దాల పాటు రాముడిని రోడ్డుపై వేచి ఉండేలా చేసినందుకు క్షమాపణలు కోరుతున్నానని అన్నారు. ప్రతిపక్షాలపైనా పరోక్షంగా విమర్శలు చేశారు. మసీదు కూల్చివేత, సుదీర్ఘ న్యాయపోరాటం, రామ మందిర నిర్మాణంలో హిందూత్వ పాత్రను అతిశయించే విధంగా ఆయన మాట్లాడారు. న్యాయం యొక్క గౌరవాన్ని నిలబెట్టినందుకు న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు చెబుతున్నాననీ అన్నారు. దేశంలో యువత దేశ పురాతన సంప్రదాయాలను, నేటి విజయాన్ని దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు.

అయోధ్యలో నిర్మాణంలో ఉన్న రామ మందిరంలోని రామ్ లల్లా విగ్రహానికి సోమవారం జరిగిన ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం మోడీ భజన వేడుకగా మారిపోయింది. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నుంచి ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ దాకా రామ నామ స్మరణ కంటే మోడీ నామ స్మరణలోనే తరించారు. అంతా మోడీ మయమై పోయింది. ఎవరి నోట రాముడి మాట వినిపించలేదు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని దీనిని బిజెపి, ఆరెస్సెస్ అనధికార రాజకీయ ప్రచార కార్యక్రమానికి ప్రారంభ వేడుకగా మార్చేశారని, అయోధ్య రాముడ్ని రాజకీయ రాముడిని చేసేశారన్న విమర్శలూ వినిపించాయి. సౌమ్యుడిగా ఉండే రాముడి చిత్రాన్ని మిగతా 7లో

ఆలయంలోకి ప్రవేశించకుండా

రాహుల్ గాంధీ అడ్డగింత

గోద్రా సబ్ జైలులో లొంగిపోయిన

బిల్కిస్ బానో కేసు దోషులు

లోపలి పేజీల్లో..

ఆంధ్రప్రదేశ్ శకటం సిద్ధం



విశాఖలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేస్తున్న షర్మిల, కాంగ్రెస్ నేతలు

రాహుల్‌కి బిజెపి క్షమాపణ చెప్పాలి

- విశాఖలో షర్మిల నిరసన దీక్ష

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

అసోంలో రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయయాత్రను అడ్డుకోవడం దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. ఇందుకుగానూ బిజెపి, అసోం ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజల హక్కులకు భంగం వాటిల్లడంతో ప్రజాస్వామ్య బద్ధంగా రాహుల్ యాత్ర కొనసాగిస్తున్నారని, బిజెపి గూండాలు దీనిని అడ్డుకుని, దాడులు చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గాయపర్చడం శోచనీయమన్నారు. దీనిపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ న్యాయయాత్రను అడ్డుకున్నందుకు నిరసనగా విశాఖలో జివిఎంసి గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం రాత్రి ఆమె నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ మోడీకి కేవలం బిజెపి వాళ్లు మాత్రమే కావాలని, తనకు జై అన్న వాళ్లే ఉండాలని సంకల్పం పెట్టుకున్నారని విమర్శించారు. ఈ దేశంలో మరెవరూ మిగలకూడదన్నది ఆయన ఆలోచన అని దుయ్యబట్టారు. అసోంలో ఉన్నది బిజెపి సిఎం అని, అందుకే రాహుల్ యాత్రను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపులుగా వచ్చి దాడి చేయడాన్ని ఖండించారు. ఎక్కడో అయోధ్యలో మోడీ పూజలు చేస్తే, అసోంలో రాహుల్‌ను గుడికి కూడా వెళ్లనీయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యం కాదని అన్నారు. అందుకే గాంధీ విగ్రహం వద్దే నిరసనకు దిగినట్లు తెలిపారు. తొలుత ఆమె గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు.

సోషల్ మీడియాలో రాజ్యాంగ పీఠిక షేర్

- రామ మందిర ప్రారంభం రోజు మలయాళ నటులు, దర్శకుల వినూత్న చర్య

తిరువనంతపురం : అయోధ్యలో రామ మందిర ప్రారంభం రోజు కేరళలో మలయాళ నటులు, దర్శకులు వినూత్న చర్యకు దిగారు. తమ సోషల్ మీడియా ఖాతాల్లో రాజ్యాంగ పీఠిక ఫోటోలను షేర్ చేశారు. భారత రాజ్యాంగం మూల స్వభావాన్ని గుర్తు చేసే ఉద్దేశంతో ఈ చర్యకు పూనుకున్నారు. సెక్యులర్, సోషలిస్ట్, డెమోక్రటిక్ విలువలు తెలిసేలా రాజ్యాంగ పీఠికను షేర్ చేశారు. రాజ్యాంగ పీఠికను షేర్ చేసినవారిలో నటులు పార్వతి తిరువోతు, రిమా కల్లింగల్, దివ్య ప్రభ, కనీ కుస్రుతి, డైరెక్టర్లు జియో బేబి, ఆశిక్ అబూ, కమల్ కె.ఎం, గాయకులు సూరజ్ సంతోశ్‌లు ఉన్నారు. దేశ ప్రజలందరికి ప్రతినిధిగా ప్రధాని హోదాలో మోడీ మందిర ప్రారంభోత్సవంలో మోడీ పాల్గొనటంపైఇప్పటికే సర్వత్రా విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. సెక్యులర్ భావనకు విరుద్ధంగా మోడీ వ్యవహరించారని రాజకీయ విశ్లేషకులు, రాజ్యాంగ నిపుణులు, మేధావులు ఆరోపిస్తున్నారు.

రాష్ట్రంలో 4.08 కోట్ల ఓటర్లు

- మహిళా ఓటర్లే అధికం
- ముసాయిదా జాబితా కంటే 5.8 లక్షలు పెరిగిన ఓట్లు
- సిఇఒ ముకేష్‌కుమార్ మీనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

2024లో జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను సిఇఒ ముకేష్‌కుమార్ మీనా సోమవారం విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో మొత్తం 4,08,07,256 మంది ఓటర్లుగా నమోదైనట్లు, డ్రాఫ్ట్ పబ్లికేషన్‌లో (ముసాయిదా) 4,02,21,450 మందిగా ఉన్న ఓటర్లు తుది జాబితాలో 5.8 లక్షల మంది పెరిగినట్లు గణనీయంగా పేర్కొంది. పురుష ఓటర్లు 2,00,09,275 మంది కాగా, మహిళా ఓటర్లు 2,07,37,065 మంది ఉన్నారు. థర్డ్ జెండర్‌గా 3,482 మంది ఓటర్లు ఉన్నారు. సర్వీస్ ఓటర్లుగా 67,434 మంది నమోదు కాగా, అందులో పురుషులు 65,047 మంది, మహిళా ఓటర్లు 2,387 మంది ఉన్నారు.

5,64,487 ఓట్ల తొలగింపు

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల నుంచి ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఎన్నికల కమిషన్‌కు అత్యధిక సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. మొత్తమ్మీద వివిధ కారణాలతో 14,48,516 దరఖాస్తులు అందగా, విచారణ అనంతరం 5,64,497 ఓటర్లను అనర్హులుగా గుర్తించి జాబితా నుంచి ఎన్నికల కమిషన్ తొలగించింది. 5,86,530 ఓటర్లు పెరిగారు. జిల్లాల వారీ పరిశీలిస్తే మొత్తమ్మీద 1.46 శాతం ఓట్ల సంఖ్య పెరిగింది. తొలగించిన ఓట్లలో అత్యధికంగా చిరునామా లేకుండా ఒకే ఇంట్లో పదుల సంఖ్యలో ఓట్లు నమోదు కావడం, తప్పుడు చిరునామాలతో నమోదైన వారు, మరణించిన వారి పేర్లతో నమోదైన ఓట్లు ఉన్నట్లు గుర్తించినట్లు సిఇఒ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

తప్పులు చేసిన వారిపై 70 కేసులు

నకిలీ ఓటర్ల పేరుతో ఫారం-7 ఇచ్చిన అర్హులను తొలగించినట్లు వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి అందుకు బాధ్యులైన 70 మందిపై కేసులు నమోదు చేసినట్లు సిఇఒ ముకేష్‌కుమార్ మీనా పేర్కొన్నారు. కొత్త ఓటర్లకు సంబంధించి అసెంబ్లీ, జిల్లా స్థాయిలో కలెక్టరు సమీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. 80 ఏళ్లు దాటిన వృద్ధులు 5.76 లక్షల మంది ఉన్నారని, వీరందరూ ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. ఇంటి నుంచే ఓటు వేసేందుకు 4,87,594 మంది వికలాంగులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

కేసులు నమోదైన వారిలో నెల్లూరు జిల్లా ఆత్మకూరు, కోవూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో 8 మంది, బాపట్ల జిల్లా పర్చూరులో 16 మంది, నంద్యాల జిల్లా బనగానిపల్లెలో ఒకరు, అనంతపురం జిల్లా అనంతపురం అర్బన్, రాప్తాడు నియోజకవర్గాల్లో నలుగురు, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో ముగ్గురు, కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నియోజకవర్గంలో 23 మంది, అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలో ఇద్దరు, శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలో ఇద్దరు, తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో 10 మంది, గుంటూరు జిల్లా గుంటూరు వెస్ట్‌లో ఒకరిపై కేసులు నమోదయ్యాయి.

అభ్యంతరాల పరిశీలనకు ప్రత్యేక సెల్

ఓటర్ల తుది జాబితా ప్రకటన నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా సోమవారం సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలు వ్యక్తం చేసిన సందేహాలను నివృత్తి చేశారు. ఓటర్ల తుది జాబితా సవరణపై ఎటువంటి అభ్యంతరాలున్నా వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక సెల్ పనిచేస్తుందన్నారు. ఎన్నికలు జరిగేంత వరకు ఓటర్ల నమోదు తొలగింపు కార్యక్రమం జరుగుతూనే ఉంటుందని తెలిపారు. ఎన్నికల తేదీకి పదిరోజులు ముందుగా అందిన వివరాలను మాత్రమే పరిగణనలోకి తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రతి వారం జిల్లా ఎన్నికల మిగతా 7లో

అంగన్‌వాడీలపై నిర్బంధం ఆపాలి

- వామపక్షాల నిరాహార దీక్ష
- వెంటనే చర్చలకు ఆహ్వానించి సమస్య పరిష్కరించాలని డిమాండ్
- ప్రజలపై ప్రభుత్వ యుద్ధం : సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శులు కె రామకృష్ణ, వి శ్రీనివాసరావు
- దీక్షలకు టిడిపి, జనసేన మద్దతు



దీక్షల ప్రారంభం సందర్భంగా మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపాలని, వారిని చర్చలకు ఆహ్వానించి సమస్యను పరిష్కరించాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. జగనన్నకు చెబుదాం పేరుతో కోటి సంతకాలతో విజయవాడ చేరుకున్న వేలమంది అంగన్‌వాడీలపై ప్రభుత్వ, పోలీసు దౌర్జన్యాన్ని ఖండిస్తూ, వారితో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు నేతృత్వంలో వామపక్ష పార్టీల నాయకులు సోమవారం ఉదయం సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో నిరాహార దీక్ష చేపట్టారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా అవసరమైతే నిరవధిక నిరాహార దీక్షగా మారుస్తామని, ట్రేడ్ యూనియన్లు నిర్ణయిస్తే రాష్ట్ర బంద్‌కు సిద్ధపడతామని నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదుపులోకి తీసుకున్న అంగన్‌వాడీలను వెంటనే విడుదల చేయాలని, చర్చలకు ఆహ్వానించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

దీక్షలను ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. జగన్ మొండితనం వల్లే అంగన్‌వాడీలు ఆందోళన బాటపట్టారని పేర్కొన్నారు. ఇంత అహంకారం ఉన్న ముఖ్యమంత్రి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేరని విమర్శించారు. ఆయన అహంకార పూరిత వైఖరితో సమస్యను జటిలం చేశారని పేర్కొన్నారు. తాను చెప్పిందే వేదమన్నట్లు అరాచక పాలన చేస్తున్నారని అన్నారు. అంగన్‌వాడీలు అత్యవసర సర్వీసులని 26 రోజుల తరువాత ప్రభుత్వానికి గుర్తు రావడం సిగ్గుచేటని అన్నారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరితే లక్షమందిని తొలగిస్తామని చెబుతున్నారని, అధికారం ఉన్నంత మాత్రాన అంతమందిని తొలగిస్తారా? అని ప్రశ్నించారు.

దీక్షలకు నాయకత్వం వహిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారిపైనే యుద్ధం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలపై పోలీసు నిర్బంధాన్ని ఆపి చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలన్నారు. తాము చేపట్టిన దీక్ష నిరవధికమా ఏమిటీ అనేది ప్రభుత్వ స్పందనపైనే ఆధారపడి ఉంటుందని హెచ్చరించారు. 'నేను ఉన్నా.. నేను విన్నాను' అని చెప్పిన ముఖ్యమంత్రి చెప్పుకుందామని వచ్చిన మహిళలపై అత్యంత పాశవికంగా దాడులు చేయించడం అన్యాయం, క్రూరత్వమని పేర్కొన్నారు. జగనన్నకు చెబుదాం అంటే.. అరెస్టులు చేయడమా? అని ప్రశ్నించారు. వారికి కనీస వేతనం ఇవ్వాలని మాత్రమే కోరుతున్నారని, డిఎ పాయింట్లు పెంచినా ఇప్పటికి రూ.2600కు పైబడి వేతనాలు పెరిగేవని తెలిపారు. అలా ఇవ్వని పక్షంలో పిఆర్‌సి ప్రకారం వేతనాలు ఇవ్వాలని కోరారు. చట్టప్రకారం సమ్మె నోటీసు ఇస్తే సమయం ఇవ్వాలని కోరిన ప్రభుత్వం ఎందుకు చర్చించలేకపోయిందని అన్నారు. ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించి వారిపై వేధింపులకు పాల్పడుతోందని, ఇదే పద్ధతి కొనసాగితే జగన్‌మోహన్‌రెడ్డిని అధికారం నుండి దించి ఇంటికి పంపించే సమయం ఎంతో దూరం లేదని హెచ్చరించారు.

మాజీ మంత్రి, రైతు నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు దీక్షలకు మద్దతు ప్రకటించి మాట్లాడారు. అంగన్‌వాడీల సమ్మె న్యాయసమ్మతమైందని, సిఎం తనను ఎవరూ ప్రశ్నించకూడదనే ఒకే ఒక్క కారణంతో వారిపై వేధింపులకు దిగారని అన్నారు. శాంతియుతంగా సాధకబాధకాలు చెప్పుకుందామని వచ్చిన వారిపై దౌర్జన్యం చేయడం అన్యాయమని అన్నారు. మహిళల పట్ల మగ పోలీసులు అనుసరించిన వైఖరి సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. అంగన్‌వాడీల విషయంలో జగన్ అనుసరించిన వైఖరి ప్రజాస్వామ్య రాజ్యాంగ విరుద్ధమైందని అన్నారు. కేంద్రంలో పూర్తి నియంతృత్వ పోకడలకు పోతున్న మోడీకి ఇక్కడ వైసిపి, తెలుగుదేశం నాయకులు వంతపాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెజ్లర్లు, రైతులు, మణిపూర్ ప్రజలపట్ల అమానవీయంగా ప్రవర్తించిన ప్రధాని మోడీకి మద్దతు ఇవ్వడం మానుకోవాలని అన్నారు.

దీక్షలో కూర్చున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య మాట్లాడుతూ.. అంగన్‌వాడీల డిమాండ్లను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో సిఎం సమాధానం చెప్పాలని అన్నారు. నియంతృత్వంగా వ్యవహరిస్తామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు హరికృష్ణ మాట్లాడుతూ.. అంగన్‌వాడీల చర్చల సమయంలో ఒకసారి డబ్బులు లేవని, మరొకసారి డబ్బులు ఉన్నా పెంచబోమని, అసలు సిఎంకే తెలియదని వేర్వేరు ప్రకటనలు చేసిన వారంతా మంత్రివర్గంలో ఉండటం దౌర్భాగ్యమని అన్నారు. సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు వీరబాబు మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నెరవేర్చమని కోరితే అరెస్టులకు పాల్పడిన సిఎంను ఇంతవరకు ఎక్కడా చూడలేదని అన్నారు. ఎవరితోనూ చర్చించని, మాట్లాడని సిఎంను రాష్ట్ర చరిత్రలో ప్రస్తుతం చూస్తున్నామని అన్నారు.

నిరాహార దీక్ష ప్రారంభ సభకు అధ్యక్షత వహించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. అర్ధరాత్రి పూట రోడ్డుపై పడుకున్న మహిళలపై పోలీసులు విరుచుకుపడ్డారని, రాష్ట్ర చరిత్రలో ఇంతటి అన్యాయమైన చర్య మరొకటి లేదని, మహిళలని కూడా చూడకుండా వ్యవహరించారని అన్నారు.

దీక్షలకు మద్దతుగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు అజయ్‌కుమార్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె ప్రసన్న, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై రాము, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడారు. ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్ ఆధ్వర్యాన కళాకారులు అంగన్‌వాడీలకు మద్దతుగా పాటలు పాడి మద్దతు ప్రకటించారు.

దీక్షలకు టిడిపి, జనసేన మద్దతు

వామపక్షాల దీక్షలకు టిడిపి, జనసేన మద్దతు ప్రకటించాయి. ఈ మేరకు సోమవారం దీక్షా శిబిరాన్ని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కె పట్టాభిరామ్, జనసేన రాష్ట్ర నాయకులు బొలిశెట్టి వంశీకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీల వేతనాలు పెంచితే నెలకు రూ.33 కోట్లు మాత్రమే అదనపు ఖర్చు అవుతుందని, అయినా ఎందుకు పెంచడం లేదో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. వామపక్షాలు చేపట్టిన దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మరొక అధికార ప్రతినిధి రఫీ, టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ.. అర్ధరాత్రి సమయంలో పోలీసులు దౌర్జన్యంగా నిరాహార దీక్షా శిబిరంపై పడి కూల్చివేయడం ఏమి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని అడగడం ప్రజాస్వామ్యమని, అడిగితేనే గొంతు నులిమేస్తామనడం అప్రజాస్వామికమని, జగన్ అనుసరిస్తున్న పోకడ పూర్తి నియంతృత్వంగా ఉందని అన్నారు. బొలిశెట్టి వంశీకృష్ణ మాట్లాడుతూ.. సలహాదారులకు రూ.లక్షలు ఇస్తున్న ప్రభుత్వం మూడువేలు పెంచడానికి ఎందుకు సంశయిస్తుందో అర్థం కావడం లేదని అన్నారు.

వాహన యజమానులపై దౌర్జన్యం

- అరెస్టయినవారిని తరలింపు కోసం పోలీసుల అడ్డగోలు వ్యవహారం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల చేపట్టిన ఆందోళనలను అణిచివేసేందుకు పోలీసులు ప్రైవేట్ వాహన యజమానులపై దౌర్జన్యాలకు దిగారు. తమ సమస్యల పరిష్కారం కోసం 42 రోజులపాటు సమ్మెలో వున్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ ప్రజల నుండి తమకు సంఘీభావంగా సేకరించిన కోటి సంతకాలను జగనన్నకు చెబుదాం పేరుతో ప్రభుత్వానికి అందజేసేందుకు విజయవాడకు చేరుకున్న అంగన్‌వాడీలను అరెస్టు చేశాక ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఆర్‌టిసి బస్సులతోపాటు పెద్దసంఖ్యలో ప్రైవేటు వాహనాలను దౌర్జన్యంగా తీసుకున్నారు. వాహన యజమానుల సమస్యను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా వాహనాలను దౌర్జన్యంగా ఆపి అరెస్టయిన వారిని అందులోకి ఎక్కించారు. ఆదివారం రాత్రి నుండి దాదాపు రెండు వందల ఆర్‌టిసి బస్సులను తమ ఆధీనంలో ఉంచుకున్నప్పటికీ అంగన్‌వాడీలు వేలాది మంది తరలిరావడంతో వారందరినీ తరలించేందుకు రోడ్డుపై వెళ్తున్న ప్రైవేట్ వాహనాలను పోలీసులు దౌర్జన్యంగా తీసుకున్నారు. ఆటోలతోపాటు బొలెరో వంటి కార్గో వాహనాలను ఆపి అంగన్‌వాడీలను తరలించేశారు. స్కూల్ పిల్లలను తీసుకెళ్లే పాఠశాల వాహనాలనూ తీసుకున్నారు. డీజిల్‌కు సరిపడా కిరాయి కూడా ఇవ్వకుండా తమ వాహనాలను తీసుకోవడాన్ని వారు తప్పుపట్టారు. విజయవాడలోని మూడు ఆర్‌టిసి డిపోలకు చెందిన దాదాపు 150 బస్సులను పోలీసులు తీసుకోవడంతో సిటీ సర్వీసులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

పోలీసు వలయంలో రైల్వేస్టేషన్, బస్ స్టేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల ఆందోళనను అణచివేసేందుకు పోలీసులు విజయవాడ రైల్వే స్టేషన్, బస్ స్టేషన్‌ను తమ పరిధిలోకి తీసుకున్నారు. జగనన్నకు తమగోడు చెప్పుకుంటామంటూ కోటి సంతకాలతో విజయవాడ చేరుకున్న అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలను అడ్డుకునేందుకు ఆదివారం రాత్రి నుంచే పోలీసులు రైల్వే, బస్ స్టేషన్లను తమ పరిధిలోకి తీసుకున్నారు. అన్నివైపులా భారీ ఎత్తున పోలీసులు మోహరించారు. రైళ్లు, బస్సులు దిగిన ప్రతి మహిళా ప్రయాణికురాలిని తనిఖీ చేశారు. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. అంగన్‌వాడీలను వచ్చిన వారిని వచ్చినట్లు బలవంతంగా అరెస్టు చేశారు. రైల్వే, బస్ స్టేషన్ల వద్ద ఇద్దరు, ముగ్గురు కంటే మహిళలు కలిసి ఉన్నా, యూనిఫామ్ ధరించిన అంగన్‌వాడీలను పోలీసులు ప్రత్యేకంగా తనిఖీలు చేశారు. మఫ్టీలో ఉన్న మగ పోలీసులు మహిళలను విచారించి అంగన్‌వాడీలుగా నిర్ధారించుకున్న తరువాత ఆడ పోలీసులను పిలిపించి అరెస్టు చేశారు. అరెస్టుల సందర్భంగా పోలీసులకు, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా అంగన్‌వాడీలు నినాదాలు చేశారు. పోలీసుల ప్రవర్తనతో సాధారణ మహిళా ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. వారిని కూడా అరెస్టు చేసేందుకు ప్రయత్నించడంతో వారు ప్రతిఘటించారు.

పోలీస్ కాఠిన్యం

విజయనగరం కలెక్టరేట్ వద్ద చేతులకు సంకెళ్లతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు, సిఐటియు నాయకులు

- విజయవాడలో అరెస్టు... ఏలూరు జిల్లాకు తరలింపు
- నీరసించినా వైద్యం అందించడంలో తీవ్ర జాప్యం
- పరిస్థితి విషమించాకా ఆస్పత్రికి తరలింపు

ప్రజాశక్తి- యంత్రాంగం

విజయవాడలో నిరవధిక దీక్షా శిబిరంలో ఉన్న అంగన్‌వాడీలను, కార్మిక సంఘాల నాయకులను పోలీసులు అమానుషంగా అరెస్టు చేసి, బలవంతంగా వ్యానుల్లో ఎక్కించి ఏలూరు జిల్లా పెదవేగిలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో విజయవాడలో ఆరు రోజులుగా దీక్షలో ఉన్న అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి కె.వి.రామలక్ష్మి, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, కృష్ణా జిల్లాతోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన అంగన్‌వాడీలు, సిఐటియు రాష్ట్ర ప్రధాన

రామలక్ష్మి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆక్సిజన్ మాస్క్ అమరుస్తున్న దృశ్యం

కార్యదర్శి సిహెచ్.నరసింగరావు, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు టి.ప్రసాద్‌తో పాటు మొత్తం 497 మంది ఉన్నారు. రామలక్ష్మి ఆరోగ్యం బాగోలేదని, అంబులెన్స్‌లో తరలించాలని తోటి అంగన్‌వాడీలు కోరినా పోలీసులు కనికరం చూపలేదు. వ్యాన్‌లో కుక్కి పెదవేగి పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. దీంతో, ఆమె ఆరోగ్యం మరింత క్షీణించి ప్రాణాపాయ స్థితికి చేరుకున్నారు. అంగన్‌వాడీలు తీవ్ర ఆందోళన చెంది పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. అప్పుడు అంబులెన్స్‌ను రప్పించి దగ్గరలోని గోపన్నపాలెం పిహెచ్‌సికి తరలించారు. సుగర్, బిపి ఎక్కువగా ఉండడంతో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం ఏలూరులోని జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు రామలక్ష్మికి ఐసియులో చికిత్స చేశారు. సోమవారం సాయంత్రానికి ఆరోగ్యం కొంత మెరుగుపడడంతో జనరల్ వార్డుకు తరలించారు. ఆమె వెంట దేవీపట్నం మండలానికి చెందిన అంగన్‌వాడీలు కె.వెంకటరత్నం, కోసు మంగాయమ్మ ఉన్నారు. రామలక్ష్మి ఆరోగ్య పరిస్థితిపై సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి ఎప్పటికప్పుడు తెలుసుకుని మెరుగైన వైద్యం అందేలా చూశారు. వామపక్ష నాయకులు, కార్మిక సంఘాల నాయకులు ఆమెను పరామర్శించారు. రామలక్ష్మిని మంగళవారం డిశార్జ్ చేయనున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళ పట్ల పోలీసులు ఈ విధంగా వ్యవహరించడం తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

టిఫిన్‌గానీ, భోజనంగానీ ఇవ్వకుండా...

పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించిన వారికి భోజనంగానీ, టిఫిన్‌గానీ పోలీసులు ఇవ్వలేదు. ఈ విషయం తెలిసి సిపిఎం, సిపిఐ, వామపక్షాల నాయకులు బిస్కెట్ ప్యాకెట్లు వంటివి పట్టుకెళ్లినా సెంటర్ లోనికి వారిని పోలీసులు అనుమతించలేదు. దీంతో, గేటు పైనుంచి లోపలికి వాటిని విసరాల్సి వచ్చింది.

అరెస్టులు, నిర్బంధంపై నిరసనల వెల్లువ

- రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
- 42వ రోజూ కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె
- పలు జిల్లాల్లోనూ అరెస్టులు

ప్రజాశక్తి- యంత్రాంగం

అంగన్‌వాడీలపై ప్రభుత్వ నిర్బంధం పట్ల సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరుతూ ఎక్కడికక్కడ అంగన్‌వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. వివిధ రూపాల్లో నిరసనలు తెలిపారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ఎస్ఎస్ఐ, ఐద్వా తదితర సంఘాల నాయకులు వారికి మద్దతుగా నిలిచారు. నిరసనల సందర్భంగా కూడా పోలీసులు పెద్ద ఎత్తున అరెస్టులకు పాల్పడ్డారు. విజయవాడ వెళ్లనీయకుండా ఏలూరు వన్‌టౌన్, టూ టౌన్, త్రీ టౌన్‌తోపాటు బస్టాండ్లలో దాదాపు వందలాది మంది అంగన్‌వాడీలను పోలీసులు అడ్డుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్లకు తరలించారు. కలపర్రు టోల్‌గేట్ వద్ద కూడా పలువురు అంగన్‌వాడీలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో, వారు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అరెస్టులు, నిర్బంధాలను నిరసిస్తూ సిపిఎం, టిడిపి, కాంగ్రెస్ పార్టీ, జనసేన పార్టీ ఆధ్వర్యాన ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. విజయవాడలో ధర్నా చేస్తున్న వివిధ జిల్లాలకు చెందిన కొంతమందిని ఏలూరులోని పోలీస్ స్టేషన్లకు బస్సులో తరలిస్తుండగా, రాస్తారోకో చేస్తున్న నాయకులు, అంగన్‌వాడీలు ఫైర్ స్టేషన్ సెంటర్‌లో అడ్డుకుని వారికి కిందికి దించేశారు.

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సోమవారం తెల్లవారుజాము నుంచే అంగన్‌వాడీలను పోలీసులు అరెస్టు చేశారు. సత్తెనపల్లిలో అంగన్‌వాడీలను అడ్డుకున్నారు. చిత్తూరు జిల్లా నుంచి విజయవాడ వెళ్తున్న 180 మందిని గుంటూరు సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. కాకినాడ, సామర్లకోట, రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ల వద్ద పోలీసులు అంగన్‌వాడీలకు అడ్డుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు. కాకినాడ జిల్లాలో 132 మందిని, తూర్పుగోదావరి జిల్లాలో 350 మందిని, కోనసీమ జిల్లాలో 157 మందిని పోలీసులు అరెస్టు చేసి సాయంత్రం విడుదల చేశారు. రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురంలో సమ్మె శిబిరాలను కొనసాగించారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం, దేవరపల్లి మండలాల్లో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన వారిని నిర్బంధించి సాయంత్రం విడుదల చేశారు. కోనసీమ జిల్లా అమలాపురంలో సిడిపిఒ, సూపర్‌వైజర్లు అంగన్‌వాడీలకు ఫోన్లు చేసి విధుల్లో చేరాలని బలవంతం చేశారు. దీనికి నిరసనగా అంగన్‌వాడీలు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీల అరెస్టులకు నిరసనగా అమలాపురంలో కలెక్టరేట్ వద్ద వామపక్షాలు, టిడిపి, జనసేన పార్టీల నాయకులు ధర్నా చేశారు. రాజమహేంద్రవరంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతపురంలో టవర్ క్లాక్ సర్కిల్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు బలవంతంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ సహా పలువురు నాయకులను అరెస్టు చేసి రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తిరుపతిలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని, గూడూరు టవర్ క్లాక్ వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో అంగన్‌వాడీలు దీపాలు వెలిగించి నిరసన తెలియజేశారు. విజయనగరం కలెక్టరేట్ వద్ద చేతులకు సంకెళ్లతో మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో పలువురి అంగన్‌వాడీలను పోలీసులు అదుపులోకి డెంకాడ స్టేషన్ వద్దకు తరలించారు. దీంతో, వీరు స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. విజయనగరం జిల్లా గజపతినగరం, కొత్తవలస, ఎస్.కోట, సాలూరు, పార్వతీపురం, కొమరాడలో అంగన్‌వాడీలు రాస్తారోకోలు చేశారు. కర్నూలు ధర్నా చౌక్‌లో దీక్షా శిబిరం వద్ద చేతులకు తాళ్లు కట్టుకొని నిరసన ప్రదర్శన చేపట్టి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు. నంద్యాల జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం నుండి రాజారెడ్డి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిపై బైఠాయించారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మొదలు టంగుటూరు, ఒంగోలు, చీరాల రైల్వేస్టేషన్లలో పలువురు అంగన్‌వాడీలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్లకు తరలించారు. దీంతో, వారు స్టేషన్లలోనూ బైఠాయించి ఆందోళన చేపట్టారు. అంగన్‌వాడీలకు మద్దతుగా ఒంగోలులోని సాగర్ సెంటర్‌లో వామపక్షాలు రాస్తోరోకో చేపట్టాయి.

అంగన్‌వాడీ హెల్పర్ ఆత్మహత్యాయత్నం

ఉద్యోగం నుంచి తొలగిస్తామన్న ప్రభుత్వ బెదిరింపులతో అనంతపురం రాణినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో హెల్పర్‌గా పని చేస్తున్న సరిత తన ఇంట్లో వాస్మోయిల్ తాగి ఆత్మహత్యకు యత్నించారు. ప్రస్తుతం ఆమె ఐసియులో చికిత్స పొందుతున్నారు.

రేపు రాష్ట్ర బంద్

- ట్రేడ్ యూనియన్ల ప్రకటన
- ప్రజా సంఘాల మద్దతు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల అరెస్టులను నిరసిస్తూ బుధవారం రాష్ట్ర బంద్ నిర్వహించనున్నట్లు కార్మిక సంఘాలు ప్రకటించాయి. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పి ప్రసాద్, టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు జి రఘురామరాజు, ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు క్రాంతికుమార్ సోమవారం ఉమ్మడిగా ప్రకటన విడుదల చేశారు.

లక్షా ఆరువేల మంది అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకపోగా, కోటి సంతకాలను జగనన్నకు సమర్పించడానికి వస్తున్న వారిపై పోలీసులు పాశవికంగా దాడిచేయడం శోచనీయమన్నారు. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ పాశవిక విధానానికి వ్యతిరేకంగా, బాధిత అంగన్‌వాడీలకు సంఘీభావంగా రాష్ట్ర బంద్ చేయాల్సిన అవసరం ఉందని అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు భావించాయని పేర్కొన్నారు. ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, రైతు సంఘం, విద్యార్థి యువజన సంఘాలతోపాటు అనేక సంఘాలు బంద్‌కు మద్దతు ప్రకటించాయి.

అంగన్‌వాడీలపై అర్ధరాత్రి దుశ్శాసనపర్వం

- 3 గంటల సమయంలో వేలమంది అరెస్టు
- నిరాహార దీక్ష శిబిరం కూల్చివేత
- మీడియా ప్రతినిధులపై డిసిపి దురుసు ప్రవర్తన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల ఆందోళనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. జగనన్నకు తమగోడు చెప్పుకుంటామంటూ కోటి సంతకాలతో విజయవాడ చేరుకున్న అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలను అర్ధరాత్రి సమయంలో అరెస్టులు చేసింది. ఐదురోజులుగా జరుగుతున్న నిరాహార దీక్షా శిబిరాన్ని పోలీసులు కూల్చివేశారు. ఈ సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న వీధిలైట్లను సైతం నిలిపేయించారు. టెంట్లు పీకేశారు. కుర్చీలు బయటకు విసిరేశారు. చీకటిలో మగ పోలీసులు మహిళలపట్ల ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించారు. మహిళలని కూడా చూడకుండా నానా దుర్భాషలాడుతూ, తిడుతూ వారిని లాగి పడేసి అరెస్టులకు పాల్పడ్డారు. అర్ధరాత్రి ఒక్కసారిగా వందల మంది పోలీసులు వచ్చిపడటంతో ఏమిచేయాలో తెలియక మహిళలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. దీక్షలో ఉన్నవారి ఆరోగ్య పరిస్థితిని గమనించకుండా ఇష్టారీతిగా ప్రవర్తించారు. ఈ సమయంలో సంఘటనను ఫోటోలు తీస్తున్న మీడియా ప్రతినిధులపై డిసిపి విశాల్ గున్నీ దురుసుగా ప్రవర్తించారు. మెడపట్టి గెంటేశారు. ఆయన ఆదేశాలతో పలువురు ఇన్‌స్పెక్టర్లు మీడియా ప్రతినిధులను బస్సుల్లో బలవంతంగా ఎక్కించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మీడియా ప్రతినిధులపై పోలీసులు జులుం ప్రదర్శించారు. మరోవైపు పోలీసులు అరుపులు కేకలతో ఆ ప్రాంతం తీవ్ర భయానకంగా మారింది. తొలుత ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో పలువురు మహిళలు పోలీసులను అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయినా పోలీసులు వారిని బలవంతంగా నెట్టేసి రమాదేవిని అదుపులోకి తీసుకుని మైలవరం తరలించారు. అనంతరం మహిళలను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. వేకువజామున 3.05 గంటలకు ప్రారంభించిన అరెస్టులు 4.15 గంటలకు పూర్తిచేసినట్లు డిసిపి విశాల్ గున్నీ ప్రకటించారు. అనంతరం వేర్వేరు జిల్లాల నుండి విజయవాడ చేరుకున్న వారిని పోలీసులు బలవంతంగా బస్సుల్లో ఎక్కించి వెనక్కు పంపించేందుకు యత్నించారు. నేనున్నానని చెబుతున్న జగనన్న తమ బాధలు ఎందుకు వినడం లేదో చెప్పాలంటూ అంగన్‌వాడీ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నాచౌక్‌లో టెంట్లు పీకేసిన అనంతరం వేలమంది అంగన్‌వాడీలు బిఆర్‌టిఎస్ రోడ్డులోకి చేరుకున్నారు. ఉదయం ఆరు గంటల నుండి అక్కడ అరెస్టులు చేయడం ప్రారంభించారు. ఉదయం 11.30 గంటల వరకూ బిఆర్‌టిఎస్ రోడ్డు, చుట్టుగుంట దగ్గర ఏలూరు రోడ్డులో వేలమంది అంగన్‌వాడీలను అరెస్టు చేశారు. మహిళలను తరలించేందుకు పోలీసులు ఆర్‌టిసి బస్సులను వినియోగించారు. అయితే అక్కడ పోలీసులు విచక్షణ కోల్పోయారు. కాకినాడ జిల్లాకు చెందిన సిఐటియు నాయకుడు క్రాంతికుమార్‌ను సిఐ వెంకటేశ్వర్లు బస్సులో బూటుకాళ్లతో తన్నారు. ఆదివారం అదుపులోకి తీసుకున్న బాబూరావును సోమవారం విజయవాడ కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరుపరచగా, బెయిల్ మంజూరు చేశారు.

ఉద్రిక్తంగా బిఆర్‌టిఎస్ రోడ్డు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జిల్లాల్లో పోలీసులు సృష్టించిన అడ్డంకులను అధిగమించి బిఆర్‌టిఎస్ రోడ్డుకు చేరుకున్న వేలాదిమంది అంగన్‌వాడీలపై పోలీసులు కర్కశంగా వ్యవహరించారు. మహిళలు అని కూడా చూడకుండా దురుసుగా ప్రవర్తించారు. బిఆర్‌టిఎస్ రోడ్డుపై చైతన్య స్కూల్, సిఐటియు కార్యాలయం వద్దకు అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో చేరుకుని రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు పెద్దసంఖ్యలో వారిని అక్కడ నుండి తొలగించేందుకు బలప్రయోగం చేశారు. మగ పోలీసులే వారిని లాక్కెళ్లి వాహనాల్లోకి తోసేశారు. ఈ సందర్భంగా పలువురు మగ పోలీసులు దురుసుగా, ప్రవర్తించడం కనిపించింది. పోలీసులు లాక్కెల్లే సమయంలో అంగన్‌వాడీల గాజులు పగిలిపోతున్నాయని చెప్పినా వినకుండా వ్యవహరించారు. చెప్పులు కూడా వేసుకోనివ్వకుండా వాహనాలను ఎక్కించడంతో బిఆర్‌టిఎస్ రోడ్డు వెంట చాలా మంది చెప్పులు పడిపోయాయి. మహిళలపై పోలీసుల దాష్టికాన్ని ఖండిస్తూ సిపిఎం సీనియర్ నాయకులు పి మధు వారికి సంఘీభావం తెలిపేందుకు రాగా పోలీసులు ఆయన్ను దౌర్జన్యంగా ఎత్తుకెళ్లి బస్సులో వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అలాగే అంగన్‌వాడీ ఆందోళనకు మద్దతుగా వచ్చిన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు, అజయ్‌కుమార్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, నాయకులు రవిచంద్రను దౌర్జన్యంగా బస్సులోకి ఎక్కించి బస్సులోనే గంటల తరబడి తిప్పారు. బిఆర్‌టిఎస్ రోడ్డులోకి వచ్చిన అంగన్‌వాడీలను దగ్గరలో వుంచితే తిరిగి సాయంత్రంలోపు ఆందోళనలను చేపట్టే అవకాశం వుందని బస్సుల్లో మచిలీపట్నం, భీమవరం, ఏలూరు, నర్సారావుపేట, సత్తెనపల్లి వంటి పట్టణాలకు తరలించారు. బిఆర్‌టిఎస్ రోడ్డంతా పోలీసుల తీరుతో తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకూ ఉద్రిక్తంగా మారింది.

ప్రతీకార చర్యలకు దిగడం దారుణం

- అంగన్‌వాడీల అరెస్టుపై చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల అమలు కోరుతూ రోడ్డెక్కిన అంగన్‌వాడీలపై ప్రభుత్వం ప్రతీకార చర్యలకు దిగడం దారుణమని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. వైసిపి ప్రభుత్వం తన సహజ సిద్ధమైన వేధింపులు, కక్షసాధింపు పద్ధతులను అంగన్‌వాడీలపైనా ప్రయోగించడం నియంతృత్వ పోకడలకు నిదర్శనమని సోమవారం ఎక్స్(ట్విట్టర్)లో విమర్శించారు. నిరసనలను అణచివేయడం, అనైతిక పద్ధతిలో సమ్మెను విచ్ఛిన్నం చేయడం కంటే ఆ సమయాన్ని సమస్య పరిష్కారంపై పెడితే ఇప్పటికే ఫలితం వచ్చి ఉండేదని సూచించారు. అంగన్‌వాడీలను తొలగిస్తూ ప్రభుత్వం చర్యలకు దిగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి తన అహాన్ని పక్కనపెట్టి వారి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ చెల్లెమ్మలపై సిఎంది పిచ్చి ప్రతాపం అని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఒక వైపు జగన్ వదిలిన బాణం తిరిగి తనవైపే దూసుకురావడం, మరోవైపు సొంత పార్టీ ఎమ్మెల్యేల తిరుగుబాటుతో జగన్‌కు మతిభ్రమించిందని పేర్కొన్నారు. అంగన్‌వాడీలను ఉద్యోగాల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం నియంతృత్వ పోకడలకు అద్దం పడుతోందని పేర్కొన్నారు. జగన్ తీరు పిరికిపంద చర్య అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు.

ప్రభుత్వ వైఖరి అప్రజాస్వామికం : పవన్‌కల్యాణ్

అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ప్రజాస్వామ్యయుతంగా లేదని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. నామమాత్రమైన వేతనాలతో సేవలందిస్తున్న మహిళలతో సామరస్య పూర్వకంగా చర్చలు చేయకుండా విధుల్లోంచి తొలగించాలని ఆదేశాలివ్వడం, పోలీసు చర్యలకు దిగటం పాలకుల ధోరణిని తెలియజేస్తోందన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రికి కోటి సంతకాలతో కూడిన వినతిపత్రం ఇచ్చేందుకు ఛలో విజయవాడ కార్యక్రమం చేపడితే అర్ధరాత్రి వేళ అంగన్‌వాడీ మహిళలను పోలీసులు ఈడ్చి వేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ దృశ్యాలను చిత్రీకరిస్తున్న మీడియా సిబ్బందిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించి పోలీసు వాహనాల్లోకి ఎక్కించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. అంగన్‌వాడీ మహిళలపై పాలక పక్షానికి సంబంధించిన సోషల్ మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలని కోరారు.

మీడియాపై పోలీసుల దాడికి ఎపిడబ్ల్యుజెఎఫ్ ఖండన

విజయవాడలోని ధర్నా చౌక్‌లో అర్ధరాత్రి అంగన్‌వాడీల ఆందోళన శిబిరంపై పోలీసుల పాశవికదాడికి సంబంధించిన ఘటనలను చిత్రీకరిస్తున్న మీడియాపై పోలీసులు జరిపిన దాడిని ఎపిడబ్ల్యుజెఎఫ్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ వెంకట్రావ్, జి ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డిసిపి విశాల్ గున్ని దగ్గరుండి అంగన్‌వాడీలపై జరుపుతున్న దమనకాండను మీడియా ప్రతినిధులు వీడియోలు, ఫొటోలు తీస్తుండగా 'ఈ ఘటనను కవరేజ్ చేస్తే మీ అంతు చూస్తాం' అని అందరినీ పోలీస్ వ్యాన్ ఎక్కించారన్నారు. ఫొటోగ్రాఫర్లను, వీడియోగ్రాఫర్లను పోలీస్ వ్యాన్ ఎక్కిస్తున్న తీరును ప్రజాశక్తి ఫొటో గ్రాఫర్ టివి రమణ ఫొటో తీస్తుండగా పోలీసులు దాడిచేయడం తగదన్నారు. జర్నలిస్టులపై దాడికి పాల్పడ్డ పోలీసులు మీడియాకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడిని ప్రజాస్వామ్యవాదులంతా తీవ్రంగా ఖండించాలని కోరారు.

యుటిఎఫ్, ఎపిటిఎఫ్ ఖండన

అంగన్‌వాడీల అరెస్టులకు యుటిఎఫ్, ఎపిటిఎఫ్ ఖండించాయి.

పట్టాలు తప్పిన గూడ్స్ రైలు ఇదే

పట్టాలు తప్పిన గూడ్స్

- తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-శింగరాయకొండ (ప్రకాశం జిల్లా)

గూడ్స్ రైలు పట్టాలు తప్పిన ఘటన ప్రకాశం జిల్లా శింగరాయకొండ రైల్వేస్టేషన్‌లో సోమవారం జరిగింది. నెల్లూరు నుంచి విజయవాడ వెళ్తున్న ఖాళీ గూడ్స్ రైలు వెనుక రెండో పెట్టె మధ్యలో ఒక బోల్టుతో పాటు రెండు బోగీల మధ్య ఉన్న రేకు ఏదో ప్రమాదంలో ఉందని డ్రైవర్ గ్రహించాడు. మెయిన్ లైన్‌లో వెళ్లాల్సిన రైలును శింగరాయకొండ వద్దకు రాగానే లూప్ లైన్లోకి మార్చాడు. మార్చిన వెంటనే గూడ్స్ రైలు లూప్ లైన్లో పట్టాలు తప్పింది. మెయిన్ లైన్లో పట్టాలు తప్పి ఉంటే పెను ప్రమాదమే జరిగి ఉండేదని, రాకపోకలకు సైతం తీవ్ర ఇబ్బందులు జరిగి ఉండేవని రైల్వే అధికారులు చెబుతున్నారు. మరమ్మతులు చేసినప్పటికీ చీకటి పడడంతో గూడ్స్ రైలును నిలిపివేశారు.

చిరంజీవి మళ్లీ క్రియాశీల రాజకీయాల్లోకి రావాలి

- కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

చిరంజీవి మళ్లీ క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్ తెలిపారు. రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీల్లో పరివర్తన వచ్చిందన్నారు. వీరంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని చెప్పారు. గడిచిన పదేళ్లలో వైసిపి, టిడిపిల పాలనలో ఎస్‌సి, ఎస్‌టిలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. పథకాలను రద్దు చేయడం, సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించడం వంటి చర్యలకు ఆ ప్రభుత్వాలు పాల్పడ్డారని విమర్శించారు. రాష్ట్రంలోని వైసిపి, టిడిపిలు కేంద్రంలోని బిజెపితో అంటకాగుతున్నాయన్నారు. బిజెపితో పొత్తు కోసం చంద్రబాబు వెంపర్లాడుతున్నారని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాధికారం కాంగ్రెస్‌తో కాపులు కలిసి రావాలని కోరారు.

చక్కెర కర్మాగారాల్లో విఆర్ఎస్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఇప్పటికే నష్టాల్లో కూరుకుపోతున్న చక్కెర కర్మాగారాల సమస్యలు ఏళ్ల గడుస్తున్నా తొలగడం లేదు. ఉన్నవాటిని బతికించే చర్యలు కనిపించకపోగా, మూసేసిన కర్మాగారాల్లోని ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ ఒత్తిడి మేరకు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ తీసుకున్న ఉద్యోగుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. నేరుగా పరిహారం ఇవ్వాల్సిన ప్రభుత్వం వడ్డీతో కూడిన రుణాలతో అంటూ కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టినప్పటికీ, అది కూడా సక్రమంగా అందించకపోవడం గమనార్హం. రాష్ట్రంలో కర్మాగారాల పరిస్థితి బాగోలేకపోవడంతో సహకార రంగంలో ఉన్న పనిచేయని ఆరు కర్మాగారాల్లో విఆర్ఎస్ అమలు చేసేందుకు గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత ప్రభుత్వంలోనే ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉప సంఘం పలు దఫాలు సమావేశాలు నిర్వహించి చివరకు విఆర్ఎస్ సిఫార్సుల నిర్ణయం తీసుకుంది.

చిత్తూరు, వెంకటేశ్వర, కడప, కోవూరు, జంపని, అనకాపల్లి సహకార కర్మాగారాల్లో పనిచేస్తున్న వారికి విఆర్ఎస్ అమలు చేయడం వల్ల రూ.108 కోట్ల వరకు చెల్లించాల్సి వస్తుందని అంచనా వేసింది. ఎప్పుడో తీసుకున్న ఈ నిర్ణయానికి సంబంధించి నిధుల విడుదలపై 2022లోనే ఉత్తర్వులు వచ్చినప్పటికీ బిల్లులు మాత్రం ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. తాజాగా అధికారులు చెబుతున్న వివరాల మేరకు మొత్తం 108.40 కోట్ల రూపాయలు విఆర్ఎస్‌లో భాగంగా చెల్లింపులు చేయాల్సి ఉండగా, అందులో ఇప్పటి వరకు రూ.69.86 కోట్లు మాత్రమే చెల్లించారు. ఇంకా రూ.38.54 కోట్లు ఉద్యోగులకు చెల్లింపులు చేయాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆరు కర్మాగారాల్లో మొత్తం 2,394 మంది ఉద్యోగులు పనిచేసేవారు. వారిలో చాలామంది ఆర్థికంగా తీవ్ర సమస్యల్లో ఉన్నారని తెలుస్తోంది. తమకు రావాల్సిన బకాయిలపై అనేక పర్యాయాలు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేకపోయిందని ఆవేదన చెందుతున్నారు.

వడ్డీతో కూడిన రుణాలుగా..

విఆర్ఎస్ చెల్లింపులకు ప్రభుత్వం చెల్లించాల్సిన నిధులను వడ్డీతో కూడిన రుణాలుగా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనివల్ల ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయన్నది ప్రశ్నార్థకమే. ఆరు కర్మాగారాల్లో కడపలో ఉన్నది ఏకంగా 2008 నుంచి పనిచేయకపోగా, మిగిలిన వాటిల్లో కొన్ని 2012, 2014, 2015 నుంచి పనిచేయడం లేదు. అందుకే వీటిని మూసివేసి అందులో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులను విఆర్ఎస్‌తో బయటకు పంపించే నిర్ణయం తీసుకున్నారు.

ఆల్ ఇండియా పోలీస్ కమెండో కాంపిటీషన్స్ ప్రారంభం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

14వ అల్ ఇండియా పోలీస్ కమాండో కాంపిటీషన్ (ఎఐపిసిసి)- 2024 పోటీలు సోమవారం విశాఖపట్నం కాపులుప్పడలోని గ్రేహౌండ్స్ శిక్షణా కేంద్రంలో ప్రారంభ మయ్యాయి. విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్, అడిషినల్ డిజిపి ఎ రవిశంకర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి జట్లతో పాటు పారామిలటరీ దళాలు పాల్గొంటున్న ఈ పోటీలకు గ్రేహౌండ్స్ విభాగం ఆతిథ్యం ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇది ప్రపంచంలో అత్యుత్తమమైన కమెండో పోటీలని, ఖ జట్లు తమ విభాగాలలోని ఉత్తమ కమెండోలను ఎంపిక చేసి పంపాయని చెప్పారు.

గ్రేహౌండ్స్ అడిషనల్ డిజిపి రాజీవ్‌కుమార్ మీనా మాట్లాడుతూ 30వ తేదీన ముగింపు వేడుకలకు రాష్ట్ర డిజిపి కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ పోటీలకు జాతీయ స్థాయిలో 23 జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయన్నారు. అందులో రాష్ట్ర స్థాయిలో ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హర్యానా, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, ఒడిశా, ఉత్తరాఖండ్, జార్ఖండ్, పంజాబ్, జమ్మూ కాశ్మీర్, మధ్యప్రదేశ్, బీహార్ జట్లు, కేంద్ర పోలీసు సంస్థలకు చెందిన ఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్, సిఆర్‌పిఎఫ్, సిఐఎస్‌ఎఫ్, ఐటిబిటి, ఎస్‌ఎస్‌బి, అస్సాం రైఫిల్స్ జట్లు పాల్గొంటున్నాయని వెల్లడించారు. సుమారు 750 నుంచి 800 సభ్యులు ఈ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీల్లో అన్ని జట్లు ఐదు దశలలో నేవిగేషన్, స్కిల్‌టెస్ట్, ప్లానింగ్ అండ్ ప్రెజెంటేషన్, ఫిజికల్, ఫైరింగ్‌లో పాల్గొంటాయన్నారు. అల్ ఇండియా స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డుకు చెందిన 50 మంది సభ్యుల బృందం.. విజేతలను నిర్ణయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కంట్యాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ రాజీవ్‌కుమార్ సింగ్, పోలీస్ రిక్రూట్‌మెంట్ చైర్మన్ అతుల్ సింగ్, గ్రేహౌండ్స్ ఆపరేషన్స్ డిఐజి కొయ్య ప్రవీణ్, విశాఖపట్నం రేంజ్ డిఐజి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్ల సర్వీసు పూర్తయితే బదిలీ

సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఒకే ప్రాంతంలో మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకుని, ఎన్నికల విధులతో సంబంధం ఉన్న అధికారులను ఈ నెల 25లోగా బదిలీ చేయాలని సంబంధిత శాఖల అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన సౌకర్యాలు, సిబ్బంది ఖాళీల భర్తీ, బదిలీలు తదితర అంశాలపై సచివాలయంలో సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా, ఆయా శాఖల అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలకనుగుణంగా ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు వీలుగా దీర్ఘకాలంగా ఒకే ప్రాంతంలో పనిచేస్తున్న అధికారులను బదిలీ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన కనీస సౌకర్యాలపై దృష్టిపెట్టాలన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణా నియంత్రణతోపాటు పటిష్ట నిఘాకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టుల ఏర్పాటును తక్షణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు అధికారుల భర్తీకి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంకె మీనా మాట్లాడుతూ.. ఇప్పటికే కొన్ని శాఖల్లో బదిలీలు చేపట్టామన్నారు. సమీక్షా సమావేశంలో ఎక్సైజ్‌శాఖ స్పెషల్ సిఎస్ రజత్ భార్గవ, అదనపు డిజిపి (శాంతిభద్రతలు) ఎస్‌బాగ్చి, సెబ్ డైరెక్టరు ఎం రవిప్రకాష్, ఐజి రవీంద్రబాబు, అదనపు సిఇఒ కోటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, నిషాంతి పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ శకటం సిద్ధం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు 'ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యను మార్చడం - విద్యార్థులను ప్రపంచవ్యాప్తంగా పోటీపడేలా చేయడం' ఇతివృత్తంతో ఆంధ్రప్రదేశ్ శకటం సిద్ధమైంది. ఈ నెల 26న కర్తవ్య పథ్‌లో వికసిత్ భారత్ థీమ్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్ శకటాన్ని ప్రదర్శించనున్నారు.

'విద్య అనేది పిల్లలకు ఇవ్వగల ఆస్తి, విద్యా రంగంలో వెచ్చించే ఖర్చు అంతా రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధికి పెట్టుబడి అవుతుంది' అని రాష్ట్ర ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు, వినూత్న పథకాలను తీసుకురావడంతో పాటు కార్పొరేట్ పాఠశాలలకు పోటీగా ప్రభుత్వ పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయడంతో మన విద్యార్థులను ప్రపంచ పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రానికి వివరించింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం 'మనబడి నాడు-నేడు' కార్యక్రమంతో ఇంగ్లీష్ ల్యాబ్, ఫర్నీచర్, గ్రీన్ చాక్ బోర్డులు, స్మార్ట్ టివి, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, ప్లే గ్రౌండ్ తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు అందరినీ ఆకట్టుకునేలా శకటంలో ప్రెజెంటేషన్ ఇచ్చింది. ఎపి శకటానికి సమాచార పౌర సంబంధాలశాఖ రూపకల్పన చేసింది. తదనుగుణంగా 55 సెకండ్ల నిడివిగల థీమ్ సాంగ్‌ను రూపొందించి ప్రదర్శనకు సిద్ధమైనట్లు సమాచార పౌర సంబంధాలశాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

అంబేద్కర్ కోనసీమ అల్లర్ల కేసుల ఉపసంహరణ జిఓను రద్దు చేయండి

హైకోర్టులో పిల్

ప్రజాశక్తి-అమరావతి

కోనసీమ జిల్లా పేరును డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం చేసిన సమయంలో జరిగిన అల్లర్ల నేపథ్యంలో పలువురిపై పోలీసులు నమోదు చేసిన కేసులను రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలైంది. గతేడాది డిసెంబరు 20న జారీ చేసిన జిఓ 1566ను సవాల్ చేస్తూ బిఆర్ అంబేద్కర్ జిల్లా సాధన సమితి కన్వీనర్ జంగా బాబురావు పిల్ దాఖలు చేశారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డిజిపి, కోనసీమ జిల్లా కలెక్టరు, ఎస్‌పి, డిఎస్‌పిలను ప్రతివాదులుగా చేర్చారు. పెద్ద సంఖ్యలో సంఘ విద్రోహులు ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి విధ్వంసం సృష్టించారు. అధికార పార్టీ నేతల ఇళ్లపై దాడులు చేసి నిప్పు పెట్టారు. పోలీసులపై కూడా దాడులకు తెగబడ్డారు. సంబంధిత కోర్టుల్లో కేసుల ఉపసంహరణ పిటిషన్లు వేయాలని పిపిలను ప్రభుత్వం తరపున డిజిపి ఆదేశిస్తూ గత నెల 20న జిఓ 1566 ఇచ్చింది. 'నేరాభియోగాలు తీవ్రమైనవి. కేసుల ఉపసంహాకరణ అన్యాయం' అని దాఖలైన పిల్‌ను హైకోర్టు బుధవారం విచారణ చేసే అవకాశం ఉంది.

హైకోర్టులో రామపూజ

అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట నేపథ్యంలో హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె జానకిరామిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాముడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం చేశారు.

ఎల్‌ఐసి నుంచి కొత్త పెన్షన్ ప్లాన్

- జీవన్‌దార-2 ఆవిష్కరణ
- కనీస పెన్షన్ రూ.12వేలు
- పాలసీపై రుణం

ప్రజాశక్తి - హైదరాబాద్

ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) కొత్త పెన్షన్ ప్లాన్‌ను విడుదల చేసింది. జీవన్ ధారా-2 పేరుతో ముంబయిలో దీన్ని ఎల్‌ఐసి చైర్‌పర్సన్ సిద్ధార్థ మహంతి ఆవిష్కరించారు. ఈ కొత్త పాలసీ సోమవారం నుంచి అందుబాటులోకి వచ్చింది. ఇది వ్యక్తిగత, పొదుపు, డిఫర్ట్ యాన్యుటీ, నాన్ లింక్ట్ ప్లాన్ అని ఎల్‌ఐసి తెలిపింది. 20 ఏళ్లు దాటిన వారు ఈ ప్లాన్‌కు అర్హులు. అదే విధంగా ఎంచుకునే యాన్యుటీ ఆప్షన్‌ను బట్టి గరిష్ఠ వయస్సు 80, 70, 65 ఏళ్లుగా ఉంది. పెన్షన్ (యాన్యుటీ) హామీని నెలకు, మూడు నెలలు, ఆరు నెలలు, వార్షిక పద్ధతిని ఎంచుకోవచ్చు. వయసు పెరిగినకొద్దీ అధిక యాన్యుటీ రేట్లు అందుకోవచ్చు. పాలసీదారులు రెగ్యులర్, సింగిల్ ప్రీమియంలను ఎంచుకోవడానికి వీలుంది. సింగిల్ లైఫ్ యాన్యుటీ, జాయింట్ లైఫ్ యాన్యుటీలుంటాయి. రెగ్యులర్ ప్రీమియంలో వాయిదా వ్యవధి ఐదేళ్ల నుంచి 15 ఏళ్ల లోపు ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ ప్లాన్‌లో పాలసీదారుడు చనిపోతే వచ్చే ఆ మొత్తాన్ని ఒకేసారి లేదా వాయిదాల్లో నామినీలు తీసుకోవచ్చు.

పాలసీదారుడు మరణిస్తే ప్రీమియం మొత్తానికి 105 శాతం సొమ్మును నామినీకి చెల్లిస్తుంది. ఆప్షన్ 2-10 ఎంచుకున్న వారికి మాత్రమే ఇది వర్తిస్తుంది. జాయింట్ లైఫ్ ఎంచుకుంటే డిఫర్‌మెంట్ పీరియడ్‌లో ఒక వ్యక్తికి ఏదైనా జరిగితే జీవించి ఉన్న వ్యక్తికి యాన్యుటీ కొనసాగుతుంది. ఆ వ్యక్తి కూడా మరణించినప్పుడు నామినీకి ఆ మొత్తం చెల్లిస్తారు. జీవన్ ధారా-2లో నెలకు కనీస పెన్షన్ రూ.1000 నుంచి ప్రారంభమవుతుంది. ఏడాదికి రూ.12 వేలు చొప్పున లభిస్తుంది. సింగిల్ ప్రీమియం అయితే కనీసం రూ.లక్ష చెల్లించాల్సి ఉంటుంది. అదే రెగ్యులర్ ప్రీమియం అయితే ఏడాదికి కనీస మొత్తం రూ.11 వేలు చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. గరిష్ఠ ప్రీమియంపై ఎలాంటి పరిమితులు విధించలేదు. జాయింట్ లైఫ్ యాన్యుటీ కొనుగోలు పాలసీ భాగస్వామిగా కుటుంబ సభ్యులను ఎవరినైనా ఎంచుకోవచ్చు. పాలసీపై రుణ సదుపాయం లభిస్తుంది. ఈ పాలసీని ఆన్‌లైన్, ఏజెంట్ల వద్ద కొనుగోలు చేయవచ్చని ఎల్‌ఐసి వెల్లడించింది.

ఎయిరిండియాలోకి కొత్త ఎయిర్‌బస్ ఎ350-900

న్యూఢిల్లీ : ఎయిరిండియా కొత్తగా కొనుగోలు చేసిన ఎయిర్‌బస్ ఎ350-900 వాణిజ్య సేవలను ప్రారంభించింది. ఈ విమానాన్ని దేశంలోనే తొలిసారి ఎయిరిండియా ప్రవేశపెట్టింది. హైదరాబాద్‌లో జరిగిన వింగ్స్ ఇండియా -2024లోనూ ప్రదర్శించింది. దీంతో సోమవారం బెంగళూరు, ముంబయిల మధ్య సేవలను ప్రారంభించింది. ఎఐ589 ఫ్లయిట్ నెంబర్‌తో బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఉదయం 7.05 గంటలకు ప్రారంభమై.. 8.50 గంటలకు ముంబయికి చేరుకుంది. తదుపరి దశల్లో చెన్నయ్, ముంబయి, హైదరాబాద్ సేవలకు ఉపయోగించనుంది. డిజిసిఎ అనుమతుల తర్వాత తదుపరి అంతర్జాతీయ సర్వీసులకు వినియోగించనుంది. ఇందులో 28 ప్రయివేటు బిజినెస్ సూట్‌లు సహా మొత్తం 350 సీట్లు ఉన్నాయి. ఈ విమానంతో 20 శాతం ఇంధనం ఆదా కానుందని ఇటీవల ఎయిర్‌బస్ వెల్లడించింది.

అదుపు తప్పిన కారు

తల్లీకుమారుడు మృతి

ప్రజాశక్తి - పెనుకొండ (శ్రీ సత్యసాయి జిల్లా)

కారు అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో తల్లీకుమారుడు మృతి చెందారు. ఈ ఘటన శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..ధర్మవరం పట్టణానికి చెందిన తులసమ్మ (68), ఆమె కుమారుడు పార్థసారథి (48) రెండు రోజుల క్రితం కారులో తమిళనాడు రాష్ట్రం కంచికి వెళ్లారు. సొంత పనులు ముగించుకుని తిరిగి ధర్మవరం బయల్దేరారు. సోమవారం వేకువజామున పెనుకొండ ఎస్ఎస్ గ్రాండ్‌హోటల్ వద్దకు రాగానే కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టి బోల్తా పడింది. తల్లీకుమారుడు అక్కడికక్కడే మరణించారు. కారు డ్రైవర్ అఖిల్ జస్వంత్, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం పెనుకొండ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారాలి

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ జిల్లా కూర్మన్నపాలెంలో పోరాట కమిటీ ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి 1075వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో విశాఖ ఉక్కు కర్మాగారం నుంచి ఇఎస్ఎఫ్, ఇఆర్ఎస్, ఇఎండి, సేఫ్టీ విభాగాల ప్రతినిధులు కూర్చున్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, యు.రామస్వామి, ఎన్.రామారావు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను బలపరుస్తూ సెయిల్, ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యాలు వ్యవహరించడాన్ని తప్పుపట్టారు. ఇటీవల జరిగిన ఎన్‌జెసిఎస్ సమావేశంలో కార్మిక హక్కులను హరించే విధంగా యాజమాన్యం తన వైఖరిని ప్రదర్శించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

తెలుగు రాష్ట్రాల్లో డ్రాగన్‌హిల్ విస్తరణ

హైదరాబాద్ : సంప్రదాయ, ఫ్యాషన్ దుస్తుల బ్రాండ్ డ్రాగన్ హిల్ తెలుగు రాష్ట్రాల్లో విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. కల్వకుర్తి, సంగారెడ్డి, ఖమ్మం, ఆర్మూర్, నిర్మల్, అనకాపల్లిలో కొత్త స్టోర్లను ప్రారంభించినట్లు వెల్లడించింది. దక్షిణాదిలో ప్రవేశాన్ని వేడుక చేసుకోవడానికి డ్రాగన్ హిల్ 50 శాతం వరకు తగ్గింపు ఆఫర్లను అందిస్తున్నట్లు డ్రాగన్ హిల్ వ్యవస్థాపకుడు మయూర్ సోలంకి తెలిపారు.

ఐఎంటిలో హెచ్‌ఆర్ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్

హైదరాబాద్ : ఐఎంటి హైదరాబాద్‌లో హెచ్‌ఆర్ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్-2024ను నిర్వహించారు. ఆ సంస్థ హ్యూమన్ రిసోర్స్ క్లబ్ సినర్జీ కీలక పాత్ర పోషించిన ఈ సదస్సును 'ఎంపవరింగ్ ఫ్యూచర్ వర్క్‌ఫోర్స్: స్ట్రాటజీస్ ఫర్ ఇన్‌క్లూజివ్ లీడర్‌షిప్' నేపథ్యంతో ఏర్పాటు చేశారు. దీనికి ప్రొఫెసర్లు ఉమారావు గండూరి, వెంకట చక్రపాణి, తుంప డే, రోమీనా మాథ్యూ, మాళవిక జోషి హాజరై ప్రసగించారు. సంస్థల్లో మానవ వనరుల నిర్వహణ, నాయకత్వంపై చర్చించారు.

బెడిసికొట్టిన సోనీ-జీ ఒప్పందం

- రూ.80 వేల కోట్ల డీల్ రద్దు



న్యూఢిల్లీ : జపనీస్ సంస్థ జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్, సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా మధ్య కుదురిన ఒప్పందం అనుహ్యంగా బెడిసికొట్టింది. దీంతో 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.83వేల కోట్ల) ఒప్పందం రద్దయినట్లయ్యింది. 2021 డిసెంబర్ 22న విలీన ఒప్పందంపై ఇరు సంస్థలు సంతకాలు చేశాయి. కొత్తగా ఏర్పాటయ్యే సంయుక్త కంపెనీలో సోనీ పరోక్షంగా 50.86 శాతం వాటా, జీ ఎంటర్‌టైన్‌మెంట్ 3.99, మిగతా జీ ఎంటర్‌టైన్‌మెంట్ వాటాదారులకు 45.15 శాతం చొప్పున వాటాలకు అంగీకారం కుదిరింది. ఒప్పంద అమలు గడువు 2023 డిసెంబర్ 21తో ముగిసినప్పటికీ.. తదుపరి 2024 జనవరి 21 వరకూ పొడిగించారు. గడువు పొడిగించినప్పటికీ రెండు కంపెనీలు తమ విభేదాలను పరిష్కరించుకోవడంలో విఫలమయ్యాయి. జీ ఎంటర్‌టైన్‌మెంట్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ పునీత్ గోయెంకాతో పాటు సంస్థ ప్రమోటర్లపై కేసులు, రెగ్యులేటరీ సంస్థల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో ఈ విలీన ఒప్పందం నిలిచిపోయినట్లు రిపోర్టులు వస్తున్నాయి. గోయెంకా నాయకత్వంపై సోనీ యాజమాన్యం సందేహాలు వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే విలీన ఒప్పందం నుంచి సోనీ పిక్చర్స్ నెట్ వర్క్స్ ఇండియా వైదొలిగినట్లు ప్రకటించిందని తెలుస్తుంది. దీనిపై సోనీకి న్యాయపరమైన నోటీసులు ఇస్తామని జీ ఎంటర్‌టైన్‌మెంట్ పేర్కొంది.

కొనుగోలు కోసం ఆసక్తి వ్యక్తీకరణ

నెం.	జాబితా
1.	కాకినాడ జిల్లాలో (ఆంధ్రప్రదేశ్) దాదాపు 600 ఎకరాలు, కేటాయించబడిన పారిశ్రామిక భూమి (PCB/భూ వినియోగ పరిమితులుఉన్నవి. పై భూమిలో కొంత భాగం దీర్ఘకాలిక ప్రాతిపదికన 3వ పార్టీకి లీజుకు ఇవ్వబడింది).
2.	కమర్షియల్ ప్రాపర్టీ (a) హైదరాబాద్ (తెలంగాణ), కోల్‌కతా (పశ్చిమ బెంగాల్) మరియు అహ్మదాబాద్ (గుజరాత్) లలో 2 అంతస్తులు (4 అంతస్తులకు గాను) (బి) కార్యాలయాలు (1337 చదరపు అడుగులు) మరియు (4428 చదరపు అడుగులు) ల్యాండ్ చేయబడిన వాణిజ్య కార్యాలయ భవనం.
3.	నివాస భవనాలు - (1) ఫ్లాట్ 6000 చదరపు అడుగులు (2) 4000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ల్యాండ్ చేయబడిన ఆస్తి; హైదరాబాద్ (తెలంగాణ) మరియు కాకినాడ (ఆంధ్రప్రదేశ్)లో
4.	వ్యవసాయ భూములు (ఆంధ్ర ప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రములలో)

గమనిక:

1. పైన పేర్కొన్న అన్ని ఆస్తులు కార్పొరేట్ (విక్రేత) యాజమాన్యంలో, రుణదాతలకి హైపోథెకేట్ చేయబడ్డాయి. రుణదాత చట్టపరమైన రికవరీ ప్రక్రియను ప్రారంభించారు, మరియు ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.
2. ఎటువంటి కారణం చెప్పకుండా విక్రయాన్ని కొనసాగించకుండా లేదా ఆఫర్‌ను తిరస్కరించే హక్కు విక్రేతకు ఉంది.
3. విక్రేత కొనుగోలుదారుని గుర్తించి ఆఫర్‌ను అందుకున్నారు, మరియు మెరుగైన ఆఫర్‌ల కోసం చూస్తున్నారు.
4. జాబితా లోని ఆస్తులన్నీ కలిపి ఏకమొత్తంగా 'ఏది ఎక్కడ ఎలా ఉన్నది' ప్రాతిపదికన కంపెనీచే విక్రయించబడును. రుణదాత పైన పేర్కొన్న ఆస్తులపై మొదటి హక్కును కలిగి ఉన్నారు, ఇతర ఆస్తుల విక్రయానికి లింక్ చేయబడిన లక్ష్య రికవరీ మొత్తాన్ని కలిగి ఉన్నారు (ఇది జరగవచ్చును లేదా జరగక పోవచ్చును). రుణదాత ఇతర ఆస్తుల విక్రయం మరియు రియలైజ్ అయిన తర్వాత ఈ ఆస్తులపై ఛార్జీని విడుదల చేస్తారు.
5. అర్హత సాధించడానికి పార్టీలు ధృవీకరించబడిన ఆధారాలను సమర్పించవలయును. అర్హత కలిగిన పార్టీలు దిగువ ఇచ్చిన సంప్రదింపు నం. నుండి ఆస్తి మరియు బిడ్ నిబంధనల యొక్క సంక్షిప్త వివరాలను పొందవచ్చు. ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోపు ఎలాంటి షరతులు లేకుండా, ఇవ్వాల్సిన ప్రాతిపదికన, స్థిరమైన ఆఫర్‌తో పాటుగా, రూ 10 కోట్ల నాన్ రీఫండబుల్ ధరావత్తు తో కూడిన EOI (ఆసక్తి వ్యక్తీకరణ) ఇవ్వవలయును.
6. సంప్రదింపు నం. 90103 84384.

గమనిక : 100 % నీటిలో కరిగే రసాయనిక ఎరువుల మిశ్రమం యొక్క నిల్వ మరియు అమ్మకం సంబంధిత ప్రకటన ఎఫ్ సి ఒ 1985 ఆర్డర్ - రిక్వైర్‌మెంట్ నెం. 2900 (ఇ) తేది 24 అక్టోబర్ 2015న దయచేసి చూడగలరు.
ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వశాఖచే జారీ చేయబడిన 24 అక్టోబర్ 2015 తేది ఆర్డర్ నం. 2900 (ఇ) మరియు దాని తరువాత చేయబడిన సవరణ ప్రకారం, గ్రీన్‌స్టార్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువుల యొక్క 20 గ్రేడ్‌లను నిల్వ మరియు విక్రయాలను ప్రారంభిస్తుందని సాధారణ ప్రజలకు తెలియజేయడానికి మేము సంతోషిస్తున్నాము.
ఉత్పత్తులు యొక్క వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

పోషకాలు	గ్రేడ్‌లు
ఎన్ పి కె	19:19:19
ఎన్ పి కె	00:40:44
ఎన్ పి కె	30:10:10
ఎన్ పి కె	13:40:13
ఎన్ పి కె	14:48:00
ఎన్ పి కె	12:11:18
ఎన్ పి కె	13:05:26
ఎన్ పి కె	16:08:24
ఎన్ పి కె	18:18:18
ఎన్ పి కె	20:20:20

పోషకాలు	గ్రేడ్‌లు
ఎన్ పి కె	15:15:30
ఎన్ పి కె + సిఎఒ	13:05:37:03
ఎన్ పి కె ఎస్	13:26:13:03
ఎన్ పి కె	00:60:20
ఎన్ పి కె + ఎమ్ జిఒ + ఎస్	08:24:24:04:06
ఎన్ పి కె + ఎమ్ జిఒ + ఎస్	12:36:06:03:04
ఎన్ పి కె	16:11:32
ఎన్ పి కె ఎస్	05:05:46:09
ఎన్ పి కె ఎస్	10:00:35:04
ఎన్ పి కెఎస్	09:31:16:02

GREENSTAR
గ్రీన్‌స్టార్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
స్పిక్ హౌస్, నెం. 88,మౌంట్ రోడ్,గిండి, చెన్నై- 600032

సంపాదకీయం

కర్కశ దాడి

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన బాట పట్టిన అంగన్‌వాడీ మహిళలపై ప్రభుత్వం దుర్మార్గంగా దమనకాండకు పాల్పడింది. గడచిన 41 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా సర్కారులో చలనం లేదు. కోటి సంతకాలు సేకరించి 'జగనన్నకు చెప్పుకుందాం' అంటూ సోమవారం చేపట్టిన కార్యక్రమంపై పోలీస్ పాశవిక నిర్బంధం ప్రభుత్వంలో గూడుకట్టుకున్న కర్కశత్వానికి నిలువుటద్దం. రాజధానికి పయనమైన వేలాది మంది అంగన్‌వాడీలను, వారి పోరాటానికి సంఘీభావం తెలుపుతున్న ప్రజాసంఘాల నేతలను, కార్యకర్తలను రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ పోలీసులు అడ్డగించి అరెస్టులు చేసి బలవంతంగా ఠాణాలకు తరలించారు. రాత్రంతా చలిలో వ్యాన్లలో తిప్పారు. పోలీసుల అడ్డంగింతలను దాటుకొని బెజవాడ చేరుకున్న వేలాది మందినీ ఆదివారం అర్ధరాత్రి నుంచే అరెస్టులు చేసి కదలనీకుండా చేశారు. అరెస్టుల పర్వం సోమవారం మధ్యాహ్నం వరకు కొనసాగింది. సమ్మెపై ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా విజయవాడ ధర్నా చౌక్‌లో బుధవారం నుంచి కొనసాగిస్తున్న అంగన్‌వాడీ సంఘాల నేతల నిరవధిక నిరాహార దీక్షా శిబిరంపై సోమవారం రాత్రి మూడు గంటలకు భారీ ఫోర్స్‌తో పోలీసులు దాడి చేసి టెంట్‌ను కూల్చేశారు. దీక్షలో ఉన్న వారిని బలవంతంగా ఎత్తేశారు. నిరాహార దీక్షలో ఉన్న ఒక నాయకురాలిని ఆస్పత్రికి కాకుండా కొన్ని గంటల పాటు వ్యాన్‌లో తిప్పడంతో సీరియస్ అయింది. ఈ ఉదంతంతో ప్రభుత్వం అంగన్‌వాడీలపై ఎంతగా శత్రుత్వం పెంచుకుందో అర్థమవుతుంది.

అంగన్‌వాడీలు చేసిన తప్పేంటి? జీతభత్యాల కోసం, పని భారం తగ్గించాలని, వేధింపులు ఆపాలని కోరుతున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను, చట్టాలను, కోర్టు తీర్పులను అమలు చేయమని వేడుకుంటున్నారు. దీనినిసైతం ప్రభుత్వం సహించలేకపోతోంది. తెలంగాణ కంటే వెయ్యి ఎక్కువ పెంచుతామని వాగ్దానం చేశారు కదా అని గుర్తు చేయడమే సర్కారుకు నేరంగా కనిపిస్తోంది. నాలుగున్నరేళ్లు దాటి మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, అన్ని హామీలూ అమలు చేశామని ప్రభుత్వం వల్లిస్తుండగా, తమ సంగతేంటని అంగన్‌వాడీలు ప్రశ్నించడం నేరమా? వారి ఆందోళనలు ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవి కాదు. ఫిబ్రవరి నుంచే దశలవారీగా జరుగుతున్నాయి. చట్టబద్ధంగా సమ్మె నోటీసిచ్చారు. సర్కారు స్పందించకపోవడంతో డిసెంబర్ 12 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లారు. ప్రజాస్వామ్యంలో తమ ఉద్యోగులు సమ్మె చేస్తే చర్చించి పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత. తన బాధ్యత నిర్వర్తించడంలో సర్కారు ఘోరంగా విఫలమైంది. చర్చలను తంతుగా మార్చి బెదిరింపులకు దిగింది. సమ్మెతో మూతబడ్డ అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టించింది. ఎస్మా వరకు వెళ్లింది. టెర్మినేషన్ ఆర్డర్స్, ఉద్యోగాల భర్తీకి సిద్ధం చేయడం ప్రభుత్వ నిరంకుశానికి పరాకాష్ట.

ప్రభుత్వ నిరంకుశ చర్యలకు అదరకుండా బెదరకుండా వీరోచితంగా పోరాడుతున్న అంగన్‌వాడీల తెగువ అభినందనీయమైనది. ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం. రోజు రోజుకూ ఉధృతమైన సమ్మె, సమ్మెకు వివిధ పార్టీల, ప్రజాసంఘాల, మేధావుల నుంచి, ముఖ్యంగా నిరుపేద మహిళల నుంచి పెరుగుతున్న విశాల మద్దతు సర్కారుకు కంటగింపైంది. ఎలాగైనా సరే సమ్మెను భగ్నం చేయాలన్న ప్రభుత్వ ఎత్తులు పారకపోవడంతో ఎంతటి నిర్బంధానికైనా వెనుకాడట్లేదు. చట్టాలను తుంగలో తొక్కి అంగన్‌వాడీ మహిళలపై మగ పోలీసుల విచక్షణా రహిత దాడులు, అరెస్టులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. అంగన్‌వాడీల చలోపై ప్రభుత్వ నిర్బంధానికి నిరసనగా వామపక్ష పార్టీల నేతలు నిరాహార దీక్షకు దిగారు. ప్రభుత్వం స్పందించకుంటే నిరవధిక నిరాహార దీక్షలుగా మారుస్తామని హెచ్చరించారు. ట్రేడ్ యూనియన్లు ఈ నెల 24న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయి. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టుదల విడనాడి అంగన్‌వాడీ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలి. అంగన్‌వాడీల పోరాటానికి ప్రజలందరూ బాసటగా నిలవాలి. ప్రభుత్వ నిర్బంధాన్ని ఎలుగెత్తి ఖండించాలి.

మహనీయుని మాట

మతతత్వాన్ని మట్టుపెట్టే పని ముస్లింలు, సిక్కులు, హిందువులు, క్రైస్తవులు తదితరులందరిదీ. భారతీయులందరిదీ. దీనికోసం వారంతా మతతత్వ దృక్పథాన్ని అధిగమించి నిజమైన జాతీయవాద మనస్తత్వాన్ని అలవరచుకోవాలి.

- సుభాష్ చంద్రబోస్

ఇప్పటికీ వర్తించే లెనిన్ దార్శనికత

సందర్భం

ఎం.ఎ. బేబి

కారల్ మార్క్స్ 30వ వర్థంతి సందర్భంగా 1913లో లెనిన్ ఒక వ్యాసం రాశాడు. బోల్షివిక్ పార్టీ నడిపే 'ప్రొస్వెనియే' (చైతన్యం) పత్రికలో ఆ వ్యాసం ప్రచురితమైంది. 'మార్క్సిజం మూడు మూలాలు, మూడు అంతర్భాగాలు' అన్న ఆ వ్యాసం చాలా ప్రసిద్ధమైంది. లెనిన్ సూత్రీకరణల్లో ఒక శాశ్వత సత్యంలా స్థిరపడిపోయింది. 'మార్క్సిజం సర్వశక్తివంతమైంది. ఎందుకంటే అది సత్యం గనక" అనే ఆయన ప్రసిద్ధ ఉల్లేఖన ఈ వ్యాసంలోనిదే. లెనిన్ శత వర్థంతి సందర్భంలో మనం ఆయన గురించి కూడా తప్పక చెప్పుకోవలసి వుంటుంది.

ఇంకా 30 ఏళ్లు కూడా నిండని లెనిన్ ప్రచురించిన ఒక సూత్రీకరణను మనం గుర్తు చేసుకోవాలి. "మేము మార్క్స్ సిద్ధాంతాన్ని అనేది సర్వసంపూర్ణమైన అనుల్లంఘనీయమైనదిగా పరిగణించం. అందుకు భిన్నంగా మేము దాన్ని ఒక శాస్త్రానికి పునాది రాయి వేసిందని మాత్రమే భావిస్తాం. సోషలిస్టులు జీవిత వేగంతో పోటీ పడాలంటే ఆ విజ్ఞానాన్ని అన్ని దిశల్లోనూ అభివృద్ధి చేయవలసిందే. మరీ ముఖ్యంగా రష్యన్ సోషలిస్టులు మార్క్స్ సిద్ధాంతాన్ని స్వతంత్రంగా విస్తృతపర్చడం అత్యంత అవసరం. ఎందుకంటే ఈ సిద్ధాంతం సాధారణ మార్గదర్శక సూత్రాలను మాత్రమే చెబుతుంది. ఆ సూత్రాలను ఇంగ్లాండులో అన్వయించే తీరు ఫ్రాన్స్‌కు భిన్నంగా వుంటుంది. ఫ్రాన్స్‌లో జర్మనీకి భిన్నంగా, జర్మనీలో రష్యాకు భిన్నంగా వాటిని అన్వయిం చాల్సి వుంటుంది. అందువల్ల మా పత్రికలో సైద్ధాంతిక సమస్యలపై వ్యాసాలకు సంతోషంగా చోటు కల్పిస్తాము. వివాదాస్పద అంశాలను నిర్మొహమాటంగా చర్చించ వలసిందిగా కామ్రేడ్లను ఆహ్వానిస్తున్నాము" (లెనిన్ రచనల కూర్పు, నాల్గవ సంపుటం, పేజీలు 211, 212).

పై ఉల్లేఖన లెనిన్ 1998-99 పార్టీ కార్యక్రమం లోనిది. 1913లో కారల్ మార్క్స్‌కు నివాళిగా రాసిన వ్యాసంలోని వాక్యాలు 1917 అక్టోబర్ విప్లవానికి కేవలం నాలుగేళ్ల ముందటివి. మొదట చూడగానే ఇవేవో వైరుధ్య భరితంగా కనిపించవచ్చు. మార్క్సిజం సత్యం గనకే సర్వశక్తివంతమైంది అని 1913 వ్యాసం నొక్కిచెబుతోంది. మార్క్స్ సిద్ధాంతంలో భాగంగా కారల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఏంగెల్స్‌లు రూపొందించిన ప్రతిదీ వేదవాక్యం లాంటిదనే భావనకు ఇది దారితీయొచ్చు.

మరోవైపున లెనిన్ ఆరవ సంపుటంలోంచి తీసుకున్న రెండవ ఉల్లేఖనం 'మార్క్స్ సిద్ధాంతం సర్వసంపూర్ణమైనదీ అనుల్లంఘనీయమైనదీ కాదు అంటున్నది. ఈ వాక్యాలను ఊరికే పైపైన చూస్తే కేవలం పదిహేనేళ్ల కాల వ్యవధిలోనే లెనిన్ పరస్పర విరుద్ధమైన వ్యాఖ్యానాలు చేశాడనిపించవచ్చు. లెనిన్ సైద్ధాంతికంగా అస్థిమితంగా వున్నాడని కూడా ఆరోపించవచ్చు.

ముందు నిలిచిన లెనిన్

అయితే గతితర్క సిద్ధాంతం, ఆచరణ బాగా తెలిసిన వారెవరైనా అలాంటి విమర్శతో ఏకీభవించరు. మార్క్స్ సూత్రీకరణలూ వాటికి అనుబంధంగా చెప్పినవి కూడా గతితార్కిక చారిత్రిక భౌతికవాదం పరిణామశీలతను, శాస్త్రీయ స్వభావాన్ని నొక్కి చెప్పేవే.

వాస్తవం ఏమంటే మార్క్స్ సిద్ధాంతం ఒక శాస్త్రానికి పునాదిరాయి మాత్రమే. సోషలిస్టులు, కమ్యూనిస్టులు ఆ పునాదిని అన్ని దిశల్లోనూ నిరంతరాయంగా అభివృద్ధిపరచాల్సి వుంటుంది. ఒక్కో దేశానికి అనుగుణంగా మార్క్స్ సిద్ధాంతాన్ని విశదపర్చుకోవడం రష్యన్ విప్లవానికి చాలా అవసరమని అదే విభాగంలో లెనిన్ గట్టిగా చెప్పాడు. ఆ విధంగా సైద్ధాంతిక అవగాహనకు పదును పెట్టుకోవడానికే మన పత్రికలో నిర్మొహమాటంగా చర్చలు జరగాలనీ, వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించాడు. ఈ విధమైన సైద్ధాంతిక సాహసం, విశ్వాసం వున్నందువల్లనే లెనిన్ ఆయన నాయకత్వంలోని బోల్షివిక్ పార్టీలు రష్యాలో సైన్యం సహకారంతో కార్మిక, కర్షక కలయికతో విప్లవానుకూల పరిస్థితులను సద్వినియోగపర్చుకోగలిగారు. ఆ విధంగానే అక్టోబరు విప్లవం జయప్రదం కాగలిగింది. లెనిన్ రాసిన ఏప్రిల్ థీసిస్ రూపుదిద్దుకుంటున్న విప్లవ పరిస్థితులను నిర్దిష్టంగా విశ్లేషించగల సమర్థతకు నిదర్శనం, ఆ విధంగానే ఆయన వింటర్ ప్యాలెస్ ముట్టడికి సరైన సమయంలో సరైన దిశానిర్దేశం చేయగలిగాడు.

రష్యాలో మార్క్సిజానికి పితృ సమానుడుగా పరిగణించబడే జార్జి ప్లెఖనోవ్ (1856-1918) పిడివాదాలపై కూడా ఈ క్రమంలో లెనిన్ ఎదుర్కొనవలసి వచ్చింది. ఫ్రెడరిక్ ఏంగెల్స్ శిష్యుడుగా పరిగణించబడే కారల్ కాట్స్కీ (1854-1938)తో కూడా అదే విధంగా తలపడవలసి వచ్చింది. అక్టోబరు విప్లవానికి, కార్మిక వర్గ నియంతృత్వానికి వ్యతిరేకంగా కాట్స్కీ చాలా తీవ్రమైన రివిజినిస్టు వాదనలను ఎదుర్కొనాల్సి వచ్చింది. 'శ్రామికవర్గ విప్లవం విద్రోహి కాట్స్కీ' అన్న తన ప్రసిద్ధ రచనలో లెనిన్ ఆయన వాదనలను తిప్పికొట్టాడు. లెనిన్ అనేక కీలకమైన సైద్ధాంతిక ఆచరణాత్మక రచనలు అందించాడు. అవేమంటే, కార్మిక వర్గ పార్టీ సవివర సూత్రీకరణలు వ్యవస్థాగత నిర్మాణం, కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలు, విప్లవ దశలు, సామ్రాజ్యవాద గొలుసులో అత్యంత బలహీనమైన లింకును తెగ్గొట్టడం, ఒక దేశంలో సోషలిజం సిద్ధాంతం అభివృద్ధి స్థిరీకరణ, అందులో భాగమైన నూతన ఆర్థిక సిద్ధాంతం, పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాదంగా పెరగడం, కొమింటర్న్ ద్వారా కమ్యూనిస్టుల అంతర్జాతీయ కృషి ప్రాధాన్యత, అతివాద సంస్కరణవాద పెడధోరణులపై పోరాటం, పార్టీ కార్యక్రమాన్ని ప్రజలను ఉత్తేజపర్చే నినాదాలుగా మలచి భూమి, శాంతి, ఆహారం వంటి పిలుపివ్వడం చూస్తాం. సోవియట్లకే సమస్త అధికారం అన్న పిలుపు ఆఖరుదైనా చాలా ముఖ్యమైందే.

లెనిన్ అనేక కీలకమైన సైద్ధాంతిక, ఆచరణాత్మక రచనలు అందించాడు. అవేమంటే, కార్మిక వర్గ పార్టీ సవివర సూత్రీకరణలు వ్యవస్థాగత నిర్మాణం, కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలు, విప్లవ దశలు, సామ్రాజ్యవాద గొలుసులో అత్యంత బలహీనమైన లింకును తెగ్గొట్టడం, ఒక దేశంలో సోషలిజం సిద్ధాంతం అభివృద్ధి స్థిరీకరణ, అందులో భాగమైన నూతన ఆర్థిక సిద్ధాంతం, పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాదంగా పెరగడం, కొమింటర్న్ ద్వారా కమ్యూనిస్టుల అంతర్జాతీయ కృషి ప్రాధాన్యత, అతివాద సంస్కరణవాద పెడధోరణులపై పోరాటం, పార్టీ కార్యక్రమాన్ని ప్రజలను ఉత్తేజపర్చే నినాదాలుగా మలచి భూమి, శాంతి, ఆహారం వంటి పిలుపివ్వడం చూస్తాం. సోవియట్లకే సమస్త అధికారం అన్న పిలుపు ఆఖరుదైనా చాలా ముఖ్యమైందే.

సిద్ధాంత పటిష్టతలో వెనకబాటు

అయితే లెనిన్ 54 ఏళ్లు కూడా నిండకుండానే కన్నుమూయడం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఒక పెద్ద విషాదం. ఆయన మరణానంతరం కూడా సోవియట్ యూనియన్‌లో చెప్పుకోదగిన విజయాలు సాధించబడ్డాయి. వ్యవసాయం, పరిశ్రమలు, ఆరోగ్యం, విద్య, విజ్ఞానశాస్త్రం, సాంకేతిక శాస్త్రం, మహిళా సమానత సాధికారత, సంస్కృతి, గృహ నిర్మాణం, దారిద్ర్యం, నిరక్షరాస్యతా నిర్మూలన తదితర రంగాల్లో సాధించిన ఘన విజయాలు బాగా తెలిసినవే. ఫాసిజాన్ని నాజీయిజాన్ని ఓడించడంలో సోవియట్ ఎర్రసైన్యం వీరోచిత పాత్ర ఒక మహా సంచలనాత్మక వాస్తవం. జాతీయ విముక్తి ఉద్యమాలకు నూతన స్వతంత్ర దేశాలకు సోవియట్ యూనియన్, సోషలిస్టు దేశాల కూటమి ఇచ్చిన తోడ్పాటును ప్రత్యేకంగా చెప్పుకోవాలి. యుగ ప్రాధాన్యతగల ఈ పరిణామాలకు పునాది వేసింది లెనినే. దోపిడీ వ్యవస్థల నుంచి దోపిడీ రహితమైన ప్రయోగాల వైపు సమానతా సమాజం, సోషలిజం ఆ తర్వాత దశల వైపు వెళ్లేందుకు బాట వేసింది అవే.

ఏమైనా లెనిన్ మరణించిన 67 ఏళ్ల తర్వాత సోవియట్ తూర్పు యూరప్ సోషలిస్టు ప్రయోగాలు విచ్ఛిన్నమైనాయి. లెనిన్ స్థాపించిన సోవియట్ కమ్యూనిస్టు పార్టీకి ఆ స్థితి ఎందుకు వచ్చిందనేది ఇక్కడ ప్రశ్న. 1992లో మద్రాసులో జరిగిన సిపిఐ(ం) 14వ మహాసభ ఇందుకు గల కారణాలను విశ్లేషించేందుకు ఒక ప్రయత్నం చేసింది. ఇప్పుడు మనం దాన్ని మరో రూపంలో చెప్పుకోవచ్చు. లెనిన్ చెప్పినట్టుగా చేయడంలో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ విఫలమైంది. మార్క్స్ సిద్ధాంతం పునాది వేసిన శాస్త్రం పునాదిపై అన్ని దిశల్లో అభివృద్ధి చేయలేకపోయింది.

'శాస్త్రీయ సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించడం' అనే లెనిన్ సృజనాత్మక వైఖరి ప్రత్యక్ష ప్రభావం ఈ నాటి ప్రపంచంలో కూడా మనం చూడొచ్చు. చైనా ఆర్థిక రంగంలోనూ, విపరీత దారిద్ర్యం నిర్మూలనలోనూ గణనీయమైన సాధారణ అభివృద్ధి సాధిస్తున్నది. మొత్తం సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవడంలో సానుకూల ఫలితాలు ఇంకా వున్నాయి. ఇవన్నీ లెనిన్ నూతన ఆర్థిక విధానం ప్రయోగాలను చైనాకు నిర్దిష్టంగా అన్వయించిన ఫలితాలే. వియత్నాం, క్యూబా వంటి దేశాల గురించి కూడా ఇదే చెప్పొచ్చు.

కేరళలో అనుభవాలు

కేరళలో 1957 కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మేము చేయడానికి ప్రయత్నిస్తున్నది కూడా కొంత పరిమితమైన అర్థంలో ఈ విధంగానే చూడవలసి వుంటుంది. ఎందుకంటే బూర్జువా భూస్వామ్య వ్యవస్థ వున్న దేశంలో కేరళ ఒక చిన్న రాష్ట్రం మాత్రమే. ఏమైనా భూ సంస్కరణలతో మొదలుపెట్టి ప్రజా పంపిణీ వ్యవస్థ, ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం, శ్రమ జీవులకు ఉపయోగకరంగా వుండేలా సంక్షేమ కార్యక్రమాలను సృజనాత్మకంగా అమలు పర్చడం, స్థానిక సంస్థల వరకూ అధికారాల వికేంద్రీకరణ, ప్రజా ప్రణాళికలు ఇవన్నీ లెనిన్ చూపిన మార్గంలో ఉత్తేజం పొంది చేపట్టిన చర్యలే. కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్రాన్ని విజ్ఞానాధారిత సమాజంగా ఆర్థిక వ్యవస్థగా పెంపొందించేందుకు ప్రపంచంలోని మధ్య తరహా ఆర్థిక వ్యవస్థల స్థాయికి చేర్చేందుకు ఉద్దేశించబడ్డాయి. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో దుర్భర దారిద్ర్యాన్ని పూర్తిగా తొలగించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఈ క్రమంలో చెప్పుకోదగిన మరో అంశం. దేశంలో నయా ఉదారవాద విధానాలు ప్రబలంగా అమలు జరుగుతున్న రీత్యా ఈ చర్యలు ఒక సమూలమైన మార్పునకు దారి తీస్తాయి.

మారిన ప్రపంచంలో మన కర్తవ్యం

అనేక కారణాల వల్ల నేటి ప్రపంచం పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు సాంకేతిక ఆధారిత గూఢచర్యం, కృత్రిమ మేధ (ఎ.ఐ) పరికరాలు పనిచేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రతి దేశంలోని కమ్యూనిస్టులు వస్తున్న మార్పులను లోతుగా విశ్లేషించవలసి వుంది. వివిధ తరగతుల ప్రజల జీవితాలపై, ప్రజాస్వామిక ఉద్యమాలపై, ఆ మార్పుల తీరుతెన్నులు ప్రభావం ఎలా వుంటున్నదీ పరిశీలించాలి. అప్పుడు మాత్రమే విప్లవోద్యమాన్ని ముందకు తీసుకుపోవడానికి సరైన వైఖరి రూపొందించుకోవడం సాధ్యమవుతుంది. తన సహచరుల సాయంతో లెనిన్ ఒక్క చేత్తో చేసిన ఆ పని ఇప్పుడు శ్రామికవర్గ పార్టీ, పార్టీలూ మొత్తంగా సమిష్టిగా చేపట్టవలసి వుంటుంది.

అభివృద్ధి చెందిన ఇతర యూరప్ పెట్టుబడిదారీ దేశాలన్నిటికంటే ముందుగా రష్యాలో విప్లవ వెల్లువ అవకాశాలను మార్క్స్, ఏంగెల్స్ దార్శనికతతో గ్రహించగలిగారనేది ఆసక్తికరమైన విషయం. ఆ దేశ విప్లవోద్యమం నుంచి కొంతమంది చాలా ప్రతిభావంతులైన కామ్రేడ్లు ముందుకు రావచ్చని కూడా వారు చెప్పగలిగారు.

1882లో వెలువడిన 'కమ్యూనిస్టు ప్రణాళిక' రష్యన్ ముద్రణకు మార్క్స్, ఏంగెల్సు ఉభయులూ ముందు మాట రాశారు (దాన్ని జార్జి ప్లెఖనోవ్ జెనీవాలో అనువదించాడు). రష్యన్ గ్రామసీమలలో ఉమ్మడి భూయాజమాన్య పద్ధతులు వున్న కారణంగా ఆ దేశం ఒకేసారి సోషలిస్టు సమాజంగా మారే అవకాశం గురించి వారు దాని చివరి పేరాగ్రాఫులో చర్చించారు. అయితే దీనికన్నా దశాబ్ది ముందే ఏంగెల్సు 1872లో జర్మన్ విప్లవకారుడు ఫిలిప్ బెకర్‌కు రాసిన లేఖలో ఈ అంశం ప్రస్తావించాడు. జర్మన్ భాషలో వెలువడిన 'పెట్టుబడి' మొదటి అనువాదం ఇంగ్లీషులో ఫ్రెంచిలో కన్నా ముందే రష్యన్ భాషలో వచ్చింది. ఆ గ్రంథం మొదటి సంపుటంలో రష్యన్ విప్లవావకాశాలపై చర్చ వుంటుంది. దానికి రష్యన్ ప్రజల్లో విస్తారమైన ఆదరణ లభించింది. అది చూసిన తర్వాతనే ఏంగెల్సు తన లేఖలో ఇలా రాశాడు: "మొత్తంగా రష్యన్లను తీసుకుంటే గతంలో యూరప్‌కు వచ్చిన కులీనులు రాజవంశీకులకూ ఇప్పుడు వస్తున్న వారికి మధ్య చాలా తేడా కనిపిస్తోంది. వీరంతా మామూలు ప్రజలు. వారి ప్రతిభను, నడతనూ బట్టి చూస్తే వారిలో కొందరు మన పార్టీలో వున్న అత్యుత్తమ శ్రేణికి చెందిన వారి కోవకు చెందుతారు. కష్ట సహిత, గుణవంతమైన సమర్థత, అదే సమయంలో సిద్ధాంతంపై పట్టు కనిపిస్తున్నాయి. ఇవి ప్రశంసనీయమైన లక్షణాలు."

మార్క్స్, ఏంగెల్సులు రష్యన్ విప్లవ భవిష్యత్తు గురించిన ఏ మేధాశకలాలుగా భావించారో అదే మహా ప్రతిభావంతుడైన లెనిన్ విప్లవ సిద్ధాంతం, ఆచరణగా రూపుదాల్చిందన్నమాట.

/ వ్యాసకర్త సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు /

★

ఓపిఎస్ అమలుతోనే పరిష్కారం

సమస్య

ఎస్.పి.మనోహర్ కుమార్

వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని అధికారంలోకి రాకముందు హామీ ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి గద్దెనెక్కి అయిదేళ్ళవుతున్నా నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయలేదు. పైగా వైసిపి ప్రభుత్వం జిపిఎస్ (గ్యారెంటీడ్ పెన్షన్ స్కీం) పేరుతో చట్టాన్ని తెచ్చింది. అయితే ఉద్యోగులు, ఉపాధ్యాయులలో మాత్రం ఓపిఎస్‌ను పునరుద్ధరించాలనే డిమాండ్ అలాగే ఉంది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఓపిఎస్, సిపిఎస్ ఇక ముగిసిన అధ్యాయాలని, మిగిలింది జిపిఎస్ మాత్రమేనని చెప్పేశారు. కింది స్థాయి ఉద్యోగులు, ఉపాధ్యాయులు జిపిఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదని, ఓపిఎస్ అమలు మాత్రమే సరైన పరిష్కారమని అనేక సందర్భాల్లో స్పష్టం చేస్తూనే ఉన్నారు. నేటికీ వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మొండిగా తన నిర్ణయంతో ముందుకు పోవడమే కాక, ఉద్యోగుల వ్యతిరేకతను నిర్బంధంతో అణచివేయాలని చూస్తోంది. ఇటువంటి వైఖరి సమస్యను పరిష్కరించదు సరికదా మరింత జటిలం చేస్తుంది.

ఈ నేపథ్యంలో చట్టంలో పేర్కొన్న అంశాలను, వాటి మధ్య ఉండే వైరుధ్యాలను పరిశీలించాలి. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నట్లు సిపిఎస్ స్థానంలో జిపిఎస్ తీసుకొచ్చామన్నది కూడా సరైనది కాదు. ఎందువల్లనంటే చట్టంలో పేర్కొన్నట్లు సిపిఎస్ ను అలాగే ఉంచి, దానికి జగన్ ప్రభుత్వం జిపిఎస్ (గ్యారెంటీడ్ పెన్షన్ స్కీం) పేరుతో ఒక చట్టాన్ని చేసింది. రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంత వ్యతిరేకిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటిని బేఖాతరు చేస్తూ ఈ చట్టాన్ని రూపొందించింది. ఈ చట్టం లోని సెక్షన్ 5(4) ప్రకారం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంలోని సిపిఎస్ కు చెల్లిస్తున్న ఉద్యోగుల వాటాలో ఏ మాత్రం మార్పు ఉండదని పేర్కొన్నారు. సెక్షన్ 6(2) ప్రకారం జిపిఎస్ లో పెన్షన్ అంటే సిపిఎస్ ద్వారా వచ్చే పెన్షన్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే టాప్ అని పేర్కొన్నారు. సిపిఎస్ ద్వారా వచ్చే పెన్షన్ సొమ్ము ఎంతో తేలిన తర్వాత దానికీ, ఉద్యోగి ఆఖరి జీతంలో 50 శాతానికి మధ్య ఉండే వ్యత్యాసాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ టాప్ అమౌంట్ ద్వారా భర్తీ చేస్తుంది. దీనినిబట్టి స్పష్టంగా తెలుస్తున్నది ఏమిటంటే సిపిఎస్ యథాతథంగా అలాగే కొనసాగితే, దానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం టాప్ అప్ ద్వారా అదనపు సొమ్ము చెల్లిస్తుంది! ఇదీ, మొత్తంగా జిపిఎస్ సారాంశం. ఇక్కడ ఒక విషయాన్ని తప్పకుండా గమనించాలి. రాష్ట్ర ప్రభుత్వం టాప్‌అప్ ద్వారా అదనంగా చెల్లించే గ్యారెంటీడ్ పెన్షన్లో పెన్షన్ భాగానికి కావలసిన నిధులు ఎక్కడి నుంచి వస్తాయనేది జిపిఎస్ చట్టంలో ఎక్కడా పేర్కొనలేదు. కానీ అంతర్భాగంగా ఉన్న ఫైనాన్షియల్ మెమొరాండంలో 2010 నాటికల్లా రూ.2500 కోట్ల భారం ప్రభుత్వంపై పడుతుందని మాత్రం పేర్కొన్నారు. ఈ లెక్కలు ఎంతవరకు సరైనవి, ఏ రకంగా ఈ అంచనాకు వచ్చారు? అనేది చెప్పగలిగే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం కూడా లేదు. ఇక్కడే పేర్కొన్న మరో అంశం ఏమిటంటే ఆర్థిక భారం మార్కెట్లో వస్తున్న మార్పులు, సిపిఎస్ లోని కార్పస్ ఫండ్ మీద వచ్చే ఆదాయం, ఉద్యోగుల జీతాల పెరుగుదల, ఉద్యోగుల రిటైర్మెంట్లు వంటి అనేక అంశాల మీద ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు.

అస్థిరమైన ఇన్ని అంశాల మీద ఆధారపడే ఆర్థిక భారాన్ని ముందే ఎలా అంచనా వేశారో పేర్కొనకపోవడం, ఆ నిధులను ఎలా సమకూరుస్తారో తెలపకపోవడం, ఈ చట్టంలో పెద్ద వైరుధ్యమే. జిపిఎస్ కు టాప్‌అప్ పెన్షన్ అమౌంట్ ఎలా, ఎంత అనేవి నిర్ణయించడానికి వేరే నిబంధనలు రూపొందిస్తామని పేర్కొన్నారు. ఉద్యోగి రిటైర్మెంట్ సమయంలో అప్పటి సిపిఎస్ నిధులను యాన్యుటీల నిమిత్తం ఎక్కడ, ఎలా పెట్టుబడి పెట్టాలో కూడా ప్రభుత్వం రూపొందించే నిబంధనలకు అనుగుణంగా

జిపిఎస్ చట్టంలోని అంశాలను పరిశీలిస్తే దీని పేరు మాత్రమే గ్యారెంటీడ్ పెన్షన్ స్కీం తప్ప ఇందులో ఉద్యోగులకు వచ్చే పెన్షన్‌కు మాత్రం ఎటువంటి గ్యారంటీ లేదన్నది అవగతమవుతుంది. పెన్షన్ ఎక్కడ నుంచి, ఎంత, ఎప్పుడు, ఎలా వస్తుందో కూడా తెలియని గందరగోళాన్ని ఈ జిపిఎస్ చట్టం సృష్టించింది

ఉండాలని సెక్షన్ 6(1)లో పేర్కొన్నారు. అసలు షేర్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడమే నష్టం అనుకుంటే, తాను చెప్పిన దగ్గరే పెట్టాలనడం ఇంకా అన్యాయం. అలాగే సెక్షన్ 6(4) ప్రకారం రిటైర్మెంట్ సందర్భంగా సిపిఎస్ ఫండ్ నుంచి ఏదైనా మొత్తాన్ని ఉద్యోగి ఉపసంహరించుకుంటే ఆ మేరకు గ్యారంటీ పెన్షన్ కూడా తగ్గుతుందని, దానికి తగ్గట్టుగా నిబంధనలు రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనర్థమేమిటంటే-అవకాశం ఉన్నా, ఉద్యోగి తనకు కావలసిన మొత్తాన్ని తీసుకోకూడదన్నమాట. సెక్షన్ 6(5) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడైనా టాప్‌అప్ మొత్తంగా కానీ, కొంత భాగం కానీ ఉపసంహరించుకునే అవకాశం ఉంటుందని కూడా పేర్కొన్నారు. ఇటువంటి ఎన్నో షరతులు, నిబంధనలతో కూడుకున్న ఇది ఏ రకంగానూ ఓపిఎస్ కు ప్రత్యామ్నాయం కాదు అనేది స్పష్టం. ఈ జిపిఎస్ వల్ల ఉద్యోగులకు ఏమీ ప్రయోజనం లేకపోవడం అన్నది ఒక అంశం కాగా, దీనికి కేంద్రం చట్టబద్ధత ఏమైనా ఉందా అన్నది రెండో అంశం.

రాష్ట్రంలో నేడు అమలులో ఉన్న సిపిఎస్ కేంద్ర ప్రభుత్వం 2004లో రూపొందించిన ఎన్‌పిఎస్ లో అంతర్భాగం. ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు ఒకటి 2004 నుంచి మన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ స్కీంలో చేరుతున్నట్లుగా పిఎస్ఆర్‌డిఏ చట్టం సెక్షన్ 2(4)కు అనుగుణంగా నిర్ణయించింది. దీని అర్థం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చేసిన చట్టానికి లోబడి ఇప్పుడు మన రాష్ట్రంలో సిపిఎస్ అమల్లో ఉంది. కానీ నేడు ఆ సిపిఎస్ ను అలాగే ఉంచుతూ జిపిఎస్ అమలు చేస్తానంటోంది రాష్ట్ర ప్రభుత్వం. దీనికి కేంద్రంతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా ఏర్పాటు చేసిందా అన్నది ప్రశ్న. జిపిఎస్ చట్టంలోని అంశాలను పరిశీలిస్తే దీని పేరు మాత్రమే గ్యారెంటీడ్ పెన్షన్ స్కీం తప్ప ఇందులో ఉద్యోగులకు వచ్చే పెన్షన్‌కు మాత్రం ఎటువంటి గ్యారంటీ లేదన్నది అవగతమవుతుంది. పెన్షన్ ఎక్కడ నుంచి, ఎంత, ఎప్పుడు, ఎలా వస్తుందో కూడా తెలియని గందరగోళాన్ని ఈ జిపిఎస్ చట్టం సృష్టించింది. పైగా సిపిఎస్ ను పూర్తిగా రద్దు చేసి, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పంజాబ్ వంటి కొన్ని రాష్ట్రాలు రూపొందించిన ఓపిఎస్ పునరుద్ధరణ లాగా కాకుండా, ఆ సిపిఎస్ ను అలాగే ఉంచుతూ దానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే వాటాగా ఉంది. అలాంటపుడు ఇది గ్యారంటీ పెన్షన్ స్కీం అవుతుందో, గారడీ పెన్షన్ స్కీం అవుతుందో మనకు తేలికగానే అర్థం అవుతుంది. ఉద్యోగుల పొదుపు సొమ్ము అయిన పి.ఎఫ్ సొమ్మును వారికి కూడా తెలియకుండా ఉపయోగించుకొని, చట్టబద్ధంగా, హక్కుగా రావలసిన ఐదేళ్ళ కరువు భత్యాన్ని ఎగ్గొట్టి పిఆర్‌సి పెంపుగా చూపిన ప్రభుత్వం ఈ టాప్ అప్ పెన్షన్ ను మాత్రం సక్రమంగా ఇస్తుందని నమ్మేదెలా? రాష్ట్ర ప్రభుత్వం, తాను ఇచ్చిన హామీని అమలు చేయలేక పోవడం అనే తప్పిదాన్ని కప్పిపుచ్చుకోవడానికి జిపిఎస్ అనే పేరుతో అసలు సమస్యను మసిపూసి మారేడుకాయ చేస్తోంది. గత అయిదేళ్లలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థికంగా ఎంత నష్టపోయారో, సమాజంలో ప్రభుత్వం వల్ల ఎంత పలుచన అయిపోయారో ఒకసారి పరిశీలిస్తే, ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల, వారి సమస్యల పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో సులభంగానే అర్థం అవుతుంది. అందుకే రాష్ట్రం గత ఆరు నెలలుగా ఉద్యమాల ఆంధ్రప్రదేశ్‌గా మారిపోయింది.

రాబోయే ఎన్నికలలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఎవరైతే పూర్తి స్థాయి హామీ ఇస్తారో వారికి మాత్రమే ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ మద్దతు ఉంటుందని, ఉత్తుత్తి హామీలు కాకుండా అమలు చేసే చిత్తశుద్ధి ఉన్న వారివైపు ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. పాత పెన్షన్ సాధనే ఉద్యోగ ఉపాధ్యాయుల ఎజెండాగా ఉండాలని, ఈ ఎన్నికల నేపథ్యంలో పాత పెన్షన్ అమలు అనేది ఒక రాజకీయ ఎజెండాగా ఉండేట్లు పోరాటాన్ని విస్తృతం చేయాలి. పాత పెన్షన్ సాధించుకోవాలి.

/ వ్యాసకర్త యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,
సెల్: 94907 62412 /

చైనాలో కొండచరియలు విరిగిపడి 47మంది గల్లంతు

బీజింగ్ : వాయవ్య చైనాలో పర్వత ప్రాంతమైన యునాన్ ప్రావిన్స్‌లో సోమవారం కొండచరియ విరిగిపడడంతో ఇద్దరు మరణించగా, మరో 47మంది ఆచూకీ గల్లంతైందని అధికారులు తెలిపారు. స్థానిక కాలమానం ప్రకారం, సోమవారం తెల్లవారు జామున 5.51 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని ప్రభుత్వ వార్తా సంస్థ జిన్హువా తెలిపింది. కొండచరియలు విరిగి ప్రాంతం నుంచి 500మందికి పైగా ప్రజలను ఖాళీ చేయించారు. తక్షణమే అత్యవసర సహాయక బృందాలను రంగంలోకి దింపారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని వెలికి తీసేందుకు చర్యలు చేపట్టారు. గల్లంతైన వారి కోసం గాలింపు మొదలైందని అధికారులు తెలిపారు. 33 అగ్నిమాపక యంత్రాలు, పది లోడింగ్ యంత్రాలతో 200మందికి పైగా సిబ్బంది ఈ గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు. గల్లంతైన వారి ఆచూకీ కోసం అన్ని రకాల చర్యలు చేపట్టాల్సిందిగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆదేశించారు.

మార్క్స్ హౌస్‌లో లెనిన్ శత వర్ధంతి

లండన్: రష్యన్ విప్లవ సారధి లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆదివారం నాడిక్కడి క్లర్కెన్ వెల్ గ్రీన్‌లోని మార్క్స్ హౌస్‌కు సందర్శకుల తాకిడి పెరిగింది. లండన్‌తోను, అలాగే మార్క్స్ హౌస్‌తోను సోవియట్ రాజ్య స్థాపకునికి ఉన్న అనుబంధంపై మార్క్స్ మెమోరియల్ లైబ్రరీ ఒక సదస్సు నిర్వహించింది. లెనిన్ ప్రవాసంలో ఉండగా 1902-1903 మధ్య బోల్షివిక్ వార్తా పత్రిక 'ఇస్క్రా' (నిప్పు కణిక)ను ఇక్కడి నుంచే నడిపారు. లైబ్రరీ డైరక్టర్ మిరియన్ జాంప్ చారిత్రిక భవనంలోని లెనిన్ గదిని సందర్శించాల్సిందిగా అతిధులను ఆహ్వానించారు. చరిత్రకారుడు, బ్రిటిష్ లైబ్రరీలో రష్యన్ మాజీ క్యురేటర్ అయిన రాబర్ట్ హాండర్సన్ లెనిన్ సిద్ధాంతం ప్రాసంగికత గురించి వివరించారు. ఈ సదస్సులో లెనిన్ 'రాజ్యం- విప్లవం' గురించి డాక్టర్‌జోనాథన్ వైట్ చర్చించారు. లెనిన్ రాసిన ఏం చేయాలి? పుస్తకంపై ప్రముఖ రచయిత, లెఫ్ట్ వర్డ్ బుక్ హౌస్ ఎడిటర్ విజయప్రసాద్ చర్చించారు. మార్నింగ్ స్టార్ పీపుల్స్ డైలీ వారాంతపు ప్రత్యేక సంచికను అతిధులకు పంచి పెట్టారు.

ఇన్నేళ్లూ ఏం చేశావు?

- ఎన్నికల వేళ గుర్తొచ్చామా?
- కర్ణాటకలో బిజెపి ఎంపిని అడ్డుకున్న దళితులు

బెంగళూరు : కర్ణాటకలోని మైసూరు ఎంపి ప్రతాప్ సింహకు చేదు అనుభవం ఎదురైంది. తమ గ్రామానికి రావద్దంటూ మైసూరు జిల్లా గుజ్జెగౌడనపురా గ్రామ దళితులు సోమవారం ఆయన్ని అడ్డుకున్నారు. అయోధ్యలో జరిగిన బాల రాముడి ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని గ్రామస్థులు ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గ్రామంలో ఓ దేవాలయ నిర్మాణం కోసం భూమిపూజను నిర్వహించారు. దీనికి హాజరయ్యేందుకు ఎంపీ రాగా వారు ఆయన్ని నిలువరించారు. అయోధ్య రామ మందిరంలో ఏర్పాటు చేసిన రామ్ లల్లా విగ్రహానికి అవసరమైన శిలను గ్రామానికి చెందిన దళితుడైన రామదాసు తన భూమి నుంచి విరాళంగా అందజేశారు. దేవాలయ నిర్మాణానికి కావాల్సిన భూమిని కూడా ఆయనే ఉచితంగా ఇచ్చారు.

మెడ చుట్టూ కాషాయ కండువా వేసుకున్న ప్రతాప్ సింహ దళితులలో వాగ్వివాదానికి దిగిన దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయ్యాయి. నిరసన తెలుపుతున్న ఓ వ్యక్తిపై పోలీసులు జులుం ప్రదర్శించారు. అతని మెడపై చేతులు వేసి దౌర్జన్యం చేశారు. 'మీరు గత పది సంవత్సరాలుగా ఈ ఊరికి రాలేదు. ఇప్పుడు రాజకీయ కారణాలతో వచ్చారు. అసలు మీరు ఎప్పుడూ మేము చెప్పేది విన్పించుకోలేదు. మీరు ఇక్కడికి రావడం మాకు ఇష్టం లేదు' అని తాలూకా పంచాయతీ మాజీ సభ్యుడు సురేష్ నిలదీశారు. సింహకు రక్షణగా వచ్చిన పోలీసులు అతన్ని పక్కకు లాగి ఎంపీని వాహనంలో తరలించారు. ఆ సమయంలో స్థానిక జనతాదళ్ (సెక్యులర్) ఎమ్మెల్యే జీటీ దేవెగౌడ కూడా అక్కడే ఉన్నారు. కాగా రామదాసు బంధువైన స్వామి హరోహల్లి విలేకరులతో మాట్లాడుతూ 'గత సంవత్సరం ప్రతాప్ సింహ మా దళితుల పైన, నాయకుల పైన అవాకులు చవాకులు పేలారు. ఆయన ఆదేశాలతో కొందరు గ్రామస్థులను అరెస్ట్ కూడా చేశారు. ఆయన మా గ్రామం గురించి ఎప్పుడూ పట్టించుకోలేదు. మా సమస్యలు అడగలేదు. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు దగ్గరకు వచ్చాయి. అందుకే వచ్చారు' అని అన్నారు. గ్రామస్థుల నుండి తీవ్రమైన ప్రతిఘటన ఎదురు కావడంతో కొద్ది నిమిషాల వ్యవధిలోనే ప్రతాప్ సింహ అక్కడి నుంచి వెళ్లిపోయారు. దళితులకు నచ్చచెప్పేందుకు స్థానిక ఎమ్మెల్యే, ఇతర నేతలు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. సింహ గతంలో ఇద్దరు వ్యక్తులకు పార్లమెంట్ విజిటింగ్ పాసులు ఇవ్వడం, వారు ఆ పాసులతో చట్టసభలో ప్రవేశించి గలాభా సృష్టించడం తెలిసిందే. అయినప్పటికీ లోక్‌సభ స్పీకర్ ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఐసిసి టి20 సారథిగా సూర్యకుమార్

2023 ఏడాదికి అత్యుత్తమ ఆటగాళ్లు వీరే..

దుబాయ్: టి20ల్లో గతేడాది అత్యుత్తమ ప్రదర్శన ఆటగాళ్లతో కూడిన జట్టును అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) ప్రకటించింది. టాప్ ర్యాంకర్ సూర్యకుమార్ యాదవ్‌ను ఆ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక చేసింది. అలాగే యువ సంచలనం యశస్వి జైస్వాల్, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్ జట్టులో చోటు దక్కించుకున్నారు. గతేడాది సూర్యకుమార్ యాదవ్ 18మ్యాచుల్లో 733 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ 15మ్యాచుల్లో 430 పరుగులు చేశాడు. **జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, ఫిల్ సాల్ట్, నికోలస్ పూరన్, మార్క్ చాప్‌మన్, సికిందర్ రజా, రామ్‌జని, మార్క్ ఐదెర్, బిష్ణోయ్, రిచర్డ్ ఎన్‌గరవ, అర్షదీప్.**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

సత్యనారాయణపురం బ్రాంచి : డి.నెం. 23-11-58ఎ, నాగేశ్వరరావు పంతులు రోడ్డు, విజయవాడ - 520011

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, సత్యనారాయణపురం బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (2)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీతలు : శ్రీ బెల్లంకొండ రమేష్‌బాబు** మరియు **శ్రీమతి బెల్లంకొండ జ్యోతిశ్రీ** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 35,44,361/- (అక్షరాలా ముప్పై ఐదు లక్షల నలభై నాలుగు వేల మూడు వందల అరవై ఒక్క రూపాయి మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 24-10-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం **తేది. 18-01-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 35,44,361/- (అక్షరాలా ముప్పై ఐదు లక్షల నలభై నాలుగు వేల మూడు వందల అరవై ఒక్క రూపాయి మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగి యుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ప్రాథమిక హామీ : శ్రీ బెల్లంకొండ రమేష్‌బాబు మరియు **శ్రీమతి బెల్లంకొండ జ్యోతిశ్రీ** (ఆస్తికి యజమానులు) గారి పేరిట కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, యనమలకుదురు పంచాయితీ, యనమలకుదురు నుండి పెదపులిపాక వెళ్ళు రోడ్డు, డోర్ నెం. 12-197/1 వద్ద ప్లాట్ నెం. 1కి చెందిన 113.96 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమీ అందలి బిల్డింగ్ - నివాస భూమి మరియు బిల్డింగ్, గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్. **హద్దులు : తూర్పు :** 21 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** రామిశెట్టి నీలిమ గారి ఆస్తి, **దక్షిణం :** యనమలకుదురు నుండి పెదపులిపాక వెళ్ళు రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం. 2

తేది : 18-01-2024
స్థలం : విజయవాడ

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఐర్లాండ్, బ్రిటన్‌ల్లో ఇషా తుపాను బీభత్సం

అంథకారంలో లక్షలాదిమంది • వందలాది రైళ్లు రద్దు

లండన్ : బ్రిటన్, ఐర్లాండ్‌లను శీతాకాలపు తుపానులు ముంచెత్తుతున్నాయి. తాజాగా సోమవారం సంభవించిన ఇషా తుపాను రెండు దేశాల్లో బీభత్సాన్ని సృష్టించింది. తుపాను ధాటికి వందలాది రైళ్లు రద్దయ్యాయి. అనేక విమానాలను రద్దు చేయడమో, దారి మళ్లించడమో చేశారు. వేలాదిమంది ప్రజలు విద్యుత్ లేక అంథకారంలో చిక్కుకున్నారు. ఐర్లాండ్‌లో దాదాపు 2,30,000 ఇళ్ళకు, వాణిజ్య సంస్థలకు విద్యుత్ లేకుండా పోయింది. పొరుగునున్న మరో దీవిలో 40వేల మంది చీకటిలో చిక్కుకున్నారు. గంటకు దాదాపు 160కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయి. కుండపోతగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇషా తుపానుకు ముందుగానే అసాధారణమైన గాలులు వీస్తాయని బ్రిటన్ వాతావరణ శాఖ హెచ్చరించింది. గత రాత్రి పరిస్థితి భయంకరంగా తయారైందని, ఈశాన్య ఇంగ్లండ్‌లో బ్రిజ్‌లీ వుడ్ రాడార్ స్టేషన్ వద్ద గాలుల తీవ్రత గంటకు 160కిలోమీటర్లుగా నమోదైందని అధికారులు చెప్పారు. సెప్టెంబరు నుండి వరుసగా ఐర్లాండ్, బ్రిటన్‌ల్లో తుపానులు విరుచుకుపడుతున్నాయి. ఈ తుపానుల ధాటికి మహా వృక్షాలు సైతం నేలకూలుతున్నాయి. వరదలు ముంచెత్తుతున్నాయి. విద్యుత్ వైర్లు తెగిపడడంతో ప్రజలు అంథకారంలో మగ్గాల్సి వస్తోంది. చెట్లు కూలడం, వరదల తాకిడికి స్కాట్లాండ్, ఉత్తర ఇంగ్లండ్‌ల్లో ప్రధాన రహదారులన్నీ దెబ్బతిన్నాయి. దాంతో రాకపోకలు స్తంభించాయి.

స్వాధీనతా ప్రకటన

ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిష్టర్డు ఆఫీస్: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలినా, ముంబయి-400098.

ఏదైతే, సెక్యూర్డు క్రెడిటర్ల యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ (రూల్ 3)తో చదువగల సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయబడినది.

ఆ తరువాత, సెక్యూర్డు క్రెడిటర్స్, SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద కమీదట EARC గా పేర్కొనబడును వివిధ ట్రస్టీల యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో స్వంతగా/ వ్యవహరిస్తున్న **ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్** వారికి ఫైనాన్షియల్ అసెట్స్‌ను కేటాయించింది. సెక్యూర్డు క్రెడిటర్ యొక్క షూస్‌లోకి EARC ప్రవేశించింది మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్స్, గ్యారంటీలు, తాకట్టు క్రిందగల వాటితోపాటుగా ఫైనాన్షియల్ అసెట్స్‌కు సంబంధించి సెక్యూర్డు క్రెడిటర్ యొక్క అన్ని హక్కులు, టైటిల్ మరియు ఇంట్రెస్ట్స్‌ను రుణగ్రహీత సంబంధించి EARC వారికి ఇవ్వబడినవి మరియు సెక్యూర్డ్ క్రెడిటర్‌గా దీని అన్ని హక్కులను EARC వినియోగిస్తుంది.

రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు, **ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ప్రతి ఆస్తికి ఎదురుగా పేర్కొన్న తేదిన దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు.

క్ర. సం.	రుణ ఖాతా నెంబరు/ రుణగ్రహీత & సహ-రుణగ్రహీత	ట్రస్టు వివరాలు	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది	లాంఛనప్రాయ/ భౌతిక స్వాధీనతా
1.	LVIJ0HL0000071724 1) శ్రీమతి మన్నె నాగమణి ("రుణగ్రహీత") 2) శ్రీ మన్నె లక్ష్మణ్ ("సహ-రుణగ్రహీత")	ఇఏఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 459 అండ్ ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్	27.01.2023 and Rs.32,87,065.65	19.01.2024	లాంఛనప్రాయ స్వాధీనతా
	ఆసి వివరణ: ఐటం నెం.1: గుంటూరు జిల్లా-తెనాలి రిజిస్ట్రేషన్‌జిల్లా, తెనాలి ఉప-జిల్లా, తెనాలి మున్సిపల్ ఏరియా, తెనాలి గ్రామ డోర్ నెం.501-1, ఆస్తి ప్లాట్ నెం.10, 11, 12, సరిహద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.9లోని బ్యాలెన్స్ సైట్, ప్లాట్ నెం.7లోని బ్యాలెన్స్ సైట్ 183.6అ.లు, **దక్షిణం:** వేమూరి శేషాగిరి రావుకు చెందిన ఆస్తి-230.0అ.లు, **పడమర:** ప్లాట్ నెం.13లోని సైడ్-183.6అ.లు, **ఉత్తరం:** 40అ.వెడల్పు రోడ్డు-230.0అ.లు, పై సరిహద్దులోపు డోర్ నెం.27-4-4 దగ్గరలోని సైట్ యొక్క 45.43చ.గ.లు లేదా 37.99చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగంలో 4689.44చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి. **ఐటం నెం.2:** శ్రీనివాసం హిల్స్ బ్లాక్-1, నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.507. సరిహద్దులు: **తూర్పు:** మెట్లు & ఒపెన్ టు స్కై, **దక్షిణం:** టోట్‌లాట్, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఉమ్మడి కారిడార్. పై సరిహద్దులలోపు 100చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు ఉమ్మడి ఏరియాతో 1065చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఫ్లాట్.				
2.	LVIJSTT0000061624 and LVIJSTH0000056228 1) శ్రీ.రాచబత్తుని కిషోర్ ("రుణగ్రహీత") 2) శ్రీ.రాచబత్తుని బాబురావు("సహ-రుణగ్రహీత") 3) శ్రీమతి రాచబత్తుని కోటేశ్వరి ("సహ-రుణగ్రహీత")	ఇఏఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 451 అండ్ ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్	23.01.2023 and Rs. 17,56,580.42	19.01.2024	లాంఛనప్రాయ స్వాధీనతా
	ఆసి వివరణ: గుంటూరు జిల్లా, తెనాలి సబ్ రిజిస్ట్రార్, తెనాలి మున్సిపల్ ఏరియా, తెనాలి యొక్క డోర్ నెం.129/3లోగల పాత డోర్ నెం.31-4-46/1, న్యూ డోర్ నెం.31-9-47 వద్దగల ఆస్తి, దానిలో 1080చ.అ.ల జి+2 ఆర్.సి.సి.బిల్డింగ్‌తోసహా ఆస్తి యొక్క 44.25చ.గ.లు లేదా 36.99చ.మీ.ల విస్తీర్ణం. **సరిహద్దులు: ఆస్తి యొక్క సరిహద్దులు: ఉత్తరం:** మున్సిపల్ బజార్, **దక్షిణం:** రాచబత్తుని వీరయ్య ఆస్తి, **తూర్పు:** రాచబత్తుని చిన వీరయ్య ఆస్తి, **పడమర:** మున్సిపల్ బజార్.				
3.	NHTEN00001247990 1) శ్రీ.సురేష్ జెపి ("రుణగ్రహీత") 2) శ్రీమతి అరుణ జెర్రిపోతుల ("సహ-రుణగ్రహీత")	ఇఏఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 448 అండ్ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్	27.01.2023 and Rs. 52,09,052.10	19.01.2024	లాంఛనప్రాయ స్వాధీనతా
	ఆసి వివరణ: గుంటూరు జిల్లా, తెనాలి టౌన్ & మున్సిపాలిటి, బ్లాక్ నెం.9, వార్డు నెం.1, టి.ఎస్.నెం.238/1 లోని ఎక 31.57 సెంట్ల విస్తీర్ణపు పూర్తి స్థలంలో ప్లాట్ నెం.18లోని స్థలం యొక్క 338.88చ.గ.ల విస్తీర్ణపు స్థలానికిగాను 63చ.గ.లు లేదా 52.67మీ.ల విస్తీర్ణపు పేర్కొనబడి, విడదీయలేని & ఇన్‌విజిబుల్ విస్తీర్ణపు స్థలం మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు:** కోగంటి ఈశ్వరరావు & ఇతరుల ఆస్తి, ఈ సైడ్ 50.0అ.లు, **దక్షిణం:** కెనాల్ (పంట కాలువ), ఈ సైడ్ 61.0అ.లు, **పడమర:** 21.0అ.ల వెడల్పు రోడ్డు, ఈ సైడ్ 50.0అ.లు. "శ్రీ రామక్రిష్ణ రెసిడెన్సీ"లో నిర్మిస్తున్న అన్ని ఈస్‌మెంట్ హక్కులతో ఆర్‌సిసి నిర్మాణంలో 188చ.అ.ల ఉమ్మడి ఏరియా మరియు 100చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు 912చ.అ.ల ప్లింత్ ఏరియా విస్తీర్ణంతో ఇంటి నెం.13-17-6, మొదటి అంతస్తులోని నివాసిత అసంపూర్తి ఫ్లాట్ నెం.101 మొత్తం భాగం, పై నిర్మించబడిన: **తూర్పు:** స్వంత బాల్కనీ మరియు ఒపెన్ టు స్కై, **దక్షిణం:** స్వంత బాల్కనీ మరియు ఒపెన్ టు స్కై, **పడమర:** కొంత విస్తీర్ణపు మెట్లు & కొంత విస్తీర్ణపు ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** స్వంత బాల్కనీ మరియు ఒపెన్ టు స్కై				

సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాలను అనుసరించి రుణగ్రహీత యొక్క శ్రద్ధను కోరుతున్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్**కు దిగువ పేర్కొన్న మొత్తాలు మరియు దానిపై వడ్డీతోసహా చెల్లించుటకు లోబడి ఉంటుంది.

ప్రదేశం: తెనాలి
తేది: 23-01-2024

సం/- అధీకృత అధికారి
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

Edelweiss Asset Reconstruction

మహిళా రిజర్వేషన్ అమలుపై

2 వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయండి

- కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మహిళా రిజర్వేషన్ చట్టం (నారీ శక్తి వందన్ చట్టం-2023)ను తక్షణమే అమలు చేయాలని, తద్వారా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మూడింట ఒక వంతు సీట్లు రిజర్వు అయ్యేలా దాఖలైన పిటిషన్‌పై రెండు వారాల్లోగా స్పందించాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. కాంగ్రెస్ నేత జయ ఠాకూర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్డు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. సమగ్ర సమాధానాన్ని దాఖలు చేయడానికి ప్రభుత్వానికి కొంత సమయం కావాలని ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది కను అగర్వాల్ కోరడంతో, ధర్మాసనం కేంద్రానికి సమయం ఇచ్చింది. పిటిషనరు జయ ఠాకూర్ తరపున సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ వాదనలు వినిపిస్తూ.. సార్వత్రిక ఎన్నికలకు ముందు చట్టాన్ని అమలు చేసేలా కోర్టు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ దశలో ఆదేశాలు ఇవ్వలేమని, కేంద్రం సమాధానం కోసం వేచి చూడాలని జస్టిస్ ఖన్నా అన్నారు. సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఈ అంశంపై పిటిషన్ దాఖలు చేయాలనుకుంటున్నట్లు అనడంతో, ఆయన అభ్యర్థనను ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ మాత్రమే ధర్మాసనానికి కేటాయించగలరని అన్నారు. మూడు వారాల తరువాత తదుపరి విచారణను వాయిదా వేశారు. కేంద్రం తరపున న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో జనవరి 16న అత్యున్నత న్యాయస్థానం పిటిషన్‌పై విచారణను జనవరి 22కు వాయిదా వేసింది. జనాభా లెక్కల తరువాత అమలులోకి వస్తుందని చెబుతున్న మహిళా రిజర్వేషన్ చట్టంలోని కొంత భాగాన్ని కోర్టు కొట్టివేయడం 'చాలా కష్టం' అని 2023 నవంబరు 3న సుప్రీంకోర్టు పేర్కొంది. 2023 సెప్టెంబరు 21న లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మూడింట ఒక వంతు సీట్లను మహిళలకు రిజర్వ్ చేసే బిల్లుకు పార్లమెంటరీ ఆమోదం లభించింది. లోక్‌సభ దాదాపు ఏకాభిప్రాయంతో రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించగా, రాజ్యసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

గణతంత్ర వేడుకల్లో తెలంగాణ శకటం

- ప్రజాస్వామ్య పరిరక్షణ.. ఉద్యమ స్ఫూర్తే ఇతివృత్తంగా ప్రదర్శనకు సిద్ధం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు 'స్వీయ పాలన, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమ స్ఫూర్తి' ఇతివృత్తంతో తెలంగాణ శకటం సిద్ధం అయింది. 75వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో జనవరి 26న కర్తవ్య పథ్‌లో వికసిత్ భారత్ థీమ్‌లో భాగంగా తెలంగాణ శకటాన్ని ప్రదర్శించనున్నారు. నిరంకుశ విధానాలు, రాజరిక, ఫ్యూడల్ వ్యవస్థలకు వ్యతిరేకంగా తెలంగాణలో జరిగిన ఎన్నో ప్రజా ఉద్యమాలను గుర్తు చేస్తూ రూపొందించిన శకటం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నది.

దాదాపు మూడేళ్ల అనంతరం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో గణతంత్ర వేడుకల్లో తెలంగాణ శకటం ప్రదర్శనకు చోటు దక్కింది. 2015, 2020 సంవత్సరాల అనంతరం ఈ సంవత్సరమే తెలంగాణ శకటానికి అవకాశం దక్కింది. ఈ సంవత్సరంతో పాటు వచ్చే మరో రెండేండ్ల పాటు కూడా తెలంగాణా శకటం ప్రదర్శనకు అనుమతి లభించింది. నిరంకుశ విధానాలు, రాజరిక, ఫ్యూడల్ వ్యవస్థలకు వ్యతిరేకంగా తెలంగాణలో ఎన్నో ప్రజా ఉద్యమాలు వచ్చాయి. దీనిలో భాగంగా కొమరం భీం, రాంజీ గోండు, చాకలి ఐలమ్మ తదితర పోరాట యోధులు ఎందరో నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్వయం పాలన, ప్రజాస్వామ్య పరిరక్షణకై తమ తమ పంథాలో పోరాటాన్ని చేశారు. ఈ స్వీయ పాలన, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రపంచానికి తెలియచేసే విధంగా రిపబ్లిక్ దినోత్సవ వేడుకలో ప్రదర్శనకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాతో శకటాన్ని రూపొందించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తోడ్పాటుతో అతి స్వల్ప సమయంలో ఈ శకటం ఏర్పాటైంది. కొమురంభీం, రాంజీ గోండ్, చిట్యాల ఐలమ్మల వీరోచితమైన పోరాటాలు ఈ స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని, అట్టడుగు వర్గాల్లో ప్రజాస్వామ్య విలువలను కొనసాగించేలా తెలంగాణా ప్రభుత్వ నిబద్ధతకు ఈ శకటం ప్రత్యేకంగా నిలవనున్నది.

తొలి టెస్ట్‌కు సర్వం సిద్ధం

- ఇంగ్లండ్ ఆటగాళ్ల రాక
- ఇప్పటికే ప్రాక్టీస్‌లో నిమగ్నమైన టీమిండియా
- కోహ్లి దూరం

హైదరాబాద్: ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు భారత్ సిద్ధమౌతోంది. ఇప్పటికే హైదరాబాద్ చేరిన టీమిండియా ఆటగాళ్లు ప్రాక్టీస్‌లో నిమగ్నం కాగా.. సోమవారం ఇంగ్లండ్ ఆటగాళ్లు ఉప్పల్‌కు చేరుకున్నారు. జనవరి 25నుంచి స్వదేశంలో ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో తలపడనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ (2023-25)లో భారత్‌కిది కీలక సిరీస్. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో భారత్, ఇంగ్లాండ్‌ల మధ్య తొలి టెస్టు మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే దాదాపు ఇరుజట్ల ఆటగాళ్లు హైదరాబాద్ చేరుకుని ప్రాక్టీస్ సెషన్స్‌లో పాల్గొంటున్నారు. పిచ్ స్పిన్‌కు అనుకూలించని పక్షంలో బౌలర్లను తెలివిగా రొటేట్ చేసుకోవాలని మాజీ క్రికెటర్లు కెప్టెన్ రోహిత్ శర్మకు సూచన చేశారు. ఈ పిచ్‌పై కెప్టెన్ బౌలర్లను తెలివిగా ఉపయోగించుకోవాలి. సాధారణంగా ఉప్పల్ పిచ్‌పై తగినంత టర్న్ లభించదు. కాబట్టి వికెట్ల సాధనకు బౌలర్లు చెమటోడ్చాల్సి రావొచ్చు. గత పర్యటనలో ఇంగ్లండ్‌తో చెన్నైలో జరిగిన టెస్టులో రోహిత్ అద్భుతమైన సెంచరీ సాధించాడు. స్పిన్‌కు అనుకూలమైన పిచ్‌పై ఎలా బ్యాటింగ్ చేయాలో చూపించాడు. అతడు అదేవిధంగా బ్యాటింగ్ చేస్తే భారత్‌కు మంచి ఆరంభం లభిస్తుంది" అని గావస్కర్ పేర్కొన్నాడు. ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో టీమిండియాకు గొప్ప రికార్డు ఉంది. ఈ మైదానంలో ఆడిన ఐదు టెస్టుల్లో నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచి ఓ మ్యాచ్‌ను డ్రా చేసుకుంది.

తొలి రెండు టెస్టులకు కోహ్లి దూరం

ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు ముందే టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి వ్యక్తిగత కారణాలతో తొలి రెండు టెస్టుల నుంచి తప్పుకున్నాడు. వ్యక్తిగత కారణాలతో అతడు హైదరాబాద్, విశాఖపట్నం వేదికగా జరగాల్సిన టెస్టులకు దూరంగా ఉండనున్నాడు. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బిసిసిఐ) ఎక్స్ (ట్విటర్) ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. ఇదే విషయమై బిసిసిఐ 'భారత్-ఇంగ్లండ్ మధ్య జరుగబోయే తొలి రెండు టెస్టులకు విరాట్ కోహ్లి దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాలతో అతడు ఈ సిరీస్ నుంచి తప్పుకుంటున్నాడు. ఈ విషయాన్ని అతడు కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు టీమ్ మేనేజ్‌మెంట్, సెలక్టర్లకూ తెలియజేశాడు. దేశానికి ఆడటం కోహ్లీకి ప్రథమ ప్రాధాన్యమైనా కొన్ని వ్యక్తిగత కారణాలతో అతడు రెండు టెస్టులకు దూరమవుతున్నాడు. బిసిసిఐ అతడి నిర్ణయాన్ని గౌరవిస్తుంది. కోహ్లీ రిప్లేస్‌మెంట్‌ను త్వరలోనే ప్రకటిస్తాం' అని బిసిసిఐ ఆ ప్రకటనలో పేర్కొంది. జనవరి 25 నుంచి 29వరకు హైదరాబాద్ (ఉప్పల్) వేదికగా తొలి టెస్టు, ఫిబ్రవరి 02 నుంచి 06 దాకా విశాఖపట్నం వేదికగా రెండో టెస్టు జరగనుంది.

Piramal Capital & Housing Finance

పిరమాల్ క్యాపిటల్ మరియు హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)
జాతీయ కార్యాలయం : పిసిహెచ్‌ఎఫ్‌ఎల్, హెచ్‌డిఐఎల్ టవర్స్, బి-వింగ్, 6వ మరియు 8వ అంతస్తు, అనంత్ కనేకర్ మార్గ్, బాంద్రా (తూర్పు), ముంబై-400051.
శాఖా కార్యాలయం : డో.నం.7-1-615, 616 మరియు 617/ఎ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, యూనిట్స్ : 1,2, మరియు 8, అమీర్‌పేట మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016, తెలంగాణ రాష్ట్రం.

అనుబంధం IV - రూల్ 8(1) స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువ సంతకందారు అయిన పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గతంలో దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ గా పేర్కొనబడింది, "యూనిట్ నం.601, 6వ అంతస్తు, అమితి భవనం, అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (పశ్చిమం) ముంబై-400070 వద్ద దీని నమోదిత కార్యాలయం, ఇతర ప్రదేశాలలో దీని శాఖ కార్యాలయం : డో.నం.7-1-615, 616 మరియు 617/ఎ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, యూనిట్స్ : 1,2, మరియు 8, అమీర్‌పేట మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016, తెలంగాణ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2022 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. దిగువ పేర్కొనబడిన మొత్తాన్ని 60 రోజులలోగా చెల్లించవలెనని రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు కోరడమైనది.

రుణగ్రహీత తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు తెలుపడమేమనగా సదరు రూల్స్‌లోని 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ అధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనపరచుకోవడమైనది.

ప్రత్యేకించి రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే లావాదేవీలు పిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క తనఖాకు లోబడి ఉంటాయని తెలపడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను రక్షించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి, సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలకు రుణగ్రహీత యొక్క దృష్టిని ఆహ్వానించబడుతుంది.

సర్ఫేసీ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(8) యొక్క నిబంధన క్రింది విధంగా ఉన్నాయి :

"సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బకాయిల మొత్తం, అతను చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు, పబ్లిక్ వేలం లేదా పబ్లిక్ లేదా ప్రైవేట్ ఒప్పందం నుండి కొటేషన్లు లేదా టెండర్‌ను ఆహ్వానించడం కోసం నోటీసు ప్రచురణ తేదీకి ముందు ఎప్పుడైనా సురక్షిత రుణదాతకు టెండర్ చేయబడుతుంది. సురక్షితమైన ఆస్తుల లీజు, కేటాయింపు లేదా అమ్మకం ద్వారా బదిలీ :- 1) సెక్యూర్డ్ అసెట్స్ సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా లీజు, కేటాయింపు లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయబడవు; 2) ఒకవేళ, ఈ సబ్ సెక్షన్ కింద అటువంటి మొత్తాన్ని టెండర్ చేయడానికి ముందు, లీజు లేదా అసైన్‌మెంట్ లేదా ఆస్తుల విక్రయం ద్వారా బదిలీ చేయడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా చర్య తీసుకున్నట్లయితే, అటువంటి సెక్యూర్డ్ అసెట్స్ లీజు లేదా కేటాయింపు లేదా అమ్మకం వంటి సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా బదిలీ చేయడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు.

క్ర. సం	రుణగ్రహీతలు/హామీదారుల పేర్లు	సెక్యూర్డ్ అసెట్స్ (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం	స్వాధీనతా తేది
1	1. బోడేపుడి పద్మావతి, డో.నం.10-13/1, శేలపాడు, గాంధీ విగ్రహం వద్ద, చేబ్రోలు మండలం, తెనాలి, గుంటూరు జిల్లా, తెనాలి, శాలపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522213. బోడేపుడి పద్మావతి, సాయి శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్, డో.నం.11-126ఎ, శేలపాడు, సంగంజాగర్లముడి, గుంటూరు జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522213. శివరామ కోటేశ్వరరావు బోడేపుడి, డో.నం.11-126ఎ, శేలపాడు సంగంజాగర్లముడి, గుంటూరు జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522213. శ్రీనివాసు బోడేపుడి, డో.నం.11-126ఎ, శేలపాడు సంగంజాగర్లముడి, గుంటూరు జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522213. గోపాలరావు కడియాల, డో.నం.11-126ఎ, శేలపాడు సంగంజాగర్లముడి, గుంటూరు జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522213. భారతి కడియాల, డో.నం.11-126ఎ, శేలపాడు సంగంజాగర్లముడి, గుంటూరు జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522213. శాఖ పేరు : విజయవాడ ఎపిపి ఐడి మరియు యూని కోడ్ : 01577040 మరియు 02400006032	డో.నం.10-13/1, శేలపాడు, గాంధీ విగ్రహం వద్ద, చేబ్రోలు మండలం, తెనాలి, గుంటూరు జిల్లా, తెనాలి, శాలపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522213. ఉత్తరం : ఉమ్మడి పాసేజ్ రోడ్డు, దక్షిణం : జొస్తి ఆంజయ్య ఆస్తి, తూర్పు : జొస్తి అంజయ్య మరియు ఇతరుల ఆస్తి, పడమర : బి.శ్రీనివాసరావు మరియు ఇతరులు.	16-జూన్-2020 మరియు రూ.10,76,331/- (పది లక్షల డెభై ఆరు వేల మూడు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే)	20-01-2024
2	2. ఏసేపు గంటెల, డో.నం.25-18-116/11, మూల్యాంకనం నం.158741, టి.ఎస్.నం.672/2, పార్వతీపురం, 1వ లైన్, సంపత్ నగర్ ప్రక్కన, ఆర్.అగ్రహారం, గుంటూరు సిటీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. ఏసేపు గంటెల, డో.నం.25-18-118, పార్వతీపురం, 1వ లైన్, సంపత్ నగర్ ప్రక్కన, ఆర్.అగ్రహారం, గుంటూరు సిటీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. ఏసేపు గంటెల, సెంట్రల్ క్రైమ్ స్టేషన్, జిల్లా కోర్టు ప్రక్కన, మెడికల్ కాలేజి రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004. వహిద గంటెల, డో.నం.25-18-118, పార్వతీపురం, 1వ లైన్, సంపత్ నగర్ ప్రక్కన, ఆర్.అగ్రహారం, గుంటూరు సిటీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. శాఖ పేరు :గుంటూరు ఎపిపి ఐడి మరియు యూనికోడ్ : 01810563 మరియు 10600001480	ఎడో.నం.25-18-116/11, మూల్యాంకనం నం.158741, టి.ఎస్.నం.672/2, పార్వతీపురం, 1వ లైన్, సంపత్ నగర్ ప్రక్కన, ఆర్.అగ్రహారం, గుంటూరు సిటీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. ఉత్తరం : అడ్డ వెంకటప్పయ్య ఇతరులకు అమ్మినది, దక్షిణం : రోడ్డు తూర్పు : రోడ్డు పడమర : అడప లత	24-సెప్టెంబర్-2021 మరియు రూ.25,60,915/- (ఇరవై ఐదు లక్షల అరవై వేల తొమ్మిది వందల పదిహేను రూపాయలు మాత్రమే)	20-01-2024
3	3. అశోక్ నందిపాటి, డో.నం.8-48బి/2, ఫ్లాట్ 102, గ్రౌండ్ ఫ్లోర్, వెంకటేశ్వరరావు హైట్స్, పాత కరెంటు కార్యాలయం రోడ్డు, శ్రీ విద్య స్కూల్ వద్ద, రైతుపేట, నందిగామ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521185. అశోక్ నందిపాటి, ఫా.నం.102, 1వ అంతస్తు, వెంకటేశ్వర హైట్స్, రైతు పేట, పాత కరెంటు ఆఫీసు రోడ్డు, శ్రీవిద్య స్కూల్ వద్ద, రైతుపేట, నందిగామ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521185. అశోక్ నందిపాటి, 33/11, కెవి సబ్ స్టేషన్, ఎపిఎస్‌పిడిసిఎల్, రైతు పేట, కె.వి.ఆర్.కాలేజీ ఎదురు, నందిగామ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521185. సూర్య నారాయణ దొర్నాల, తండ్రి. నాగేశ్వరరావు, 10-44, అనిగండ్లపాడు, పెనుగంచిప్రోలు, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521190. శాఖ పేరు : విజయవాడ ఎపిపి ఐడి మరియు యూనికోడ్ : 01637086 మరియు 02400006252	డో.నం.8-48బి/2, ఫ్లాట్ 102, గ్రౌండ్ ఫ్లోర్, వెంకటేశ్వరరావు హైట్స్, పాత కరెంటు కార్యాలయం రోడ్డు, శ్రీ విద్య స్కూల్ వద్ద, రైతుపేట, నందిగామ, కృష్ణ ఆంధ్రప్రదేశ్-521185. ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నం.102.	29-అగస్ట్-2023 మరియు రూ.13,56,710/- (పదమూడు లక్షల యాభై ఆరు వేల ఏడు వందల పది రూపాయలు మాత్రమే)	18-01-2024
4	4. రమేష్ నందిపాటి, ఆర్.ఎస్.నం.661/1, వెంకటేశ్వర హైట్స్, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నం.102, నందిగామ కృష్ణ (పాత) ఆంధ్రప్రదేశ్-521185. రమేష్ నందిపాటి, భర్త. లేట్ ఎన్.రమేష్, ఫ్లాట్ నం.102, వెంకటేశ్వర హైట్స్, పాత కరెంటు ఆఫీసు రోడ్డు, రైతుపేట, నందిగామ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521185. రమేష్ నందిపాటి, డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, సౌత్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ 33/11, కె.వి.సబ్ స్టేషన్ నందిగామ, కృష్ణ (పాత), ఆంధ్రప్రదేశ్-521185. అశోక్ నందిపాటి, డో.నం.4-177/సి, వెంకటేశ్వర టవర్స్, రైతుపేట డౌన్, నందిగామ, కృష్ణ (పాత), ఆంధ్రప్రదేశ్-521185. శాఖ పేరు : విజయవాడ ఎపిపి ఐడి మరియు యూనికోడ్ : 00668382 మరియు 02400003023	ఆర్.ఎస్.నం.661/1, వెంకటేశ్వర హైట్స్, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నం.102, నందిగామ కృష్ణ (పాత) ఆంధ్రప్రదేశ్-521185. ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్.	26-జూన్-2023 మరియు రూ.10,45,087/- (పది లక్షల నలభై ఐదు వేల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే)	18-01-2024
5	5. దుర్గా రావు వలపర్ల, డో.నం.3-462 వద్ద, నితీష్ రెసిడెన్సీ, రెండవ అంతస్తు, ఎస్‌ఎఫ్-ఎ ఉండవల్లి సెంటర్, జమయల తోట రోడ్డు వద్ద, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522501. దుర్గారావు వలపర్ల, 59-బి/2/2, ఉండవల్లి సెంటర్, తాడేపల్లి, సీతారాం సూపర్ బజార్ ప్రక్కన, గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522501. దుర్గారావు వలపర్ల, సీతానగరం, ఉండవల్లి సెంటర్, కృష్ణాబ్యారేజి వద్ద, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522501. నాగరాజు వి., 59- బి/2/2, ఉండవల్లి సెంటర్, తాడేపల్లి, సీతారాం సూపర్ బజార్ ప్రక్కన, గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522501. శాఖ పేరు : విజయవాడ ఎపిపి ఐడి మరియు యూనికోడ్ : 01610985 మరియు 02400006195	డో.నం.3-462 వద్ద, నితీష్ రెసిడెన్సీ, రెండవ అంతస్తు, ఎస్‌ఎఫ్-ఎ ఉండవల్లి సెంటర్, జమయల తోట రోడ్డు వద్ద, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522501. ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కారిడార్.	19-12-2019 మరియు రూ.20,17,193/- (ఇరవై లక్షల పదిహేడు వేల ఒక వందా తొంభై మూడు రూపాయలు మాత్రమే)	20-01-2024

తేది: 23.01.2024 ప్రదేశం : గుంటూరు, కృష్ణ, విజయవాడ
సం/- అధీకృత అధికారి) పిరమల్ క్యాపిటల్ మరియు హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బిడ్డ మృతదేహాన్ని ఎత్తుకొని రోదిస్తున్న తల్లి సన్యాసమ్మ

మరో గిరిజన బాలుడు మృతి

ప్రజాశక్తి- శృంగవరపుకోట (విజయనగరం జిల్లా)

రహదారి సౌకర్యం లేని మూలబొడ్డవర పంచాయతీ చిట్టెంపాడు గ్రామంలో మరో గిరిజన చిన్నారి కన్నుమూశాడు. జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్న జన్ని ప్రవీణ్ (6 నెలలు)ను తల్లిదండ్రులు ఏడు కిలోమీటర్లు కొండ దించి, పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో ఒకరోజు వైద్యం అందించారు. మెరుగైన వైద్యం కోసం విజయనగరంలోని ఘోషాస్పత్రికి అక్కడి వైద్యులు పంపించారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందాడని బాలుడు తండ్రి సన్యాసిరావు, తల్లి సన్యాసమ్మ తెలిపారు. చిన్నారి మృతదేహాన్ని ప్రయివేటు వాహనంలో బొడ్డవర రైల్వే స్టేషన్ వరకు, అక్కడి నుంచి కొండపైకి తీసుకెళ్లారు. ఈ నెల 5న ఇదే గ్రామానికి చెందిన మాదల గంగమ్మను, ఆమె ఆరు నెలల చిన్నారిని విశాఖ తరలించగా, 5వ తేదీన బిడ్డ, 16న తల్లి మృతి చెందిన విషయం విదితమే. వరుస మరణాలతో గ్రామంలో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. వైద్యాధికారులు స్పందించి వైద్య సేవలందించాలని కోరుతున్నారు.

నేడు శంబర సిరిమానోత్సవం

ప్రజాశక్తి - మక్కువ (పార్వతీపురం మన్యం జిల్లా)

రాష్ట్ర గిరిజన దేవత జాతరగా గుర్తింపు పొందిన శంబర పోలమాంబ అమ్మవారి సినిమానోత్సవం మంగళవారం జరగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే సినిమానోత్సవానికి ఎస్పి విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో సుమారు 650 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సందర్శులకు ఎటువంటి అసౌకర్యాలూ కలగకుండా దేవాదాయ శాఖ ఇఒ వివి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. సాలూరు, పార్వతీపురం, విజయనగరం, పాలకొండ ఆర్‌టిసి డిపోల నుంచి సుమారు 170 బస్సులు ప్రత్యేకంగా శంబరకు నడపనున్నారు.

నిఘా నీడలో శంబర

సినిమానోత్సం నేపథ్యంలో పటిష్ట నిఘాను ఏర్పాటు చేసినట్లు ఎస్పి విక్రాంత్ పాటిల్ తెలిపారు. డ్రోన్, సిసి కెమెరాలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సిబ్బందికి సూచించారు. అసాంఘిక శక్తులకు, అల్లర్లకు ఎలాంటి ఆస్కారం లేకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. క్రైమ్ టీం, షీ టీంలతో పాటు మఫ్టీలో పోలీసులు విధులు నిర్వహిస్తారన్నారు. సిరిమాను ఊరేగింపు సమయంలో రోప్ పార్టీ బందోబస్తు ఉంటుందని తెలిపారు. మూడుచోట్ల ప్రత్యేక పోలీసులను ఏర్పాటు చేశామన్నారు. జాతర సందర్భంగా గ్రామంలోని అమ్మవారి ఆలయాల వద్ద ఎటువంటి ఆటంకమూ లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరాకు ఆ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది.

పబ్లిక్ నోటీస్

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దివంగత **శ్రీమతి చోడగం సుబ్బమ్మ భర్త చోడగం వెంకయ్య**, కృష్ణా జిల్లా, చల్లపల్లి మండలం, చల్లపల్లి గ్రామ పరిధిలోని 6వ వార్డు, కందులవారివీధిలో 179 గజముల విస్తీర్ణంతో 6-29 ఇంటి సంఖ్యతో గల ఇంటిని చల్లపల్లి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నందు రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెం.1082/1983 ద్వారా సర్వహక్కులు పొందియున్నారు. చోడగం సుబ్బమ్మ గారి తదనంతరం పైన తెలిపిన ఇంటి స్థలం ఈ క్రింది వారికి వారసత్వంగా సంక్రమించినది. **1) చోడగం సాంబశివరావు, తండ్రి చోడగం వెంకయ్య, 2) చోడగం వెంకటేశ్వరరావు తండ్రి చోడగం వెంకయ్య, 3) పూల లక్ష్మి భర్త కొండలరావు, 4) చోడగం రాము, తండ్రి చోడగం వెంకయ్య, 5) ఆకుల నాంచారమ్మ భర్త. నాగేశ్వరరావు, 6) చోడగం సాయిబాబు తండ్రి. చోడగం వెంకయ్య, 7) రాస వెంకట సుబ్బమ్మ, భర్త హనుమంతరావు**

కావున పైన పేర్కొన్న దివంగత **శ్రీమతి చోడగం సుబ్బమ్మ భర్త చోడగం వెంకయ్య** యొక్క చట్టబద్ధమైన వారసులు క్రింద షెడ్యూల్‌లో మరింత ప్రత్యేకంగా వివరించిన, పైన పేర్కొన్న ఇంటిని నా క్లయింట్ అయిన మహ్మద్ రియాజ్, తండ్రి మహ్మద్ మున్వర్‌కు విక్రయించడానికి అంగీకరించారు. అందువల్ల ఎవరైనా(లు) పైన సూచించిన ఆస్తికి లేదా దానిలో కొంత భాగాన్ని అమ్మకం, మార్పిడి, తనఖా, ఛార్జీ, బహుమతి, వారసత్వం, స్వాధీనం, లీజు, తాత్కాలిక హక్కు, అద్దె, ఉపఅద్దె, లైసెన్స్, హైపోథికేషన్, టైటిల్ బదిలీ, ట్రస్ట్ ప్రిస్క్రిప్షన్ లేదా ప్రీ-ఎంప్షన్ లేదా ఏదైనా ఒప్పందం లేదా ఇతర నిర్ణయాల కింద ఏదైనా డిక్రీ, ఆర్డర్ లేదా అవార్డు కింద లబ్ధిదారుల ఆసక్తి లేదా క్లయిమ్ చేసినా దానిని తెలియజేయమని లేదా ప్రచురించబడిన 14 రోజులలోపు ఫ్లాట్ నెం.203, ఎస్ఎస్ఆర్ విల్లా, శివాజీ పార్క్ రోడ్డు, విశాఖపట్నం వద్ద దిగువ సంతకం చేసిన వారికి వ్రాత పూర్వకంగా తెలియజేయండి, విఫలమైతే అటువంటి వ్యక్తుల యొక్క ఏదైనా క్లయిమ్ (లు) మాఫీ చేయబడినట్లు మరియు లేదా వదిలి వేయబడినట్లు పరిగణించబడుతుంది మరియు బదిలీ పూర్తవుతుంది.

షెడ్యూల్

కృష్ణా జిల్లా, చల్లపల్లి సబ్ రిజిస్ట్రార్ ఇలాకా, చల్లపల్లి మండలం, చల్లపల్లి గ్రామ పరిధిలోని 6వ వార్డు కందులవారివీధిలో, 6/29 ఇంటి సంఖ్యతో గల ఇంటిని చల్లపల్లి రిజిస్ట్రార్ ఆఫీస్ నందు రిజిస్టర్డ్ కాబడిన డాక్యుమెంట్ నెం. 1082/1983 ద్వారా నమోదు చేయబడ్డ పైన తెలిపిన రెసిడెన్షియల్ హౌస్, ఇంటి నెం. 6/29 విస్తీర్ణం (అసలు) 152 చదరపు గజాల, దస్తావేజు ప్రకారం విస్తీర్ణం 179 గజాల స్థిరాస్తికి గల **హద్దులు: తూర్పు** : వేముల యజ్ఞ నారాయణ గారి ఇల్లు, **పడమర** : మహ్మద్ ముంతాజ్ బేగం గారి ఇల్లు, **ఉత్తరం** : వేముల రోహిత్ కుమార్ మరియు సత్తి పాపాయమ్మ గారి ఇళ్ళు, **దక్షిణం** : ఉమ్మడిదారి

డి. సాంబ మూర్తి (అడ్వకేట్)
ఫ్లాట్ నెం.203, ఎస్ఎస్ఆర్ విల్లా, శివాజీ పార్క్ రోడ్డు, విశాఖపట్నం.
సెల్: 9440372418

జగనన్నా... మా ఇళ్లేవన్నా?

- కట్టినవి కూల్చేశారు
- కొత్తగా కడతామని చేతులెత్తేశారు
- లబ్ధిదారుల ఆవేదన

ప్రజాశక్తి- కవిటి (శ్రీకాకుళం జిల్లా)

కాంగ్రెస్ ప్రభుత్వం 2008లో వారందరికీ ఇందిరమ్మ కాలనీలో ఇళ్లు మంజూరు చేసింది. లబ్ధిదారులు కొంతమంది పునాదులు వేశారు, మరికొందరు గోడల వరకు కట్టారు, ఇంకొందరు స్లాబ్ వరకు పని పూర్తి చేశారు. ఆ తరువాత ప్రభుత్వం మారడంతో అవి అర్ధాంతరంగా నిలిచిపోయాయి. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చాక వారికి మంజూరు చేసిన ప్రదేశంలోనే జగనన్న కాలనీకి కేటాయించారు. అయితే, అప్పటికే అక్కడ అసంపూర్తి నిర్మాణాలతో ఉన్న వీరి నిర్మాణాలు అడ్డంగా ఉన్నాయని అధికారులు భావించారు. వారికి మళ్లీ ఇళ్లు మంజూరు చేస్తామనే హామీ ఇచ్చి లబ్ధిదారులను సంప్రదించకుండానే నిర్మాణాలను తొలగించేశారు. కానీ, ఇప్పటి వరకూ వారి ఇళ్ల నిర్మాణం మాత్రం జరగలేదు. దీనిపై అధికారులను అడిగితే మీకు ముందే ప్రభుత్వం నుంచి ఇంటి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారు కాబట్టి ఇప్పుడు మళ్లీ ఇవ్వడం కుదరని చెబుతున్నారు. మరి అలాంటప్పుడు మేం నిర్మించిన ఇళ్లు ఎలా పడగొట్టారంటే వారి దగ్గర సమాధానం లేదు. చివరకు స్థానిక నాయకుల ద్వారా నియోజకవర్గ నేతలను సంప్రదించినా ఫలితం లేకపోయింది. అటు కాలనీలో ఇళ్లు లేక ఇటు ఉంటున్న పూరిళ్లు కొత్తగా నిర్మించుకోలేక రెంటికీ చెడ్డ రేవటి మారింది వారి పరిస్థితి ఉంది. గత ఐదేళ్లుగా కవిటి మండలం వరకకు చెందిన సావిత్రి పురియా, గున్ని పురియా, మోహిని పురియా, క్రాంతి బిసాయి, మేనకా సాహు, పార్వతి మజ్జి, భూదేవి పురియా, భూదేవి మజ్జి, బోలియాశెట్టి సావిత్రి, బెహరా హైమ, భారిక పురియా, వల్లభ పురియాకు నిరీక్షణే మిగిలింది. అధికారులు, నాయకులు స్పందించి జరిగిన పొరపాటు సరిచేసి తమకు ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించుకునేలా చూడాలని వారు కోరుతున్నారు.

ఇల్లు లేకుండా పోయింది

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంటి స్థలం ఇచ్చారు. ఇంటి నిర్మాణం కూడా గోడల వరకు పూర్తి చేశాను. ఆ తరువాత ప్రభుత్వాలు మారడంతో మాకు నిరాశ ఎదురైంది. 2019లో వైసిపి ప్రభుత్వం వచ్చాక మమ్మల్ని సంప్రదించకుండానే మా ఇంటి నిర్మాణాలు కూల్చి వేశారు. దీనిపై ప్రశ్నిస్తే, మీకు ఇంతకు ముందే ఇల్లు మంజూరైనట్టు రికార్డులో ఉందని అంటున్నారు.

- గున్ని పురియా

ఇల్లు కూల్చేశారు

అప్పటి ప్రభుత్వంలో ఇల్లు మంజూరైంది. ఇంటి నిర్మాణాలు జరుగుతుండగానే ప్రభుత్వాలు మారిపోయాయి. కొత్తగా వచ్చిన ప్రభుత్వం నిర్మాణంలో ఉన్న ఇంటిని మాకు సంబంధం లేకుండానే కూల్చివేసింది. అప్పటి నుంచి మా 14 మందికి సొంతింటి కల కలగానే మిగిలిపోయింది. ఇప్పటికైనా మా సమస్య గుర్తించి న్యాయం చేయాలి.

- సావిత్రి పురియా

రిజిస్టర్ పత్రాలు ఒకరివి... పాసు పుస్తకాలు మరొకరికి

- రెవెన్యూ అధికారుల నిర్వాకం
- ఏళ్లుగా కార్యాలయం చుట్టూ ప్రదర్శనలు
- రైతు పూజల వెంగన్న ఆవేదన

ప్రజాశక్తి - పాములపాడు

భూమి కొనుగోలు చేసిన రిజిస్టర్ పత్రాలు ఉన్నా..ఏళ్ల తరబడి తిరుగుతున్నా.. తన భూమిని తన పేరుమీదుగా ఎక్కించకుండా రెవెన్యూ అధికారులు మరొక్కరికి పాసు పుస్తకాలు ఎలా ఇచ్చారని పాములపాడు మండలం జూటూరు గ్రామానికి చెందిన పూజల వెంగన్న రైతు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మీడియాకు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. రైతు పూజల వెంగన్న సర్వే నంబర్ 740/బి1లో 0.20 (20 సెంట్లు) భూమిని 1999 సంవత్సరంలో కాపులపల్లి కోటారెడ్డి నుండి కొనుగోలు చేశాడు. ఆనాటి నుండి నేటికీ రెవెన్యూ అధికారులు అతనికున్న 20 సెంట్లు ఆన్‌లైన్ చేయలేదు. గతంలో ఉన్న అధికారులు కొన్నవారి నుండి పాసుబుక్‌లు తీసుకురండని చెప్పి కొన్ని సంవత్సరాలుగా కార్యాలయం చుట్టూ తిప్పించుకున్నారు. గత రెవెన్యూ అధికారులు పాసుబుక్‌లు కొన్నవారి నుండి తీసుకు రాకపోవడంతో వెంకన్న పేరు మీద ఆన్‌లైన్ చేయలేకపోయారు. లేకపోయినప్పటికీని ఇతరుల పేరు మీద ఆ భూమిని ఎక్కించలేదు. గత రెవెన్యూ అధికారులు బదిలీ కావడంతో కొత్తగా వచ్చిన అధికారులను సైతం రైతు కలసి తన రిజిస్టర్ పత్రాలను చూపించాడు. కానీ తాసిల్దారులను కలిసేందుకు కూడా అవకాశం కల్పించలేదు. ఎలాంటి రికార్డులు చూడకుండా ఎంజా య్మెంట్లో ఎవరు ఉన్నారన్నది గ్రామంలో విచారించకుండాకే జయమ్మ పేరు మీద రెవెన్యూ అధికారులు 20 సెంట్లు భూమిని ఆన్‌లైన్ చేశారు. ఈ విషయంపై విసుకు చెందిన రైతు మీడియా ముందుకు వచ్చి తన ఆవేదన వ్యక్తపరిచారు. ప్రస్తుతం ఉన్న రెవెన్యూ అధికారులు వారసత్వం భూములను కూడా ప్రభుత్వ భూమి అయ్యి ఉంటే యజమాని చనిపోతే వారి భార్య గాని కుమారులకు గాని ఎక్కించడం లేదు. ఈ విషయంపై చాలామంది రైతులు కార్యాలయం చుట్టూ తిరిగి విసుగు చెందిన పరిస్థితి ఉంది. ప్రభుత్వ భూమి కాబట్టి వారసత్వం ఎక్కించడానికి కాదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. కానీ పట్టా భూమి అయినా పూజల వెంగన్న కొన్న 20 సెంట్లు భూమిని ఈసీలో పేరు ఉన్నప్పటికీని అవేవీ పరిశీలించకుండా ఇతరుల పేరుపై చేసిన పరిస్థితి ఉంది. రైతు వెంకన్న తాను కొనిన 20 సెంట్లు భూమిని తన పేరు పైన ఆన్‌లైన్ చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ విషయంపై తహాశీల్దార్‌ను వివరణ కోరగా రైతు వెంగన్న తన దగ్గరికి రాలేదని ఆన్‌లైన్ కొరకు దరఖాస్తు చేసుకోలేదని వివరణ ఇచ్చారు.

ఎఇని నిర్బంధించిన రైతులు

సాగునీటి ఎద్దడిపై ఇరిగేషన్ ఎఇ నిర్బంధం

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం (డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా)

పంట కాలువను పరిశీలించేందుకు సోమవారం వచ్చిన ఇరిగేషన్ ఎఇని తీవ్ర సాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న రైతులు నిర్బంధించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం వాడపర్రు పంట కాలువ శివారు కూనవరం ట్రైలెండ్ ప్రాంతంలో పంట కాలువకు సాగునీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూనవరం ప్రాంతంలో పంట కాలువపై సుమారు 500 ఎకరాల వరకు వరి సాగవుతోంది. నారుమళ్లు వేసిన నాటి నుంచి సాగు నీరు సక్రమంగా అందకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం నాట్లు వేసేందుకు చేలను సిద్ధం చేసినా సాగు నీరు అందకపోవడంతో నాట్లు వేయలేకపోయామని రైతులు వాపోతున్నారు. ఈ సమయంలో ఇరిగేషన్ ఎఇ శివరామకృష్ణ పంట కాలువను పరిశీలించేందుకు వచ్చారు. దీంతో, ఆయనను రైతులు చుట్టుముట్టి నిర్బంధించారు. సాగునీటి ఎద్దడి ఇబ్బందులపై అనేకసార్లు ఫోన్ చేసి తెలిపినా ఎందుకు పట్టించుకోలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట కాలువలో పూడిక తొలగించే పనులను కాంట్రాక్టర్‌కు అప్పగించామని, నెల రోజులుగా తాను కాంట్రాక్టర్‌ను పూడిక తొలగించాలంటూ కోరుతున్నానని రైతులకు ఎఇ నచ్చజెప్పారు. సుమారు 14 కిలోమీటర్లు పొడవు ఉన్న పంట కాలువ ఎగువ భాగంలో పూడిక తీత పనులు ప్రారంభమై ఇప్పటివరకు నాలుగు కిలోమీటర్ల మేర పూడిక తొలగించారని చెప్పారు. మరికొద్ది రోజుల్లో కూనవరం శివారు ప్రాంతంలో కూడా పూడికతీత పనులు జరుగుతాయన్నారు. దీనిపై రైతులు స్పందిస్తూ, ఇప్పటికే నారుమళ్లు ఎండిపోయి నాట్లు వేసే చేలు బీటలువారి పోతున్నాయని, పంట కాలువ శివారు ప్రాంతం నుంచి పూడికతీత పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. మూడు రోజుల్లోగా కూనవరం శివారు ప్రాంతానికి సాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటానని ఎఇ హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు.

'మెగా' మట్టి దోపిడీ

- పరిమితికి మించి తవ్వకాలు
- రోడ్లు, వీధులు ధ్వంసం
- ప్రజలు, రైతుల్లో వ్యతిరేకత వచ్చిన లెక్కచేయని వైనం
- అధికార యంత్రాంగానిక మూమూళ్లే మామూళ్లు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

జాతీయ రహదారి పనుల విస్తరణ పేరిట ఆ పనులు చేపడుతున్న మెగా కంపెనీ మట్టి దోపిడీకి పాల్పడుతోందన్న విమర్శలు వస్తున్నాయి. అనుమతులు లేకున్నా పరిమితికి మించి ఇబ్బడి ముబ్బడిగా మట్టి తవ్వకాలు చేస్తూ అటు పర్యావరణానికీ, ఇటు గ్రామీణులకు ముప్పు తెచ్చి పెడుతున్నారంటూ ప్రజలు మండిపడుతున్నారు. అనుమతులు ఒకచోట.. తవ్వేది మరోచోట..! అనుమతులున్న చోట పరిమితులు దాటి అపరిమితంగా తవ్వకాలు చేస్తూ మెగా మట్టి దోపిడీకి తెగబడుతున్నారన్న ఆరోపణలు పెచ్చుమీరుతున్నాయి. ప్రభుత్వ భూముల్లో, చెరువుల్లో మట్టి తవ్వే క్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా మెగా యాజమాన్యం లెక్కచేయడం లేదు. మెగా యాజమాన్యానికి స్థానిక అధికార పార్టీ నేతల అండతో పాటు ప్రభుత్వ యంత్రాంగం ఆశీస్సులు మెండుగా ఉండటంతో వారు ఆడిందే ఆటగా, పాడిందే పాటగా మారుతోందన్న విమర్శలు ఉన్నాయి.

చెన్నయ్- బెంగుళూరు మధ్య దూరాన్ని, ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు ఎన్‌హెచ్-71 జాతీయ రహదారి పురుడు పోసుకుంది. నాయుడుపేట వద్ద గల చెన్నయ్-కోల్‌కత్తా జాతీయ రహదారి-16 నుంచి ప్రారంభమై మదనపల్లి వరకు 170 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్-71 జాతీయ రహదారి సాగుతుంది. రహదారి అంచనా వ్యయం సుమారు రూ.5 వేల కోట్లుకాగా, మెగా సంస్థ దీని నిర్మాణ బాధ్యతలు చేపట్టింది. రెండు దశల్లో పూర్తి కానున్న ఈ రోడ్డు నిర్మాణాన్ని 2022 నుంచి పనుల్లో వేగం పెంచింది. మొదటిదశలో భాగంగా నాయుడుపేట- రేణిగుంట వరకు 57 కిలోమీటర్ల మేర పనులు పూర్తి కానున్నాయి. రెండు లేన్ల రోడ్డుగా ఉన్న ఈ రహదారి ఆరు లేన్ల రోడ్డుగా రూపుదిద్దుకుంటోంది. అయితే రోడ్డు నిర్మాణానికి అవసరమైన మట్టిని మెగా సంస్థ టెండరు ప్రక్రియ ద్వారా సొంతం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే ఎక్కడా ఆ సంస్థ ఆ దిశగా చర్యలు చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు. స్థానిక అధికారపార్టీ నేతలు, సంబంధిత అధికారులతో కుమ్మక్కై తమకవసరమైన మట్టిని దోచేస్తున్నారని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్న పరిస్థితి.

లైజనింగ్, హైవే మేనేజర్ల చేతివాటం

జాతీయ రహదారి నిర్మాణంలో నాణ్యత కల్గిన సబ్‌గ్రేడ్ గ్రావెల్‌ను మాత్రమే వాడాలన్న నిబంధన ఉంది. అది అందుబాటులో లేకుంటే రెండో రకం గ్రావెల్‌ను అయినా వాడాల్సి ఉంటుంది. అయితే కొందరు లైజనింగ్, హైవే మేనేజర్లు రోడ్డు నిర్మాణంలో సుద్ద, మట్టి కలిసిన నాణ్యతలేని మట్టిని రోడ్డు నిర్మాణానికి వాడుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. రోడ్డు నిర్మాణంలో గ్రావెల్‌కు బదులు మట్టి వాడితే భవిష్యత్తులో కుంగే అవకాశాలున్నాయని నిపుణులు చెబుతున్న మాట. అంతేకాకుండా మెగా ఇంజనీరింగ్ సిబ్బంది రైతుల వద్ద మట్టి తవ్వేందుకు అనుమతులు తీసుకుని వారికివ్వాల్సిన కిరాయి కంటే తక్కువే చెల్లిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. సాధారణంగా ఒక రైతులకు క్యూబెక్ మీటరుకు రూ.70 చెల్లించాల్సి ఉంటే మెగా యాజమాన్యం కనీసం రూ.ఏడు కూడా చెల్లించడం లేదని రైతులు వాపోతున్నారు. ఆ కిరాయి కూడా సకాలంలో చెల్లించడం లేదనీ, మధ్యలో దళారులను నియమించుకుని ధగా చేసుస్తున్నారని మండిపడుతున్నారు. తిరుపతి జిల్లా నాయుడుపేట నుంచి రేణిగుంట వరకు వందల మంది రైతులకు బకాయి పడ్డారని సమాచారం. ఒక వేళ చెల్లించినా అరకొరగానే బిల్లులు చెల్లించి చేతులుకుంటున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక ఎకరంలో మట్టిని/గ్రావెల్‌ను తవ్వితే రైతుకు రూ. రెండు లక్షల వరకు కిరాయి చెల్లించాల్సి ఉంటుంది. అయితే మెగా అధికారులు కేవలం రూ.20 నుంచి రూ.30 వేలు చెల్లిస్తుండటం గమనార్హం. ఇక చెరువులు, ప్రభుత్వ భూముల్లో అధికారపార్టీ నాయకులకు వాటాలిచ్చి నచ్చినంత తవ్వుకుని తరలిస్తున్నారన్న విమర్శలున్నాయి.

రోడ్లు, వీధులు ధ్వంసం

జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన మట్టిని తవ్వే క్రమంలో మెగా యాజమాన్యం జెసిబిలు, ప్రొక్లేయిన్లు, భారీ టిప్పర్లను వినియోగిస్తుంది. పగలూ రాత్రీ తేడా లేకుండా చెరువులు, ప్రభుత్వ భూములు, రైతుల పొలాలనుంచి మట్టిని తరలించేందుకు ఆయా గ్రామాల రోడ్లను, వీధులను వినియోగిస్తుండటంతో ధ్వంసమయ్యే పరిస్థితి ఏర్పడింది. శ్రీకాళహస్తి మండలం ఉడమల పాడు నుంచి ఊరందూరు రోడ్డులో నిరంతరం టిప్పర్లు మట్టిని తరలిస్తుండటంతో రోడ్డు పూర్తిగా దెబ్బతింది. తొట్టంబేడు మండలం కాసరం పంచాయతీ కొండ్రాజుపల్లి చెరువు నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తుండటంతో రైతులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. కల్లిపూడి-శ్రీకాళహస్తి రోడ్డులో నిరంతరం మెగా టిప్పర్లు తిరుగుతుండటంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. మెగా టిప్పరు ఢీ కొన్ని బసవయ్యపాళెం చెక్ పోస్టు వద్ద ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. రైతు పొలాల్లో రెండు మీటర్ల లోతులో మాత్రమే తవ్వకాలు జరగాలన్న నిబంధనను పక్కన పెట్టేశారు. చెరువుల్లో మీటరు మేర లోతులో తవ్వకాలు చేయాల్సి ఉంది. అది కూడా కట్టకు, తూములకు దూరంగా చేపట్టాల్సి ఉంటుంది. ఆ నిబంధనను కూడా మెగా యాజమాన్యం పెడ చెవిన పెడుతోంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి జాతీయ రహదారి నిర్మాణంలో మెగా సంస్థ చేస్తున్న మట్టి దోపిడీకి అడ్డుకట్ట వేసి నిబంధనల మేరకు నాణ్యతతోటి రహదారి నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కొరిగి, పూంసే పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులు

ప్రజాశక్తి- విజయనగరం టౌన్

ఈ నెల 19, 20, 21 తేదీల్లో రాజస్థాన్ రాష్ట్రం సవాయి మాదాపూర్‌లో జరిగిన 40వ జూనియర్, 39వ సీనియర్ (కొరిగి) జాతీయ స్థాయి పోటీల్లో మన రాష్ట్ర క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచారు. కొరిగి విభాగంలో 6 బంగారు పతకాలు, 5 రజత పతకాలు, 5 కాంస్య పతకాలు సాధించారు. జూనియర్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ 3వ ట్రోఫీ, సీనియర్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ 1వ ట్రోఫీ అందుకున్నారు. పూంసే విభాగంలో 6 బంగారు పతకాలు, 4 రజత పతకాలు, 8 కాంస్య పతకాలు సాధించి జూనియర్ ఓవరాల్ పూంసే ఛాంపియన్ షిప్ 2వ ట్రోఫీ అందుకున్నారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
గవర్నర్‌పేట బ్రాంచి -01451, డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ - 520002

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, గవర్నర్‌పేట బ్రాంచి, డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ -520002, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీత : శ్రీ వేములపూడి ప్రేమ్‌కుమార్** గారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 19,95,250.21/- (అక్షరాలా పంధొమ్మిది లక్షల తొంభై ఐదు వేల రెండు వందల యాభై రూపాయల ఇరవై ఒక్క పైసా మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 30-10-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **తేది. 16-01-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట ఇఎబి బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 19,95,250.21/- (అక్షరాలా పంధొమ్మిది లక్షల తొంభై ఐదు వేల రెండు వందల యాభై రూపాయల ఇరవై ఒక్క పైసా మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

శ్రీ వేములపూడి ప్రేమ్ కుమార్, తండ్రి : వి. రమణ గారి పేరిట విజయవాడ - 520010, పటమట, మున్సిపల్ వార్డు నెం. 32/3, 27ఎ, రామాలయం వీధి, అసిస్ట్ నెం. 262017, ఆర్.ఎస్.నెం. 81, డి.నెం. 68-6-5/1 (పాత డోర్ నెం. 68-6-5) వద్ద మొత్తం 36+55.43 = 91.43 చ॥గ॥ల విస్తీర్ణంలో గల నివాస భవనం దానికి చెందిన గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్. **ఆస్తికి హద్దులు : తూర్పు** : తాడిశెట్టి కోటయ్య గారి ఆస్తి, **దక్షిణం** : రామ కోటేశ్వరరావు గారి ఆస్తి, **పడమర** : వేణులపూడి ప్రేమ్ కుమార్ గారి ఆస్తి, **ఉత్తరం** : వడ్డి చలపతిరావు గారి ఆస్తి.

తేది : 16-01-2024 సం/- అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
గవర్నర్‌పేట బ్రాంచి -01451, డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ - 520002

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, గవర్నర్‌పేట బ్రాంచి, డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ -520002, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీత : శ్రీ కొప్పనతి వెంకటేశ్వరరావు** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 20,76,564.46/- (అక్షరాలా ఇరవై లక్షల డెబ్భై ఆరు వేల ఐదు వందల అరవై నాలుగు రూపాయల నలభై ఆరు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 01-11-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము **తేది. 16-01-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట ఇఎబి బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 20,76,564.46/- (అక్షరాలా ఇరవై లక్షల డెబ్భైఆరు వేల ఐదు వందల అరవై నాలుగు రూపాయల నలభై ఆరు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, యనమలకుదురు గ్రామం, రావి ప్రసాద్ వీధి, సుబ్బయ్య కాలనీ, యనమలకుదురు డొంక రోడ్డు, యనమలకుదురు గ్రామం, పెనమలూరు మండలం, ఆర్.ఎస్.నెం. 86/1, దగ్గర డి.నెం. 12-4 వద్ద 28444 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన వెంకట సాయి నిలయము నందు అవిభక్తవాటా 4063 చ॥గ॥ల ఆస్తితోపాటు రెండవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. ఎస్-1 కి చెందిన నివాస ఫ్లాట్. **ఆస్తికి హద్దులు : తూర్పు** : 33అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం** : రావి విజయలక్ష్మి గారి ఆస్తి, **పడమర** : రావి ప్రసాద్ గారికి విక్రయించిన ఆస్తి, **ఉత్తరం** : నలబోయిన రాజీవ్‌కుమార్ గారి ఆస్తి, **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు** : కారిడార్, మెట్లు మరియు ఫ్లాట్ నెం. ఎస్-2, **దక్షిణం** : శూన్యాకాశము, **పడమర** : శూన్యాకాశము, **ఉత్తరం** : కారిడార్ మరియు శూన్యాకాశము.

తేది : 16-01-2024 సం/- అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
గవర్నర్‌పేట బ్రాంచి, W 27-18-85 కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ - 520002

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : 1) మెస్సర్స్ ఎస్.వి.ఎస్. కన్‌స్ట్రక్షన్స్, ఫ్లాట్ నెం. 501, పొట్లూరి రెసిడెన్సీ, కానూరు, పెనమలూరు మండలం, విజయవాడ-520007. **2) శ్రీ కంచర్ల వెంకటేశ్వరరావు (ప్రొప్రయిటర్)**, తండ్రి : వీరభద్రేశ్వరరావు, డి.నెం. 7-781, కంచర్ల వీరభద్రేశ్వరరావు రోడ్డు, పి.వి.పి ఇంజినీరింగ్ కాలేజి దగ్గర, కానూరు, విజయవాడ - 520007. **హామీదారులు : 1) శ్రీ కంచర్ల మణిదీప్,** తండ్రి : కె. వెంకటేశ్వరరావు, డి.నెం. 7-781, కంచర్ల వీరభద్రేశ్వరరావు రోడ్డు, పి.వి.పి ఇంజినీరింగ్ కాలేజి దగ్గర, కానూరు, విజయవాడ-520007. **2) శ్రీ కె.టి.వి.బి. చౌదరి,** తండ్రి : కె. వెంకటేశ్వరరావు, డి.నెం. 7-781, కంచర్ల వీరభద్రేశ్వరరావు రోడ్డు, పి.వి.పి ఇంజినీరింగ్ కాలేజి దగ్గర, కానూరు, విజయవాడ-520007. **3) శ్రీమతి కంచర్ల పద్మావతి,** తండ్రి : కె. వెంకటేశ్వరరావు, డి.నెం. 7-781, కంచర్ల వీరభద్రేశ్వరరావు రోడ్డు, పి.వి.పి ఇంజినీరింగ్ కాలేజి దగ్గర, కానూరు, విజయవాడ-520007.

నేచర్ ఆఫ్ లిమిట్	రుణ మంజూరు (లక్షల్లో)	ది. 28-12-2023 నాటికి బకాయి మొత్తము (రూ.)
SOD loan (01453110000566)	Rs. 1,50,00,000/-	Rs. 1,47,85,858.85

ప్రాథమిక హామీ : ఆస్తివివరం -1 : శ్రీ కంచర్ల వెంకటేశ్వరరావు, తండ్రి : వీరభద్రేశ్వరరావు గారి పేరిట కానూరు గ్రామ పంచాయితీ, పెనమలూరు మండలం వద్ద మొత్తం 1066.11 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము నందు నిర్మించిన పొట్లూరి రెసిడెన్సీ 6 నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 34 చ॥గ॥ల ఆస్తితో పాటు ప్లింత్ ఏరియా 1054 చ॥అ॥తో ఫ్లాట్ నెం. 501కి చెందిన నివాస ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు** : శూన్యాకాశము, **దక్షిణం** : శూన్యాకాశము, **పడమర** : కామన్ కారిడార్, **ఉత్తరం** : శూన్యాకాశము.

ఆస్తి వివరం -2 : శ్రీమతి కంచర్ల లక్ష్మీ పద్మావతి, భర్త : కె. వెంకటేశ్వరరావు గారి పేరిట కానూరు, ఉమా శంకర్ నగర్ రోడ్డు, డి.నెం. 6-51/5,4 వద్ద శ్రీ నివాస్ రెసిడెన్సీ నందు అవిభక్త వాటా 74.89 చ॥గ॥ల ఆస్తితో పాటు ప్లింత్ ఏరియా 1970 చ॥అ॥ ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు** : కారిడార్ మరియు మెట్లు, **దక్షిణం** : శూన్యాకాశము, **పడమర** : శూన్యాకాశము, **ఉత్తరం** : శూన్యాకాశము.

ఆస్తి వివరం -3 : శ్రీ కంచర్ల వెంకటేశ్వరరావు, శ్రీ కంచర్ల తారక వీరభద్రేశ్వర చౌదరి మరియు శ్రీ కంచర్ల మణిదీప్, రిప్రజెంటెడ్ బై జి.పి.ఎ. హోల్డర్ శ్రీ కంచర్ల వెంకటేశ్వరరావు గార్ల పేరిట కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, కానూరు పంచాయితీ, పి.వి.పి. సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ దగ్గర, ప్లాట్ నెం. 11కి చెందిన 343.6 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి నందలిగల నివాస ఇల్లు. **హద్దులు : తూర్పు** : 33 అ॥ వెడల్పు పంచాయితీ రోడ్డు, **దక్షిణం** : పి. విశ్వనాథం గారి ఆస్తి, **పడమర** : వి. సత్యకుమారి గారి ఆస్తి, **ఉత్తరం** : వి. రామమోహనరావు గారి ఆస్తి.

అమ్మా / అయ్యా,

విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **ఎస్.ఓ.డి. లోన్ క్రింద మా గవర్నర్‌పేట బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమై నందున మీ **ఖాతాను ది. 28-12-2023 న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది 28-12-2023 నుండి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించ వలసి ఉంటుందని తెలియజేయడమైనది.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

3) **SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.**

తేది : 01-01-2024 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గోద్రా సబ్ జైలులో లొంగిపోయిన

బిల్కిస్ బానో కేసు దోషులు

అహ్మదాబాద్ : బిల్కిస్ బానో కేసులో 11 మంది దోషులు గుజరాత్‌లోని పంచమహల్ జిల్లాలో గల గోద్రా సబ్‌జైలులో లొంగిపోయారు. గుజరాత్ ప్రభుత్వం దోషులకు మంజూరు చేసిన రెమిషన్‌ను భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ నెల 8న రద్దు చేసిన విషయం విదితమే. రెండు వారాల్లో జైలు అధికారుల ముందు లొంగిపోవాలని ఈ సందర్భంగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో కోర్టు ఆదేశాల మేరకు దోషులు సబ్ జైలులో సరెండరయ్యారు.

షిండే గ్రూపు ఎమ్మెల్యేలకు సుప్రీం కోర్టు నోటీసులు

న్యూఢిల్లీ : మహారాష్ట్ర స్పీకర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఉద్ధవ్ ఠాక్రే గ్రూపు దాఖలు చేసిన పిటీషన్‌పై స్పందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, అతని గ్రూపు ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది. షిండే గ్రూపే నిజమైన శివసేన అని స్పీకర్ రాహుల్ నర్వేకర్ నిర్ణయాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఉద్ధవ్ ఠాక్రే పిటీషన్‌ను ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం విచారించింది. రెండు వారాల్లోగా ఈ పిటీషన్‌పై స్పందించాలని షిండే, ఎమ్మెల్యేలను ఆదేశించింది. అలాగే ఈ పిటీషన్‌ను ముందుగా హైకోర్టులో ఎందుకు వేయలేదని ఉద్ధవ్ ఠాక్రే తరపు న్యాయవాదులను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ ప్రశ్నకు వారు సమాధానం ఇస్తూ 'సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగానే అనర్హత ప్రక్రియలను స్పీకర్ నిర్ణయిస్తారు. అలాగే ఎన్నికల ముందు ఈ అంశాన్ని మరింత జ్యాపం చేయడం ఇష్టం లేక సుప్రీంకోర్టును ఆశ్రయించాం' అని సమాధానం ఇచ్చారు. రెండు వారాల తరువాతకు ఈ పిటీషన్ విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

రెండు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయండి

మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మహిళా రిజర్వేషన్ చట్టాన్ని (నారీ శక్తి వందన్ చట్టం-2023) తక్షణమే అమలు చేయాలనీ, తద్వారా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మూడింట ఒక వంతు సీట్లు రిజర్వు అయ్యేలా చూడాలంటూ దాఖలైన పిటిషన్‌పై రెండు వారాల్లోగా స్పందించాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. కాంగ్రెస్ నేత జయ ఠాకూర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్డు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం విచారించింది. సమగ్ర సమాధానాన్ని దాఖలు చేసేందుకు ప్రభుత్వానికి కొంత సమయం కావాలని ప్రభుత్వం తరుపు సీనియర్ న్యాయవాది కను అగర్వాల్ కోరడంతో, ధర్మాసనం కేంద్రానికి సమయమిచ్చింది. పిటిషనర్ జయ ఠాకూర్ తరపున సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ వాదనలు వినిపిస్తూ సార్వత్రిక ఎన్నికలకు ముందు చట్టాన్ని అమలు చేసేలా కోర్టు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ దశలో ఆదేశాలు ఇవ్వలేమనీ, కేంద్రం సమాధానం కోసం వేచి చూడాలని జస్టిస్ ఖన్నా అన్నారు. అనంతరం విచారణను మూడువారాలకు వాయిదా వేశారు. 2023 సెప్టెంబర్ 21న లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మూడింట ఒక వంతు సీట్లను మహిళలకు రిజర్వ్ చేసే బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. లోక్‌సభ దాదాపు ఏకాభిప్రాయంతో రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించగా, రాజ్యసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఉగాండాకు జి-77 ప్లస్ చైనా అధ్యక్ష బాధ్యతలు

కంపాలా : పేద దేశాల మధ్య సహకారానికి కొత్త ఊపునిచ్చే లక్ష్యంతో, అలాగే అంతర్జాతీయ సంక్షోభాలపై సభ్య దేశాల వైఖరి తెలియచేసేందుకు ఉగాండా రాజధాని కంపాలాలో ఆదివారం నాడు జి-77 ప్లస్ చైనా మూడవ సదస్సు జరిగింది. ఈ సదస్సులో 70కి పైగా దేశాల ప్రతినిధులు, చైనా నేత పాల్గొన్నారు. ఇప్పటివరకు ఈ గ్రూపునకు క్యూబా అధ్యక్షురాలిగా వుంది. ఈ సదస్సులో ఈ బాధ్యతలను ఉగాండా అధ్యక్షుడు యోవెరి ముసొవెనికి అందచేయనుంది మొదటిసారిగా జి-77 ప్లస్ చైనా సమావేశాలకు క్యూబా హాజరు కావడం గర్వకారణంగా వుందని, పైగా ఇది గౌరవనీయమని క్యూబా ప్రతినిధి వ్యాఖ్యానించారు. అభివృద్ధి దిశగా సాగుతున్న ఆఫ్రికా ఈ బాధ్యత చేపట్టడానికి పూర్తి అర్హురాలని అన్నారు. ఆఫ్రికాలో, అంతర్జాతీయంగా శాంతి సుస్థిరతలను పెంచి పోషించడానికి ఉగాండా అధ్యక్షుడు ముసొవెని కృషి చేస్తున్నారని క్యూబా ప్రతినిధి కొనియాడారు. గాజాలో, ఉక్రెయిన్‌లో యుద్ధాలు సాగుతున్న నేపథ్యంలో కంపాలా సదస్సు జరుగుతోంది. కీలకమైన అంతర్జాతీయ ఆర్థికాంశాల్లో ఉమ్మడి కొనుగోలు శక్తిని పెంచేందుకు, సామూహిక ఆర్థిక ప్రయోజనాలను పెంపొందించేందుకు జి-77 ప్లస్ చైనా ఒక సంకీర్ణ శక్తిగా పనిచేస్తోంది.

ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేశారు

- ఇది రాజ్యాంగ విరుద్ధం
- మతం, ప్రభుత్వం మధ్య రేఖ పలచబడుతోంది
- అయోధ్య ప్రాణ ప్రతిష్టపై పినరయి విజయన్
- లౌకికవాద పరిరక్షణకు పునరంకితం కావాలని పిలుపు

ప్రజాశక్తి ప్రతినిధి- తిరువనంతపురం

భారతదేశ లౌకికవాద భావజాలానికి, రాజ్యాంగ సూత్రాలకు, విలువలకు పునరంకితం కావాల్సిందిగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రజలకు పిలుపునిచ్చారు. లౌకికవాదం భారత రిపబ్లిక్‌కు ఆత్మ వంటిదని, మన జాతీయోద్యమ రోజుల నుండి మన గుర్తింపులో ఇది భాగంగా ఉందని అన్నారు. వివిధ మత విశ్వాసాలకు చెందిన వారు, ఏ మతానికి చెందని వారు కూడా ఆనాడు మన స్వాతంత్రోద్య మంలో భాగస్వాములయ్యారని, ఈ దేశం భారత సమాజం లోని అన్ని వర్గాల ప్రజలదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు.

అయోధ్యలోని రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగిన వెంటనే ఆయన ఒక సందేశాన్ని విడుదల చేశారు. మతాన్ని ప్రభుత్వంతో విడదీసే రేఖ రాన్రానూ సన్నబడి పోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశ లౌకికవాదమంటే మతం, ప్రభుత్వం మధ్య స్పష్టమైన విభజన అని అర్ధమంటూ ఆనాడు భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించిన దానికి ఇది పూర్తి విరుద్ధంగా వుందని అన్నారు. పైగా ఇప్పటివరకు ఆ విభజనను బలంగా ఆచరించిన సాంప్రదాయం కూడా మనకు వుందని అన్నారు. కానీ ఈనాడు దేశంలో ఒక ఆరాధనా స్థలానికి సంబంధించిన మతపరమైన కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించిన దశలో మనం వున్నామని విజయన్ పేర్కొన్నారు. చాలామందిని ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కూడా ఆలయ ట్రస్టు ఆహ్వానాలు పంపిందని అన్నారు. కానీ, మన రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని, కాపాడతామని ప్రతిన చేసిన వారిగా మనందరం ఈనాడు దేశ లౌకిక స్వభావానికి పునరంకితం కావాలని విజయన్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి నిరాకరించడం ద్వారా మన రాజ్యాంగ బాధ్యతలను పరిరక్షించాలన్నారు.

మతమనేది వ్యక్తిగత వ్యవహారం, ఈ దేశ ప్రజలు తమకు నచ్చిన మతాన్ని ఆచరించే, ప్రచారం చేసే పూర్తి స్వేచ్ఛ వుందని భారత రాజ్యాంగం స్పష్టంగా పేర్కొంటోంది. భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రమాణం చేసిన వారందరూ మన పరిధుల్లోని ప్రతి ఒక్క వ్యక్తి ఈ హక్కును అనుభవించేలా చూడాల్సి వుంది. అదే సమయంలో ఒక మతాన్ని ఎక్కువ చేయడం, మరో మతాన్ని కించపరచడం చేయరాదని అన్నారు.

మత, భాషా, ప్రాంతీయ లేదా వర్గాల వారీ వైవిధ్యతలను అధిగమించడం ద్వారా భారతదేశ ప్రజలందరిలో సోదర భావాన్ని, సామరస్యతను పెంపొందించడానికి రామమందిర ప్రారంభోత్స వాన్ని ఒక అవకాశంగా తీసుకుని మనం పనిచేయాల్సి వుందని విజయన్ ఆ సందేశంలో పేర్కొన్నారు. శాస్త్రీయన దృక్పథాన్ని, మానవతా వాదాన్ని, విచారణా స్ఫూర్తి, మరియు సంస్కరణలను అభివృద్ధిపరుచుకోవడంపైనే భారతదేశం అభివృద్ధి, సంక్షేమం ఆధారపడి వుందని విజయన్ స్పష్టం చేశారు.

జాదవ్‌పూర్ వర్సిటీలో ఉద్రిక్తత విద్యార్థులపై ఎబివిపి దాడి

జాదవ్‌పూర్: రామ మందిర ప్రారంభోత్సవ సందర్భంగా ఎబివిపి చేసిన రాద్ధాంతం జాదవ్‌పూర్ యూనివర్శిటీలో ఉద్రిక్తతకు దారి తీసింది. అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్టాపన కార్యక్రమాన్ని క్యాంపస్‌లో స్క్రీనింగ్ చేయరాదని యూనివర్శిటీ పాలక మండలి ఉత్తర్వులు ఇచ్చింది. సోమవారం ఉదయం, బిజెపి అనుబంధ విద్యార్థి సంఘం ఎబివిపికి చెందిన కొందరు కార్యకర్తలు వీరంగం వేయడంతో పాలకమండలి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. దీనిని సాధారణ విద్యార్థులు వ్యతిరేకించారు. వీరికి ఎస్ఎఫ్ఐ, ఇతర వామపక్ష విద్యార్థి సంఘాలు మద్దతుగా నిలిచాయి. దీంతో ఎబివిపి గూండాలు, క్యాంపస్‌లోని సెక్యూరిటీ గార్డులపైన, పలువురు ప్రొఫెసర్లపైన దాడికి దిగారు. విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం. ఓ. సెక్యూరిటీ గార్డు తల పగిలింది. దీంతో ఒక్కసారిగా యూనివర్సిటీ విద్యార్థులు వారిని తరిమి కొట్టారు. చివర్లో, విసి రంగ ప్రవేశం చేసి వారిని పోలీసులకు అప్పగించారు. ఎబివిపి గూండాగిరికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ, ఇతర వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రదర్శన నిర్వహించాయి.

ఇండియా మాత్రమే కాదు..

ఇతర దేశాల అభివృద్ధిలోనూ భారత యువత పాత్ర

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

న్యూఢిల్లీ : భారత యువతపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రశంసలు కురిపించారు. వారు అన్ని రంగాల్లో రాణిస్తూ భారత అభివృద్ధి మాత్రమే కాకుండా ఇతర దేశాల అభివృద్ధిలోనూ భాగస్వామ్యమయ్యారని అన్నారు. ఢిల్లీ యూనివర్సిటీలోని హిందూ కాలేజ్ 125వ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన స్టూడెంట్స్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత యువత రాణించని రంగమంటూ ఏదీ లేదనీ, ప్రత్యేకించి సాంకేతిక రంగంలో వారు కీలకంగా రాణిస్తున్నారని ఓం బిర్లా అన్నారు.

ఆలయంలోకి ప్రవేశించకుండా రాహుల్ గాంధీ అడ్డగింత

రోడ్డుపై బైఠాయించిన కాంగ్రెస్ నాయకులు

నాగావ్ (అస్సాం) : ఈశాన్య రాష్ట్రం అస్సాంలోని నాగావ్‌కు సమీపంలోని బోర్దువాలో ఉన్న శ్రీ శంకర్ దేవ్ సత్ర ఆలయం సందర్శించకుండా కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీని స్థానిక పోలీసులు, అధికారులు అడ్డుకున్నారు. బోర్దువా వెళ్లకుండా హైబోరాగావ్‌లోనే రాహుల్‌గాంధీని నిరోధించారు. దీంతో రోడ్డుపైనే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు బైఠాయించారు. దీంతో అక్కడ ఉద్రికత్త వాతావరణం నెలకుంది. ప్రస్తుతం భారత్ జోడో న్యాయ్ యాత్రను చేపడుతున్న రాహుల్ గాంధీ సోమవారం తన యాత్రను ప్రారంభించే ముందు శ్రీ శంకర్ దేవ్ సత్ర ఆలయంలో పూజలు నిర్వహించాలని భావించారు. అయితే శాంతి భద్రతల పేరుతో రాహుల్ గాంధీని అడ్డుకున్నారు. దీంతో అధికారుల తీరుపై రాహుల్ మండి పడ్డారు. ఈ నెల 11న తనకు అనుమతి ఇచ్చారని, కానీ ఇప్పుడు అనుమతి లేదంటున్నారనని విమర్శించారు. శ్రీ శంకర్ దేవ్ సత్ర ఆలయానికి అందరూ వెళ్ల వచ్చునని, కానీ రాహుల్‌గాంధీ మాత్రం వెళ్లకూడదని అన్నారు. పరిస్థితి ఉద్రికత్తగా మారుతుండటంతో అక్కడకు స్థానిక ఎంపి గౌరవ్ గొగొయి, ఎమ్మెల్యే

సిబమోని బోరా చేరుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల తరువాత రాహుల్ గాంధీని అనుమతించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'ఆలయాలను ఎవరు ఎప్పుడు సందర్శించాలో ప్రధానమంత్రి మోడీ నిర్ణయిస్తున్నారు' అని విమర్శించారు. దేశంలో ఎవరు ఏ సమయంలో ప్రార్థనలు చేయాలో ప్రధాని నిర్ణయించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. శ్రీ శంకర్ దేవ్ సత్ర 15వ శతాబ్దానికి చెందిన వైష్ణవ సన్యాసి. తన బోధనలు, రచనలు ద్వారా అస్సాంలోని ప్రజలను ఆకర్షించారు.

ఇజ్రాయిల్ దాడుల్లో 25 వేల మందికిపైగా మృతి

గాజా : ఇజ్రాయిల్ గత మూడున్నర నెలలుగా తీవ్ర స్థాయిలో దాడులకు పాల్పడుతుండటంతో పాలస్తీనా పరిస్థితి హృదయవిదారకంగా మారింది. గతేడాది అక్టోబర్ 7వ తేదీన ప్రారంభమైన ఈ యుద్ధం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇజ్రాయెల్ దాడుల వల్ల ఇప్పటివరకు 25, 105 మంది మృతి చెందారు. గత 24 గంటల్లో 178 మంది పాలస్తీనియన్లు మృతి చెందారని పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వశాఖ ప్రతినిధి అష్రఫ్ అల్‌ఖుద్రా ఆదివారం తెలిపారు. వేలాది మంది మృతి చెందడానికి కారణమైన ఇజ్రాయెల్ చర్యలను ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియా గుటెరస్ తీవ్రంగా ఖండించారు. ఉగాండా రాజధాని కంపాలాలో జి77 ప్లస్ చైనా సమ్మిట్ సమావేశాలు సందర్భంగా గుటెరస్ అల్‌జజీరాతో మాట్లాడుతూ.. 'నేను యుఎన్ సెక్రటరీ జనరల్‌గా ఉన్న సమయంలో ఇజ్రాయెల్ సైనిక కార్యకలాపాలు, సామూహిక విధ్వంసం, పౌరుల మరణాలు ఊహించని స్థాయిలో పెరిగాయి. ఇజ్రాయెల్ చర్యల్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. కేవలం రెండు మార్గాలే ఈ సమస్యకు పరిష్కారం. ఒకటి, పాలస్తీనియన్ల రాజ్యాధికార హక్కును అంగీకరించడం. రెండోది రెండు రాష్ట్రాల ఏర్పాటుకు అంగీకరించడం. వీటిద్వారానే దశాబ్దాల తరబడి కొనసాగు తున్న ఈ సమస్యకు మార్గాలు.' అని ఆయన అన్నారు.

ఇజ్రాయిల్ పార్లమెంటరీ కమిటీ సమావేశాన్ని చుట్టుముట్టిన బందీల కుటుంబాలు

జెరూసలేం : హమస్ నిర్బంధించిన తమ కుటుంబ సభ్యులను తక్షణమే విడిపించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బందీల కుటుంబ సభ్యులు జెరూసలేంలో పార్లమెంటరీ కమిటీ సమావేశాలను చుట్టుముట్టారు. దాదాపు 20మంది బంధువుల బృందం సోమవారం ఈ చర్యకు దిగింది. 'అక్కడ వారు చనిపోతుంటే ఇక్కడ మీరు ఇక్కడ కూర్చోవడానికి కుదరదు' అంటూ వారు నినదించారు. వెంటనే వారిని విడిపించాలని డిమాండ్ చేశారు. గాజాలో యుద్ధం ఆరంభించి నాలుగు మాసాలవుతున్నా పాలస్తీనా గ్రూపుతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తిరస్కరించడంపై వారు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. బందీలుగా వున్న తమవారి ఫోటో ప్లకార్డులను పట్టుకుని వారు నిరసనకు దిగారు. మొత్తంగా 253మందిని బందీలుగా పట్టుకోగా నవంబరులో వారం రోజుల పాటు సాగిన కాల్పుల విరమణ సందర్భంగా దాదాపు వందమందిని విడిచిపెట్టారు. ఇంకా 130మంది గాజాలోనే బందీలుగా వున్నారు.

గాజాలో కాల్పుల విరమణ కోరుతూ బ్రసెల్స్‌లో వేలాదిమంది ప్రదర్శన

బ్రసెల్స్ : గాజాలో కాల్పుల విరమణ అమలు చేయాలని కోరుతూ బ్రస్సెల్స్‌లో వేలాదిమంది ప్రదర్శన నిర్వహించారు. పాలస్తీనియన్లకు సత్వరమే న్యాయం అందేలా బెల్జియం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మధ్య ప్రాచ్యంలో నెలకొన్న పరిస్థితిపై చర్చించేందుకు సోమవారం ఇయు విదేశీ వ్యవహారాల మండలి సమావేశమవుతున్న నేపథ్యంలో ఆదివారం జరిగిన ఈ ప్రదర్శనలో దాదాపు 9వేల మంది పాల్గొన్నారు. ఇజ్రాయిల్-పాలస్తీనా ఘర్షణలకు న్యాయమైన పరిష్కారం కనుగొనడంలో కీలక పాత్ర పోషించాలని యురోపియన్ కౌన్సిల్ ప్రస్తుత అధ్యక్షురాలైన బెల్జియంను ప్రదర్శకులు కోరారు. గాజాలో ఊచకోతను నిరసిస్తూ, ఇజ్రాయిల్‌పై అంతర్జాతీయ న్యాయ స్థానంలో కేసు వేసిన దక్షిణాఫ్రికాకు బెల్జియం అధికారికంగా మద్దతిచ్చింది. కాగా, బెల్జియం పౌర సంఘాల సంకీర్ణం ఆదివారం నాటి ఈ ప్రదర్శనకు పిలుపిచ్చింది. యుద్ధ నేరాలను పెంచి పోషించరాదని, పౌరులపై దాడులు ఆపాలని, యూదుల పట్ల వివక్ష కూడదని ప్రదర్శకులు నినదించారు. గత మూడు మాసాలుగా జరుగుతున్న గాజా యుద్ధంలో ఇజ్రాయిల్ బలగాలు 25వేల మందిని హతమార్చాయి. వీరిలో ఎక్కువమంది మహిళలు, చిన్నారులు, వృద్ధులే వున్నారు.

పట్వర్ధన్ డాక్యుమెంటరీపై విహెచ్‌పి దాడి

హైదరాబాద్: బాబ్రీ మసీదు కూల్చివేత వెనుక సంఘటిత కార్యకలాపాలను చర్చిస్తూ ఆనంద్ పట్వర్ధన్ రూపొందించిన ప్రముఖ డాక్యుమెంటరీ 'రామ్ కే నామ్'ను ప్రదర్శించినందుకు నలుగురిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. సినిమా ప్రదర్శనను వీహెచ్‌పీ కార్యకర్తలు అడ్డుకున్నారు. అనంతరం అక్కడికి చేరుకున్న పోలీసులు ఫిల్మ్ క్లబ్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నగరంలో సమాంతర చిత్రాలను, డాక్యుమెంటరీలను క్రమం తప్పకుండా ప్రదర్శించే సినీ ప్రేమికుల సమూహం, హైదరాబాద్ సినీఫైల్స్ కార్యకర్తలపై ఈ చర్య. సైనిక్‌పూర్‌లోని ఓ కేఫ్‌లో గత రోజు ప్రదర్శన నిర్వహించారు. రాత్రి 7.45 గంటలకు సినిమా ప్రదర్శన ప్రారంభమైంది. దాదాపు 8.30 గంటల ప్రాంతంలో ఒక గుంపు వచ్చి ప్రదర్శనకు అంతరాయం కలిగించి వేదికను ధ్వంసం చేసింది. ఎగ్జిబిషన్ వేదికగా ఉన్న మార్లెస్ కేఫ్ బిస్ట్రో యాజమాన్యంతో పాటు క్లబ్ కార్యకర్తలు ఆనంద్ సింగ్, పరాగ్ వర్మలను పోలీసులు అరెస్టు చేశారు. ఎగ్జిబిషన్ చట్టవిరుద్ధమని విశ్వహిందూ పరిషత్ కార్యకర్త రిత్విక్ పంత్రాంగి ఫిర్యాదు మేరకు ఈ చర్య తీసుకున్నారు.

8న దేశవ్యాప్తంగా 'కేరళ సంఘీభావ దినోత్సవం'

అనుబంధ సంఘాలకు సిఐటియు పిలుపు

ఇండియా న్యూస్ నెట్‌వర్క్, న్యూఢిల్లీ : ఫిబ్రవరి 8న దేశవ్యాప్తంగా 'కేరళ సంఘీభావ దినోత్సవం' నిర్వహించాలని తన అనుబంధ సంఘాలు, సమాఖ్యలకు సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) సోమవారం పిలుపు పిలుపునిచ్చింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వంపై అనుసరిస్తు వివక్షకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 8న ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్, మంత్రులు నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అదే రోజున దేశ వ్యాప్తంగా కేరళ సంఘీభావ దినోత్సవం నిర్వహించాలని సిఐటియు పిలుపు నిచ్చింది. రాజ్యాంగం కల్పించిన రాష్ట్రాల హక్కుల పరిరక్షణకు, సమాఖ్య వాదం రక్షణ కోసం ఈ సంఘీభావ దినోత్సవం సందర్భంగా దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ ప్రదర్శనలు నిర్వహించాలని సిఐటియు పిలుపు నిచ్చింది. రాజ్యాంగంలోని సమాఖ్య నిర్మాణంపై దాడులను, ప్రతిపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై కేంద్రం వివక్షను నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటా మని సిఐటియు ఈ సందర్భంగా తెలిపింది. గత ఏడాది ఆగస్టు 24న జరిగిన సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ ఐక్య వేదిక జాతీయ సమావేశంలో సమాఖ్య నిర్మాణంపై జరిగే అన్ని రకాల దాడులను వ్యతిరేకించిన విషయా న్ని గుర్తు చేసింది. నిరంకుశ మోడీ పాలనకు వ్యతిరే కంగా తీవ్ర ప్రచారం నిర్వహించాలని తన అన్ని కమిటీలు, యూనిట్లుకు సిఐటియు పిలుపుని చ్చింది. కేరళలోని ఎల్‌డిఎఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం కార్మిక,కర్షక, ప్రజా అనుకూల విధానాలను అనుసరిస్తోందని, అలాగే ప్రజా సంక్షేమం, ప్రభుత్వ సంస్థలను రక్షించడానికి గట్టిగా నిలబడుతోందని సిఐటియు తెలిపింది. కాబట్టి కేరళ సంఘీభావ దినోత్సవాన్ని భారీ స్థాయిలో నిర్వహిం చాలని తన అనుబంధ సంస్థలకు, సభ్యులకు సిఐటియు విజ్ఞప్తి చేసింది.

మధ్యప్రదేశ్‌లో చర్చిపై కాషాయ జెండాలు

భోపాల్: మధ్యప్రదేశ్‌లో హిందూత్వ సంస్థలు క్రైస్తవ చర్చిలపైన శిలువపై హిందూత్వ మూకలు కాషాయ జెండాలు ఎగరవేశారు.. జంబువా జిల్లాలోని 4 క్రైస్తవ చర్చిలపై హిందూత్వ మూకలు దాడి చేశాయి. జై శ్రీరామ్ అంటూ నినాదాలు ఇస్తూ చర్చిల్లోని శిలువపై కాషాయ జెండాలు కట్టారు. ప్రొటెస్టంట్ షాలోమ్ ఆధ్వర్యంలోని మూడు చర్చిలు మరియు చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా ఆధ్వర్యంలోని ఒక చర్చిపై దాడి జరిగింది. దుండగులు మసీదులోకి దూకి, అయోధ్య రామ మందిరం, జై శ్రీరామ్ అని రాసి ఉన్న చిత్రంతో కూడిన కాషాయ జెండాను అమర్చిన దశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. రామ మందిర ప్రతిష్ఠాపనకు ముందు ఆదివారం మధ్యాహ్నం తర్వాత హింస జరిగింది.

చలిగా ఉందన్న కారణంతో అయోధ్యకు వెళ్లని అద్వానీ

న్యూఢిల్లీ : బిజెపి సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీ అయోధ్యలో జరిగిన బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కాలేదు. ఉత్తర భారతదేశంలో విపరీతమైన చలి వాతావరణం ఉన్నందున ఈ 96 ఏళ్ల వృద్ధ నాయకుడు రాలేనని అయన తెలియజేశారు. 1990లో సోమనాథ్ నుంచి అయోధ్యకు ఆయన చేపట్టిన రథయాత్ర దేశంలో పెద్దయెత్తున మత కల్లోల్లాన్ని రేపి 2 వేల మంది మరణానికి దారి తీసింది.

అట్టహాసంగా రామ్‌లల్లా ప్రతిష్ఠ

(మొదటిపేజీ తరువాయి)

కోపంగా, హింసాత్మకంగా, కండలు తిరిగిన మానవాతీత వ్యక్తిగా చిత్రించిన పోస్టర్లు అయోధ్య అంతటా దర్శనమిచ్చాయి. ప్రాణ ప్రతిష్ట సమయంలో జరిగిన క్రతువులో మోడీతో పాటు ఆర్‌ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాష్ట్ర గవర్నర్ ఆనందీబెన్ పటేల్ మినహా మరెవ్వరినీ గర్భగుడిలోకి అనుమతించలేదు. మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం ఎనిమిది నిమిషాల పాటు కొనసాగింది. అనంతరం ప్రార్ధనలు నిర్వహించారు. ప్రాణ ప్రతిష్ట జరిగిన బాల రాముడి విగ్రహం 51 అంగుళాల పొడవు ఉంది. పూల మాలలు, వివిధ రకాల ఆభరణాలతో విగ్రహాన్ని అలంకరించారు. మైసూరుకు చెందిన శిల్పి అరుణ్ యోగి రాజ్ ఈ విగ్రహాన్ని రూపొందించారు. దేవాలయ నిర్మాణం వచ్చే సంవత్సరం కానీ పూర్తి కాదు. ఇప్పటి వరకూ కేవలం మొదటి అంతస్తు నిర్మాణం మాత్రమే జరిగింది. కార్యక్రమాన్ని దేశంలోని అన్ని ప్రధాన టీవీ ఛానల్స్‌లోనూ, సామాజిక మాధ్యమాలలోనూ ప్రత్యక్ష ప్రసారం చేశారు.మోడీ పైనే కెమెరాలన్నీ ఫోకస్ చేశాయి. ఈ కార్యక్రమానికి సినీ, రాజకీయ ప్రముఖుల నేకులు హాజరయ్యారు. ప్రతిపక్షాల నేతలెవరూ కనిపించలేదు.

ఆ రేఖ చెరిగిపోయింది

మతపరమైన కార్యక్రమంలో మోడీ క్రియాశీలకంగా వ్యవహరించడాన్ని గమనిస్తే ప్రభుత్వానికి, మతానికి మధ్య ఉన్న సూత్రప్రాయమైన దూరం అస్పష్టంగా ఉన్నదని, దానిని అర్థం చేసుకోవడం కష్టమని పండితులు, నిపుణులు అభిప్రాయపడ్డారు. ఒక లౌకిక దేశంగా భారత్ పునాదిని ఇది చెదరగొడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 'ఒకరు రాజు మాదిరిగా వ్యవహరిస్తున్నారు. తనలో దైవత్వం ఉన్నదని ఆయన ప్రకటించాడు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి తనను దైవం ఎంచుకున్నాడని భావించాడు. దీనిని ఏమంటారు? ప్రభుత్వానికి, మతానికి మధ్య ఉన్న రేఖ చెరిగిపోయింది. మతం, మత కార్యక్రమాలను ఎలా నిర్వహించాలో ప్రభుత్వం నిర్దేశించినప్పుడే ఆ రేఖ చెరిగిపోయింది' అని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు రాజీవ్ భార్గవ వ్యాఖ్యానించారు..

ప్రధానిపై పొగడ్తలు

ప్రార్ధనల అనంతరం పండితులు, రాజకీయ నాయకులు అతిథుల వద్దకు చేరుకున్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి, ట్రస్టీ గోవింద దేవ్ గిరీజీ మహరాజ్ ప్రధానిని పొగడ్తలతో ముంచెత్తారు. ఛత్రపతి శివాజీ వంటి మరో మహరాజును గుర్తుకు తెచ్చారంటూ మోడీని ఆయన ఆకాశానికెత్తేశారు. ఈ కార్యక్రమం కోసం మోడీ ఉపవాస దీక్ష చేశారని, నేలపై నిద్రించారని అంటూ ఈ ఆచారాలను మోడీ తన తల్లి నుండి అలవరచుకున్నారని, 40 సంవత్సరాలుగా వీటిని ఆచరిస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశంలో నేడు నెలకొన్న రాజకీయ వాతావరణాన్ని కూడా ప్రస్తావించారు.

మోడీ విజయం వల్లనే కల సాకారమైంది : యోగి ఆదిత్యనాథ్

మనం తిరిగి త్రేతాయుగంలో ప్రవేశించినట్లు అనిపిస్తోందని యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యానించారు. దేశంలోని మెజారిటీ ప్రజలు సుదీర్ఘ కాలం కృషి చేసి ఈ దేవాలయాన్ని పొందగలిగారని చెప్పారు. రామ మందిరానికి వాస్తవ రూపం అందించేందుకు కులాలు, వర్గాలకు అతీతంగా హిందువులు చేసిన త్యాగాలను ఆయన ప్రస్తావించారు. 2014 ఎన్నికల్లో మోడీ విజయం సాధించడం వల్లనే హిందువులు తమ కలను సాకారం చేసుకోగలిగారని అన్నారు. ఆర్‌ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ కూడా మోడిని ఆకాశానికి ఎత్తేశారు. మోడి ఓ సన్యాసి అని, అది తనకు తెలుసునని చెప్పారు. రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్టాపనతో దేశ ప్రజల సమస్యలన్నీ తీరిపోయాయన్నంతగా బిజెపి, ఆరెస్సెస్, దాని అధీనంలోని మీడియా బాకాలు ఊదరగొట్టాయి.

రాష్ట్రంలో 4.08 కోట్ల ఓటర్లు

(మొదటి పేజీ తరువాయి)

అధికారి, ఇఆర్‌ఒ స్థాయిల్లో సమీక్షలు జరుగుతాయన్నారు. సమావేశంలో సిపిఎం ప్రతినిధులు జె జయరామ్, కె హరికిశోర్ మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేకంగా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని తాము కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లిన విషయంపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఈ విషయంపై సిఇఒ స్పందిస్తూ.. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ సీరియస్‌గా తీసుకుందని, స్థానిక పరిస్థితులను పరిశీలించాలని కలెక్టర్లను ఆదేశించినట్లు ఆయన సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో వైసిపి ప్రతినిధులు లేళ్ల అప్పిరెడ్డి, లోకేష్, టిడిపి ప్రతినిధులు వర్ల రామయ్య, పి అశోక్‌బాబు, బిజెపి ప్రతినిధి మట్టా ప్రసాద్, కాంగ్రెస్ నుంచి వేమల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జిల్లాల వారీ ఓటర్లు (సర్వీస్ ఓటర్లను కలుపుకుని)

జిల్లా పేరు	పురుష ఓటర్లు	మహిళా ఓటర్లు	మొత్తం ఓటర్లు
శ్రీకాకుళం	9,37,988	9,37,883	18,76,010
విజయనగరం	7,65,620	7,80,818	15,46,521
పార్వతీపురం మన్యం	3,80,827	3,96,869	7,77,764
అల్లూరి సీతారామరాజు	3,66,640	3,94.861	7,61,538
విశాఖపట్నం	3,63,538	9,82,574	19,64,224
అనకాపల్లి	6,23,840	6,53,634	12,77,512
కాకినాడ	7,88,868	8,10,810	15,99,857
అంబేద్కర కోనసీమ	7,50,857	7,60,427	15,11,301
తూర్పుగోదావరి	7,85,802	8,20,568	16, 06,475
పశ్చిమ గోదావరి	7,17,777	7,44,338	14,62,189
ఏలూరు	7,94,549	7,30,415	16,25,093
కృష్ణా	7,37,936	7,80,825	15,18,826
ఎన్‌టిఆర్	8,17,837	8,57,394	16,75,381
గుంటూరు	8,56,985	9,13,929	17,71,105
బాపట్ల	6,27,171	6,53,152	12,80,396
పల్నాడు	8,38,451	8,75,480	17,14,127
ప్రకాశం	9,03,504	9,02,919	18,06,521
నెల్లూరు	9,35,195	9,73,089	19,08,498
కర్నూలు	9,96,446	10,19,638	20,16,396
నంద్యాల	6,76,176	6,98,459	13,74,897
అనంతపురం	9,90,229	10,06,163	19,96,637
సత్యసాయి	6,95,767	6,97,162	13,92,992
వైఎస్ఆర్	7,93,421	8,25,242	16,18,887
అన్నమయ్య	6,90,591	7,13,366	14,04,093
చిత్తూరు	7,69,193	7,88,814	15,58,091
తిరుపతి	8,69,114	9,10,623	17,79,925
మొత్తం :	**2,00,74,322**	**2,07,29,452**	**4,08,7,256**

అక్కచెల్లెళ్లపై దౌర్జన్య కాండ

బస్‌లో నాయకులను తీసుకువెళ్తుండగా అడ్డుకుంటున్న అంగన్‌వాడీలను అరెస్టు చేస్తున్న పోలీసులు

శిబిరం కూల్చివేసిన అనంతరం పోలీసులు..

బిఆర్‌టిఎస్ రోడ్డులో కార్మిక నాయకుల అరెస్టు

అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలపై అర్ధరాత్రి సమయంలో ప్రారంభమైన దమనకాండ సోమవారం సాయంత్రం వరకూ కొనసాగింది. శిబిరంలో ఉన్నవారి పట్ల పోలీసులు కర్కశంగా ప్రవర్తించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విజయవాడ చేరుకున్న వారిని ఎక్కడికక్కడ బలవంతంగా అరెస్టు చేశారు. అయినప్పటికీ అంగన్‌వాడీలు, వారికి మద్దతుగా వామపక్షాలు, పలువురు ప్రజాసంఘాల నేతలు ఎక్కడికక్కడ ఆందోళనలు నిర్వహించారు.

కర్నూలు ధర్నా చౌక్‌లో చేతులకు తాళ్లు కట్టుకుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు, సిఐటియు, ఎఐటియుసి నాయకులు

మధును అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

సిఐటియు రాష్ట్ర కార్యాలయం వద్ద...

అంగన్‌వాడీ కార్యకర్తను బలవంతంగా తీసుకువెళ్తున్న పోలీసులు

చుట్టుగుంట వద్ద వి ఉమామహేశ్వరరావును తీసుకెళ్తూ...

బిఆర్‌టిఎస్ రోడ్డు వద్ద నిర్బంధం, వి వెంకటేశ్వర్లు, కె ధనలక్ష్మి, కె ఉమామహేశ్వరరావు తదితరులు

ధర్నాచౌక్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు

మైలవరం నుంచి విజయవాడ కోర్టుకు బాబూరావు తరలింపు

అప్పుడప్పుడు



మిత్రులందరం చెరువు
ఒడ్డున-చూచినాము వలలు
చేపలు పడదామంటే అందరూ
ఊపినారు తలలు..

అంతటలోనే అచట
చేరినవి రెండు పెద్ద పులులు
భయపడి పరుగులు పెట్టి
దారిలో చూచినాము శిలలు..

శిలల దగ్గర మేము
చూచితిమి సుత్తుల పక్కన ఉలులు
చెక్కి ఉంచిన బొమ్మల వద్ద
పెట్టినారు వెలలు..

తినుటకు అచ్చట ఎవరో
ఉంచిరి అరటిపండ్ల గెలలు
శిలలకు దరిలో కనిపించినవి
మంచి నీటి జలలు..

మళ్లీ అచటికి చేరినాయి
ఆ రెండు పెద్ద పులులు
భయపడి పరుగులు పెడుతూ ఉంటే
చెదరినాయి కలలు..

మళ్లీ కల రాకుండా
నాకు గడిచినాయి నెలలు
అప్పుడప్పుడు వస్తుంటాయి
రాత్రి నిద్రలో కలలు..

- ఎన్‌విఆర్ సత్యనారాయణమూర్తి,
94408 94087.

తేడాలు గుర్తించండి

పిల్లలూ, ఇక్కడ ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు బొమ్మల్లో పది తేడాలు ఉన్నాయి. గుర్తుపట్టండి చూద్దాం.

నేను గీసిన బొమ్మ

చెన్నూరి అక్షద,
3వ, తరగతి,
సియాటల్ ప్రైమరీ స్కూల్,
టాం బార్క్ క్రీక్ ఎలమెంటరీ స్కూల్, బోతెల్,
వాషింగ్‌టన్, యు.ఎస్.ఏ.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

హనుమాన్-2లో స్టార్ హీరో

ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హను-మాన్' చిత్రానికి కొనసాగింపుగా రానున్న 'జై హనుమాన్'లో స్టార్ హీరో నటిస్తున్నట్లు ప్రశాంత్ తెలిపారు. 'హను-మాన్' సక్సెస్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని మాట్లాడారు. 'హను-మాన్' కంటే వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉండనుంది. సీక్వెల్‌లో తేజ సజ్జా హీరో కాదు. సీక్వెల్‌లోనూ అతడు హనుమంతు పాత్రలో కనిపిస్తాడు. కానీ, ఆ సినిమా హీరో ఆంజనేయ స్వామి. ఆ పాత్రను స్టార్ హీరో చేస్తారు. 2025లో ఇది విడుదల కానుంది. దీనికంటే ముందు నా నుంచి మరో రెండు చిత్రాలు రానున్నాయి. అందులో ఒకటి 'అధీర'. మరొకటి 'మహాకాళి" అని ప్రశాంత్ చెప్పారు.

ధనరాజ్ దర్శకత్వంలో సముద్రఖని

ధనరాజ్ మొదటిసారి దర్శకత్వం వహిస్తున్న సినిమాలో ప్రముఖ నటుడు సముద్రఖని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. స్లేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్‌పై ప్రభాకర్ ఆరిపాక సమర్పణలో పృథ్వీ పొలవరపు నిర్మాణంలో ప్రొడక్షన్ నెంబర్ 1గా తెరకెక్కుతున్న ఈ ద్విభాష చిత్రానికి 'రామం రాఘవంష' టైటిల్‌ని ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ని సోమవారం ఇరవై రెండు మంది సినీ ప్రముఖుల చేతుల మీదుగా విడుదల చేశారు. 'ఇదివరకు ఎప్పుడూ చూడని ఒక తండ్రి కొడుకుల కథను అద్భుతంగా తెరమీద ఆవిష్కరిస్తున్నామ'ని ఈ సందర్భంగా ధనరాజ్ తెలిపారు. మోక్ష, హరీష్ ఉత్తమన్, సత్య పృథ్వీ, శ్రీనివాసరెడ్డి, చిత్రం శ్రీను, ప్రమోదిని, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి విమానం చిత్ర దర్శకుడు శివ ప్రసాద్ యానా కథను సమకూర్చారు. అరుణ్ చిలువేరు సంగీతం అందిస్తున్నారు. హైదరాబాద్, చెన్నై, అమలాపురం, రాజమండ్రి, రాజోలు, పరిసర ప్రాంతాల్లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం తమిళ, తెలుగు భాషలలో ఒకేసారి విడుదల కానుంది.

వామపక్ష నేతల దీక్షల విరమణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వంతో అంగన్‌వాడీ సంఘాలు జరిపిన చర్చలు సఫలం కావడంతో వామపక్ష నేతలు నిరాహార దీక్షలను విరమించారు. అంగన్‌వాడీలపై రాష్ట్రప్రభుత్వ అమానుష దాడిని నిరసిస్తూ సోమవారం ఉదయం వారు నిరాహార దీక్ష ప్రారంభించారు. ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక నిరాహార దీక్షలకు వెనకాడబోమని ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి జరిగిన చర్చలు సఫలమయ్యాయి. పెద్దసంఖ్యలో అంగన్‌వాడీ కార్యకర్తలు దీక్ష జరుగుతున్న సిపిఎం రాష్ట్ర కార్యాలయానికి వచ్చి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దీక్షను వామపక్ష నేతలు విరమించారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షురాలు బేబీరాణి నేతలకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.

అంగన్‌వాడీల కృతజ్ఞతలు

వామపక్ష నేతలకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న అంగన్‌వాడీ నాయకులు

క్వార్టర్స్‌కు అల్కరాజ్, మెద్వదెవ్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి 2వ సీడ్, స్పెయిన్‌కు చెందిన అల్కరాజ్, 3వ సీడ్, మెద్వదెవ్(రష్యా), 6వ సీడ్, జర్మనీకి చెందిన జ్వెరేవ్ ప్రవేశించారు. సోమవారం జరిగిన ప్రి క్వార్టర్స్‌లో అల్కరాజ్ 6-4, 6-4, 6-0తో అన్‌సీడెడ్ కెక్‌మనోవిక్ (క్రొయేషియా)ను చిత్తుచేశాడు. మరో పోటీలో జ్వెరేవ్ ఐదుసెట్ల హోరాహోరీ పోరులో 19వ సీడ్ నొర్రీ(బ్రిటన్)ను ఓడించి ఊపిరి పీల్చుకున్నాడు. పోటాపోటీగా సాగిన నాల్గోరౌండ్ పోటీలో జ్వెరేవ్ 7-5, 3-6, 6-3, 4-6, 7-6(10-3)తో నొర్రిని ఓడించాడు. ఇక 9వ సీడ్, పోలండ్‌కు చెందిన హుర్కాజ్ 7-6(8-6), 7-6(7-3), 6-4తో ఆర్థర్ కాజుక్స్(ఫ్రాన్స్)ను, 3వ సీడ్ మెద్వదెవ్ 6-3, 7-6(7-4), 7-5, 6-1 ఎన్. బోర్గెన్(పోర్చుగల్)ను ఓడించి క్వార్టర్స్‌కు చేరారు.

అజరెంకా, స్వితోలినా ఔట్..

మహిళల సింగిల్స్ ప్రి క్వార్టర్స్‌లో ముగ్గురు సీడెడ్ క్రీడాకారిణులు అన్‌సీడెడ్ల చేతిలో ఓటమిపాలయ్యారు.

సోమవారం జరిగిన ప్రి క్వార్టర్స్‌లో 18వ సీడ్ అజరెంకా(రష్యా), 19వ సీడ్ స్వితోలినా(ఉక్రెయిన్)తోపాటు 26వ సీడ్ పావోలిని(ఇటలీ) అన్‌సీడెడ్ల చేతిలో వరుససెట్లలో ఓడారు. అజరెంకా 6-7(6-8), 4-6తో యాస్ట్రెమ్స్కా(ఉక్రెయిన్), స్వితోలినా 0-3తో నొస్కోవా(చెక్)తో వెనుకబడి ఉన్న దశలో గాయంతో మ్యాచ్ మధ్యలోనే నిష్క్రమించింది. ఇక పావోలిని 4-6, 2-6తో కలిన్స్కయా(రష్యా) చేతిలో పరాజయాన్ని చవిచూసింది. మరో పోటీలో 12వ సీడ్ జంగ్(చైనా) 6-0, 6-3తో డోడిన్(ఫ్రాన్స్)ను చిత్తుచేసి క్వార్టర్స్‌కు చేరింది.

క్వార్టర్స్‌కు బొప్పన్న జోడీ..

పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి ఇండో-ఆసీస్ జోడీ ప్రవేశించింది. 2వ సీడ్‌గా బరిలోకి దిగిన రోహన్ బొప్పన్న(భారత్)-ఎబ్డెన్(ఆస్ట్రేలియా) జోడీ మూడోరౌండ్‌లో 7-6(10-8), 7-6(7-4)తో 14వ సీడ్ డబ్ల్యు కూల్హోఫ్(ఫ్రాన్స్)-మెక్టిన్(క్రొయేషియా) జంటపై విజయం సాధించింది. క్వార్టర్‌ఫైనల్లో భారత్-ఎబ్డెన్ జంట 6వ సీడ్ గోంజాలెజ్-మోల్టెనిలతో తలపడనున్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68